JEE MAIN - 2022
తెలుగు రాష్ట్రాలలో వచ్చిన ఆలిండియా ఓపెన్ కేటగిరీ బెస్ట్ ర్యాంక్ 4 వ ర్యాంక్ ఆ బెస్ట్ ర్యాంక్ నారాయణదే. మరెవ్వరికీ రాలేదు
ALL INDIA 1
ఓపెన్ కేటగిరీలో 10లోపు నారాయణ టాప్ ర్యాంకులు
4 8 10
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

JEE MAIN - 2022
జెఈఈ మెయిన్ ఆలిండియా అన్ని కేటగిరీలలో 150 లోపు 151 ర్యాంకులతో నారాయణదే అగ్రస్థానం
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
9-8-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 190, పేజీలు : 12వెల : 6.50




ఐఐటి ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌ని రూపొందించిందే
నారాయణ
అందుకే నారాయణ విద్యార్థులు
ఆల్ ఇండియా టాపర్లుగా నిలిచారు
వివిధ కేటగిరీల్లో నారాయణ సాధించిన టాప్ 100 లోపు ర్యాంకులు
11 GNANA MAHESH. VETCHA App No. 220310350110
11 SAI ADITYAK K App No. 220310405923
14 RUPESHBIYANI BIYANI App No. 220310176916
14 VENKATA KRISHNA SAI S G App No. 220310421003
14 SNEHITH REDDY PODDUTURI App No. 220310240816
14 MITHILA BANOTH App No. 220310127122
17 DHYEYA VAKKALAGADDA App No. 220310246500
17 PRAVEEN KUMAR REDDY P App No. 220310056254
18 NAGA SASIBHUSHAN Y App No. 220310176902
18 V SAI SIDDHARTHA App No. 220310484701
18 KRISH JOHNSON App No. 220310055521
19 J.SAI MOKSHITH App No. 220310187584
19 M. SAI NIKHIL App No. 220310094016
21 RASHMITA K App No. 220310353957
22 V JITENDER App No. 220310489636
23 AKSHATH REDDY A App No. 220310170765
23 M LOKESH App No. 220310184179
25 B SRIDHAR App No. 220310480410
26 A. SRIKAR App No. 220310263565
26 MOURYA VATS App No. 220310252694
27 LAKSHMI SAI LOHITH REDDY P App No. 220310455615
28 SAI PRASANTH GANDI App No. 220310265215
28 B.HEMANTH App No. 220310333519
30 T SAI KRISHANA App No. 220310377899
32 TOUSIF AHAMAD P App No. 220310233477
32 D.RADHA KRISHNA App No. 220310418249
33 SAI SHASANK GEDDA App No. 220310359067
34 JATIN CHOWHAN App No. 220310354178
34 BANOTHU BHARATH App No. 220310810082
35 S.RISHITHA App No. 220310337090
37 RAMARAKESH M App No. 220310188484
39 NITHIN NATANAEL B App No. 220310449862
41 REDDI LEELA JOGEENDAR SAI App No. 220310353235
45 G KOVIDA App No. 220310211303
47 V MAHESH KUMAR App No. 220310152452
47 YADALA VENKATA SIVA SURYA App No. 220310184089
48 CHAITANYA SAI TEJA GANIPA App No. 220310346482
53 KARTHEKEYA KRISHNA C App No. 220310431062
53 B. SIVA SANKARA V P App No. 220310686557
54 ARIHANT VASHISTA App No. 220310202161
54 JWALA LIKHITHA REDDY M App No. 220310328036
56 SHISHIR R.K App No. 220310020374
58 PANKAJ NATH V App No. 220310643081
59 S.MADAN App No. 220310133191
60 PRANAV RAMESH App No. 220310025396
61 ANUDEEP GANNOJU App No. 220310437605
63 SAKETH NAGIRI App No. 220310694842
64 VENKATA SREEKAR REDDY G App No. 220310502539
64 MONIKA CH App No. 220310500193
64 N VISHNU TEJA App No. 220310305034
66 ADITYA SRIVASTAVA App No. 220310201809
67 D V V JAYANTH KUMAR REDDY App No. 220310458943
68 M BHAVESH CHOWDARY App No. 220310121439
68 BLOOMY KATTUPALLI App No. 220310185399
72 MOHAMMED MURTUZA App No. 220320082443
73 SAI SRINIVAS SRIKANTAM App No. 220310056118
73 MOHAMMAD MANSOOR S App No. 220310179815
76 KANDI JAYANTH REDDY App No. 220310382981
76 YASWATH SAI. VALETI App No. 220310359697
79 PRIYANKA. AMITI App No. 220310363083
80 AMRUTH RAJ MEDIKONDA App No. 220310541063
82 ABRAR SYED App No. 220310121507
83 VENKATESH AKULA App No. 220310440361
84 BHUKYA RAHUL DEV App No. 220310462817
85 ARNAV JAIN App No. 220310202533
85 DANIEL RICH K App No. 220310408247
85 BANOTH RAKESH App No. 220310137965
86 SAI SPOORTHI MUNNANGI App No. 220310178218
86 PINNU KOUSHIK App No. 220310290370
87 BHAVYA SRI.M App No. 220310360324
87 KUSUMA E App No. 220310453739
89 SRI RAM S App No. 220310262570
89 SASIDHAR REDDY V App No. 220310500185
90 LAKSHMI PADMAVATHI M App No. 220310123456
93 GNANA MAHESH.VETCHA App No. 220310350110
96 R.NIKHILESH App No. 220310193778
97 OJAS MAHESHWARI App No. 220310201378
97 TALLAMAPURAM DILEEP App No. 220310205870
99 AKULA CHAITANYA SRI App No. 220310301071
99 V SRICHARAN App No. 220310725275
99 PREETHAM BATTULA App No. 220310497782
100 LIKHITHA KOLLI App No. 220310207895
100 M N M P RANGA SAMPATH App No. 220310640934
100 VISHAKHA AGARWAL App No. 220310096658
JEE-MAIN & ADVANCED
LONG TERM COACHING-2023
CLASSES START FROM
12-08-2022
VISAKHAPATNAM PH: 8179881292
MADHAPUR (HYD) PH: 9912342888
VIJAYAWADA PH: 1800 102 3344
TOTAL SELECTIONS ALL CATEGORIES 16029
SRAMAYEVA JAYATHE
నారాయణ విద్యాసంస్థలు
Toll Free: 1800 102 3344
SUBSCRIBE www.narayanagroup.com





తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తెలుగు జాతీయ దినపత్రిక






epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు

: fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-8-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 190, పేజీలు : 12వెల : 6.50




వార్త

ఓర్పు చేదుగానే ఉంటుంది. కాని దాని ఫలితం మాత్రం మధురంగా ఉంటుంది.

-రూసో

# 'సహకారా'నికి చికిత్స అవసరం!

రైతులు, కార్మికులు, తదితర నిరుపేద వర్గాలను వడ్డీవ్యాపారులు, దళారుల కబంధహస్తాలనుండి కాపాడి అవసరం మేరకు ఆర్థికసహాయం అందించి ఆదుకునే పవిత్ర ఆశయంతో ఏనాడో ప్రారంభించిన సహకారవ్యవస్థ రాను రాను పతనావస్థకు చేరుకుంటుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలకేకాక, పట్టణాల్లో కూడా ఎన్నో పేదవర్గాలకు కల్పతరువుగా ఉన్న ఈ సహకార రంగం మితిమీరిన రాజకీయజోక్యం, అవినీతి, ఆశ్రిత పక్షపాతంతో క్షీణదశవైపు అడుగులు వేస్తున్నదేమోననిపిస్తున్నది. సహకార రంగాన్ని మరింత పటిష్టంచేసి అన్ని వర్గాలకు ఈ సేవలు విస్తరింపచేసేందుకు పాలకులు ఎప్పటికప్పుడు ప్రయత్నాలు చేస్తున్నా ఈ రంగం ప్రాధాన్యత గూర్చి ఎంతగాచెప్పున్నా అంతకు రెట్టింపుస్థాయిలో ఈ వ్యవస్థ దిగజారిపోతున్నది. దేశవ్యాప్తంగా ఎన్నో సహకార సంఘాలు, సహకార బ్యాంకులు మూతపడ్డాయి. మరికొన్ని అదేదారిలో పయనిస్తున్నాయి. ఈ పరిస్థితిని ఇలాగే కొనసాగనిస్తే అసలు సహకారవ్యవస్థ ఉంటే ప్రశ్నార్థకంగా మారుతుందని అనేకమంది సహకార ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విశ్వసనీయతను కోల్పోయిన కొన్ని సహకార బ్యాంకులు మళ్లీ ప్రజలనమ్మకాన్ని సంపాదించుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. 2011-21మధ్య పదేళ్లకాలంలో గుజరాత్, మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల్లోని వివిధపట్టణాల్లో సహకార బ్యాంకులు ప్రజలకు సేవలు అందించడంలో ఘోరంగా విఫలమయ్యాయి. అనేకప్రాంతాల్లో అక్రమాలకు పాల్పడడం, చట్టాన్ని ఉల్లంఘించడంతో ఈ పట్టణ బ్యాంకులకు రిజర్వు బ్యాంకు జరిమానా కూడా విధించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒకనాడు పేరుగాంచిన చార్మినార్, కృషి, వాసవి, ప్రువిడెన్షియల్ లాంటి పట్టణబ్యాంకులెన్నో ఖాతాదారులను నిలువునా ముంచాయి. పట్టణరంగంలో సహకార బ్యాంకుల పరిస్థితి అలావుంటే గ్రామీణ రంగంలోని సహకార సంఘాలు, బ్యాంకుల పనితీరు ఏమాత్రం ఆశాజనకంగా లేదు. వేలాది సహకార సంఘాలుమూగనోము పట్టాయి. పాలకులు ఒకపక్క ప్రైవేట్ వడ్డీని కట్టడిచేసి మరొకపక్క సహకార వ్యవస్థ నుంచి రుణాలు పొందే అవకాశం లేకుండా చేయడంతో రైతుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. ఇక కౌలు రైతుల పరిస్థితి గూర్చి పాలకులు ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా, ఆచరణకు వచ్చేసరికి ఏమాత్రం ప్రయోజనం లేకుండాపోతున్నది. వాస్తవంగా చూస్తే పూర్వీకుల నుంచి రైతులను, కూలీలను ఆదుకునేందుకు ఏదోఒక రూపంలో అప్పులు అందించే వ్యవస్థ ఉండేది. గ్రామంలోని అవసరాలను బట్టి రైతులకు రుణ సహాయం అందించేవారు. దిగజారిపోతున్న మానవ విలువలతోపాటు ఆవ్యవస్థ కూడాకేవలం లాభాపేక్ష ధ్యేయంగా మారి అధికవడ్డీలు, అపరాధ వడ్డీలంటూ అమాయకులను దోపిడీ చేయడం ఆరంభించింది. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 'నాగు'లంటూ పంటకాలానికి బస్తాకు రెట్టింపు వసూలు చేసే విధానం చోటు చేసుకున్నది. ఇది ప్రధానంగా తెలంగాణప్రాంతంలో విపరీతంగా పెరిగిపోయింది. అపరాధవడ్డీ చెల్లించలేక ఎన్నోకుటుంబాలు వీధిన పడ్డాయి. దీనినుంచే వెట్టిచాకిరి ఆవిర్భవించింది. అప్పులు ఇవ్వడం, వడ్డీల కింద ఏళ్లతరబడి చాకిరి చేయించుకోవడం ఆనాడు కొందరు భూస్వాములకు అలవాటుగా మారిపోయింది. మొత్తం మీద అప్పులతో సతమతమవుతున్న గ్రామీణ పరిస్థితు లను అర్థం చేసుకున్న ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం1904లో సహకారవ్యవస్థకు శ్రీకారం చుట్టింది. 1911 మార్చి 17న గుంటూరులో జిల్లాస్థాయి సహకార బ్యాంకు ఆవిర్భవించింది. ఆ తర్వాత అయ్యదేవర కాళేశ్వరరావు, భోగరాజుపట్టాభి సీతారామయ్యలాంటి పెద్దలు కలిసి విజయవాడ కో ఆపరేటివ్ బ్యాంకును స్థాపించారు. అందులో నుంచి విడిపోయిన పట్టాభి సీతారామయ్య భూములను తనఖా పెట్టుకొని దీర్ఘకాలిక రుణాలు ఇచ్చే భూతనఖా బ్యాంకులను భారతదేశంలో మొట్టమొదటిసారిగా కృష్ణజిల్లా, గుడ్లవెల్లూరులో 1925అక్టోబరు 31వ తేదీన శ్రీకారం చుట్టడంతో గ్రామీణరంగంలో రుణవసతులు కల్పించడంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ఆ తర్వాత ఎన్నోమార్పులు, చేర్పులతో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1964సహకార చట్టం వచ్చింది. రైతులకష్టాన్ని, వడ్డీ, చక్రవడ్డీరూపంలో దోచుకుంటున్న కొందరు వ్యాపారులు, పెత్తందారులకు అది కొంతమేరకు ఇబ్బందులు కలిగించినా రైతులకు మాత్రంవరప్రసాదంగా పరిణమించింది. ఆనాడు వడ్డీ వ్యాపారస్తులకు చెందిన వ్యక్తులు డబ్బులువసూలు చేయడంలో ఎంత కర్కషంగా వ్యవహరించేవారో ఇప్పటికీ కథలుకథలుగా చెప్పుకుంటారు. వంటపాత్రలు, వ్యవసాయ పనిముట్లు ఎత్తుకెళ్లేవారు. మొత్తమమీద గ్రామీణరంగంలో సహకార పరపతి వ్యవస్థ అంచలంచెలుగా ఎదిగి గ్రామగ్రామానికి విస్తరించింది. తెలంగాణ రాష్ట్రంలోని ముల్కనూరు, అంకాపూర్ తదితర సొసైటీలు రాష్ట్రంలోనేకాదు దేశంలోనే గుర్తింపు పొందాయి. మనదేశం నుండే కాదు ఇతర దేశాల నుంచి కూడా ముల్కనూరు సొసైటీకి అధ్యయనం కోసం ఎంతో మంది విదేశీ ప్రతినిధులు వచ్చివెళ్లేవారు. అవేకాదు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సొసైటీలు రైతులకు అపార సేవలు అందించి ఆదర్శంగా నిలిచాయి. కానీ గత రెండు, మూడు దశాబ్దాలుగా సహకార వ్యవస్థ తిరోగమనంవైపు పయనిస్తున్నదేమోననే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ జోక్యం పెరగడం, ఆదాయవ్యయాలతో సంబంధంలేకుండా ఇష్టానుసారంగా ఉద్యోగులను నియమించారు. ఇక అవకతవకలకు, అవినీతికి అంతేలేకుండాపోయింది. చివరకు అనేక బ్యాంకులు, సొసైటీలు అప్పులు ఊబిలో కూరుకుపోయాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. ఎంతో పవిత్ర ఆశయంతో ప్రారంభించిన ఈ వ్యవస్థకు తూట్లు పొడవకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి.

ఇతరుల నుండి నీవు ఏమి ఆశిస్తావో దానినే నీవు ఇతరులకు చేయడం నిజమైన మానవధర్మం.



వివేకానంద

అందరిలోనూ శక్తిసామర్థ్యాలు ఎంతో కొంత ఉంటాయి. వాటిని వినియోగించుకోవడంలోనే అసలు సమస్య ఉంటుంది.



రామకృష్ణ పరమహంస

## ప్రజావాక్కు



### సమాజం స్పందించాలి

తన అభ్యంతరకర వీడియోకాల్ బయటకు రావడంతో దిక్కుతోచని హిందూపురం పార్లమెంటు సభ్యుడు కమ్మకులస్తుల కుట్రగా అభివర్ణించడం అతని అహంకారానికి పరాకాష్ఠ అని చెప్పాలి. రాజకీయ పార్టీలు ఇలాంటి పోకడలను ప్రోత్సహిస్తుంటే సమాజం చూస్తూ మిన్నక ఉండకూడదు. అసలా వీడియోనే సభ్యసమాజం తలదించుకునేలా ఉంది. అదీ ఓ పార్లమెంటు సభ్యుడుది కావడం చరిత్రలో ఇదే మొదటిసారి. ఆయనపైఇప్పటికే పలుక్రిమినల్ కేసులు నమోదు అయి ఉన్నాయి. మరి అవి ఎవరి కుట్రతో నమోదు అయ్యాయి. సమాజం ఇటువంటివికృత పోకడలపై గట్టిగా స్పందించాలి. ఇలాంటి వారిని ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవడం ప్రజలతప్పు. రాజకీయ పార్టీలు మనుగడ కోసం కులద్వేషాలు రెచ్చగొట్టడం గర్హనీయం!

-జి.భారతి, ఏలూరుజిల్లా

### చెల్లని ఓట్లపై జాగ్రత్త

రాష్ట్రపతి ఎన్నికల్లో చెల్లని ఓట్లు నమోదు కావడం అందరిని ఆశ్చర్యపరిచింది. దేశం మొత్తం మీద 53 ప్రజాప్రతినిధులు చెల్లని ఓట్లువేశారు. అందులో 15మంది ఎంపిలు, 38 మంది వివిధ రాష్ట్రాల ఎమ్మెల్యేలు ఉన్నారు. తెలంగాణ నుంచి కూడా ఒక ఎమ్మెల్యే చెల్లని ఓటు వేయడం జరిగింది. ఐదేళ్ల క్రితం 2017 జులైలో జరిగిన రాష్ట్రపతి ఎన్నికలో దేశవ్యాప్తంగా 77 చెల్లని ఓట్లు నమోదయ్యాయి. ఈసారి బ్యాలెట్ పేపర్‌లో ఉన్నదిఇద్దరే అభ్యర్థులు. అయినా మన ఓటరు మహాశయులు పొరపాటు చేశారు. ఒకప్పుడు చట్టసభల్లో చదువుకొనని వారి ప్రాతినిధ్యం ఉండేది. కాని ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అయినా ఓటుహక్కుకూడా సద్వినియోగం చేసుకోవడం తెలియని ప్రజాప్రతినిధులు ప్రజలకుఏపాటి సేవలు అందించగలరు. త్వరలో జరగబోయే ఉపరాష్ట్రపతి ఎన్నికలోనైనా చెల్లని ఓట్లు నమోదు కాకుండా కేంద్రఎన్నికలసంఘం అధికారులుచర్యలు చేపట్టాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### సంక్షేమం ఓ బూటకం!

రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా చెల్లించవలసిన నిధులను జమ చేయకపోవడంతో రెండు లక్షల మంది గర్భిణులు అయిదువేల రూపాయల సహాయాన్ని కోల్పోయారు. అలాగే అన్న క్యాంటీన్లలోఅవినీతి జరిగిందని, నిగ్గుతేల్చి తిరిగిప్రారంభిస్తామని నమ్మబలికారు. మూడు సంవత్సరాలు గడిచినా అతీగతీ లేదు. పేద ముస్లింల వివాహ సందర్భంగా దుల్హన్ పథకం ద్వారా ఇచ్చే రూ.50వేలులక్షకు పెంచుతామని అసలు పథకాన్నే అటకెక్కించారు. మరల సమీక్షించి అమలుచేస్తామని ప్రకటనలు చేస్తారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### వృద్ధులకు రాయితీ కల్పించాలి

సామాన్య ప్రజలు దూర ప్రయాణం చేయాలంటే ఏకైక మార్గం రైలు ప్రయాణం మాత్రమే అందుబాటులో ఉంది. కొంత మందికి బస్ ప్రయాణం పడనివారు కూడా రైలు ప్రయాణం చేస్తుంటారు. కానీ రైల్వేస్టేషన్‌లలో వృద్ధులు, వికలాంగులు ఫ్లాట్‌ఫారం మారేందుకు కొన్ని రైల్వేస్టేషన్లలో లిఫ్ట్ సౌకర్యం ఉంది. కానీ అవి స్టేషన్ రద్దీగా ఉన్న సమయాల్లో పనిచేయడం లేదు. వీల్ చైర్ కొరకు స్టేషన్ మాస్టర్లను సంప్రదిస్తే వారు సరి అయిన సమాధానం చెప్పడం లేదు. చివరకు రైల్వే కూలీలను సంప్రదిస్తే ప్రకటించిన చార్జీల కన్నా ఎక్కువ డిమాండ్ చేయడం జరుగుతుంది. ఒక్కొక్కసారి రైల్వే టికెట్ ధర కన్న ఎక్కువ ఈ వీల్ చైర్‌కు చెల్లించవలసి వస్తుంది. వృద్ధుల పట్ల రైల్వేవారు ప్రశాంతంగా ప్రయాణం చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయాలి. అలాగే వృద్ధులకు రాయితీలు కల్పించాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### ఎందుకీ సమావేశాలు?

కాంగ్రెస్ పార్టీకి చెందిన లోక్‌సభ సభ్యుడు పొరపాటున నోరు జారి రాష్ట్రపతిని ఏదోమాట అన్నాడనిబిజెపి సభ్యులు, మంత్రులు లోక్‌సభలో నానాయాగీ చేశారు. వివాదాలతో హోరెత్తించారు సభాకార్యక్రమాలు జరగకుండా చేశారు. కాంగ్రెస్ సభ్యుడు క్షమాపణ చెప్పాలంటూ పట్టుబట్టారు. ఎప్పుడు ప్రతిపక్షం చేసే పనులను ఈసారి పాలక పక్షమే చేసింది. ప్రజాసమస్యలు చర్చకు రాకుండా ప్రభుత్వమే అడ్డుపడింది. సమావేశాల మొదటిరోజు నుంచి అదే పనిచేస్తోంది. ఈ విషయంలో ప్రతిపక్షం కూడా ఏమి తక్కువ అనలేదు. రెండు పక్షాలకు చెందిన సభ్యులు లోక్‌సభలో బాధ్యతారహితంగానే ప్రవర్తించారు. ఇంతటి దానికికోట్ల రూపాయలు ఖర్చుపెట్టి లోక్‌సభకు ఎన్నికలు జరిపించడంఎందుకు? ఏడాదికి మూడుసార్లు సమావేశాలు నిర్వహించడమెందుకు? కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడం ఎందుకు?

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ఇప్పుడేమంటారు?

ముఖ్యమంత్రితో సమావేశాల్లో సొంతపార్టీ కార్యకర్తలే మళ్లించిన పంచాయతీ నిధులను తిరిగి ఇవ్వమని, పాడైపోయిన రోడ్లు బాగుచేయమని, ఇంకా అనేక ప్రజాసమస్యలను ఏకరువు పెడుతున్నారు. మరి ముఖ్యమంత్రిగారు ఇవేసమస్యలను పత్రికలు ప్రచురిస్తుంటే ఎదురుదాడి, పరుషపదజాలంతో వ్యంగ్య వ్యాఖ్యలు చేస్తున్నారు. నిజానికి మన ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికలు ఒక ముఖ్యభాగం. పత్రికా కథనాలపై వాస్తవాలను నిర్ధారించుకుని తప్పులు సరిదిద్దుకోవడం పాలకుల విజ్ఞత.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అడవి తల్లి ఒడిలోనే ఆదివాసులకు భద్రత!

**ఏలికలకు ఆదివాసీలపట్ల నిజమైన ప్రేమను కలిగి ఉంటే భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కల్పిస్తూ చట్టాలు అమలు చేయాలి. కనీస వసతులు అయినా కూడు, గూడు, గుడ్డ, విద్యావైద్య సౌకర్యాలు కల్పించి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలి. ఆదివాసీలను అడవి నుండి గెంటివేసి వనరులను దోచుకోవడానికి కార్పొరేట్లకు ధారాదత్తం చేయడానికి శ్రీకారం చుట్టడం నీటిలోని చేపను ఒడ్డున వేసిన చందమే. ఆదివాసుల అభివృద్ధి సంక్షేమాన్ని కాంక్షిస్తూ అటవీ చట్టాల సవరణలను రద్దు చేసి, అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం సాగు చేసుకుంటున్న భూములకు హక్కుపత్రాలను తక్షణమే అందచేయాలి. అప్పుడు మాత్రమే ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి అర్థం ఉంటుంది.**

తరుణి

అడవియే ఆధారం, కన్నతల్లి జన్మనిస్తే అడవి తల్లి బతుకునిస్తుంది. తరతరాలుగా ఆదివాసీలు అడవిలోని పండ్లు, ఫలాలు, కందమూలాలు, తింటూ ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్న పర్యావరణ ప్రకృతి ప్రేమికులు. తాత ముత్తాతల కాలం నుండి అడవిని నమ్ముకుని అడవిని జీవనాధారంగా చేసుకొని బతుకు వెళ్లదీస్తున్న దేశ మూలవాసులు. ప్రత్యేకమైన సంస్కృతి, సాంప్రదాయ, ఆచార వ్యవహారాలు కలిగి ఉండి భారతదేశంలో అనాదిగా నివసించిన మొదటితరం సభ్యులు గిరిపుత్రులే. భారత రాజ్యాంగంలో ఐదవ, ఆరవ షెడ్యూల్డ్ గిరిజన ప్రాంతాలను షెడ్యూల్డ్ ప్రాంతాలుగా, అక్కడ నివసించే వారిని షెడ్యూల్డ్ తెగలుగా పేర్కొన్నారు. భారత దేశంలో 35 తెగలు ఉన్నాయి. షెడ్యూల్డ్ ప్రాంతాలలో విస్తారమైన ఖనిజ సంపద, సహజ వనరులను కలిగి ఉన్నాయి. పోడు వ్యవసాయం, పశుపోషణ, వేట, తేనె, చింతపండు, జిగురు, ఉసిరి, నేరేడుపళ్ల వంటి అటవీఉత్పత్తుల సేకరణను ప్రధాన వృత్తి కలిగి అడవి తల్లిఒడిలో పెరుగుతున్న కొండమల్లెలు. ఒకరి హక్కులకు ఒకరు భంగపరుచుకోకుండా సామరస్యంగా కల్మషం లేకుండా జీవించే అమాయకులు. నీతికి నిజాయితీకి మారుపేరు. డబ్బు జబ్బు లేకుండా స్వయం సమృద్ధిగా జీవితాలను కొనసాగించే వారు. ఆంగ్లేయులు రాకముందు ఆదివాసీలు స్వయం ప్రతిపత్తి స్వయం సమృద్ధిని కలిగి ఉండేవారు. వ్యవసాయ భూమితో ప్రత్యేక అనుబంధాన్ని కలిగి ఉన్న ఆదివాసీ గిరిజనులు భూమిని వాణిజ్యపరంగా కాకుండా వారసత్వ సంపదగా భావిస్తారు. అటువంటి ఆదివాసీల జీవితాలలో దాడులు, అలజడులు, సృష్టించడం జరుగుతుంది. బ్రిటిష్ పాలనలో వచ్చిన అటవి చట్టాలు, నేటి ప్రభుత్వ విధానాలు, అధికారుల ఆకృత్యాలు అడవి బిడ్డల బతుకులను చిందరవందర చేస్తున్నాయి. భూములు కోల్పోయి దిక్కులేని పక్షులు అవుతున్నారు. తినడానికి తిండి లేక ఉండడానికి గూడు లేక, కట్టుకోవడానికి బట్టలేక ఇంకా ఒంటిమీద చాలిచాలని బట్టతో తనువులను వెళ్లదీస్తున్న గిరిపుత్రులు. బతుకుతెరువు కోసం ఇతర ప్రాంతాలకు వలసవెళ్లడంతో తమ ప్రత్యేక జీవనవిధానాన్ని కోల్పోవాల్సి వస్తుంది. జల్ జంగల్ జమీన్‌పై తమ ఆధిపత్యాన్ని కోల్పోవడంతో తీవ్ర అశాంతికి గురిఅవుతున్నారు. మొదటగా భూమి కోసం భుక్తి కోసం, విముక్తి కోసం ఆంగ్లేయులతో అడవిని సహజ వనరులను, సంపదను కాపాడుకోవడానికి పోరాటం, నేడు తమ జీవన అస్తిత్వం కోసం ఆరాటపడవలసి వస్తుంది. అనాదిగా కలప వ్యాపారులు, భూస్వాముల వడ్డీ వ్యాపారుల చేతిలో నిరంతరం దోపిడీకి బలి అవుతూనే ఉన్నారు. పేదరికం, నిరక్షరాస్యత, అమాయకత్వాన్ని నిజాయితీని ఆసరాగా చేసుకొని అనేకరకాలుగా దోపిడీకి పాల్పడుతూ, ఖనిజాల వెలికితీతకు గనులను విస్తరించడం, అభివృద్ధి పేరిట అటవీ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయడం, నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం, ప్రస్తుతం హరితహారం పేరిట గిరిజనుల భూములను నిర్బంధంగా సేకరిస్తూ ఉండడంతో దేశ, రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసీలు అల్లాడిపోతున్నారు. తమ జీవనోపాధి కోసం, తమ ఉనికి కోసం దిక్కులేని పరిస్థితుల్లో దోపిడీ పీడనలను ఎదిరించి పోరాటాలు చేయవలసి వచ్చింది. అటువంటి పోరాటాలలో రాంజీగోండు తిరుగుబాటు, కొమురం భీం తిరుగుబాటు ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి గ్రామంలో 1981 ఏప్రిల్ 20న జరిగిన ఘటనలు గిరిజన భూముల అన్యాక్రాంతంపై, అన్యాయాలపై తుదుండెబ్బ సత్తాను చాటినవి. ప్రస్తుతం ప్రతి రోజు భూములను, పంటలను కాపాడుకోవడానికి ఆదివాసి స్త్రీలు, పురుషులు నిత్యం సంఘర్షిస్తున్న వైనం కనిపిస్తూనే ఉంది. తెలంగాణ సామాజిక నిర్మాణంలో ఆదివాసీలకు కీలక పాత్ర ఉంది.



నేడు ప్రపంచ ఆదివాసి దినోత్సవం

2011 జనగణన ప్రకారం తెలంగాణలో గిరిజన జనాభా శాతం 9.08 శాతం. దేశవ్యాప్తంగా ఎనిమిది శాతంగా 10 కోట్లకు మందికిపైగా ఆదివాసులు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 9వ షెడ్యూల్ ప్రాంత జిల్లాలైన ఆదిలాబాద్ మంచిర్యాల నాగర్ కర్నూల్ ఆసిఫాబాద్ వరంగల్ మహబూబాబాద్ ములుగు, ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 1180 గ్రామాలు, 1229 గ్రామ పంచాయతీలున్నాయి. ఈ ప్రాంతాల అభివృద్ధికోసం దండిగా నిధులు కేటాయించి ఆదివాసీల అభివృద్ధికోసం నాగరిక సమాజంతో సమానంగా అభివృద్ధిపరిచి వారి జీవన ప్రమాణాలను పెంచాలనేదే రాష్ట్రప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, గిరిజనుల అభివృద్ధికోసం రాష్ట్ర ప్రభుత్వం 2021-22 ఏడాదికి 11,516.21 కోట్ల బడ్జెటును, ప్రత్యేకంగా ట్రైబల్ సబ్‌ప్లాన్ నిధులను కూడా వెచ్చిస్తున్నట్లు చెప్పినప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది. 75 సంవత్సరాల స్వతంత్ర దినోత్సవ సంబరాల సందర్భంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదలకు ఆదివాసిల బతుకు అస్తవ్యస్తంగా మారింది. కనీసం ఆదివాసీ మహిళల పురిటినొప్పులకు ఆస్పత్రికి తీసుకువెళ్లడానికి కనీస రోడ్డు సౌకర్యం లేక, రోడ్డు మీదనే ప్రసవించిన సందర్భాలు కోకొల్లలు. వాగులు, వంకలు పొంగిపొర్లడంతో బయటి ప్రపంచంతో సంబంధాలుతెగిపోయాయి. విద్యావైద్య సౌకర్యాలు అంతంత మాత్రమే. నిజాం కాలంలోనే హైమండార్ఫ్ నివేదిక ప్రకారం 1946లోనే దోపిడీ నుంచి ఆదివాసీలను రక్షించడానికి ల్యాండ్ ట్రాన్స్ఫర్ రెగ్యులరైజేషన్ ప్రారంభించినప్పటికీ, 2006లో అడవి హక్కుల చట్టం తెచ్చినప్పటికీ పోడు భూముల సమస్యనిత్యం రగులుతూనే ఉంది. 1956లో గిరిజన కోపరేటివ్ సొసైటీలను, 1973-74లో ఐటిడిఏలను స్థాపించినప్పటికీ ఆదివాసులు భివృద్ధికి ఆమడదూరంలోనేఉన్నారు. ఆదివాసుల విద్యాభివృద్ధికి తోడ్పడిన ఆశ్రమ పాఠశాలల నిర్వహణ అస్తవ్యస్తంగా, ఉపాధ్యాయుల కొరతతో, భౌతిక వసతుల లేమితో నాణ్యమైన విద్య, భోజన సదుపాయాలు కొరవడి కొట్టుమిట్టాడుతున్నాయి. ఇటీవల ఆశ్రమ పాఠశాల హాస్టళ్లలో కలుషితాహారం తిన్నా పలువురు విద్యార్థులు ఆస్పత్రుల పాలైన సంగతి విదితమే. ఇదిలావుండగా ఈ మధ్యకాలంలో నయా ఉదారవాద విధానాల వెలుగులో బహుళజాతి సంస్థలకు అటవీ వనరులను దోచిపెట్టడానికి ప్రభుత్వాలు తహతహలాడుతున్నాయి. ఆదివాసుల సంక్షేమం అభివృద్ధి పేరిట అటవీ హక్కులకు తూట్లు పొడుస్తూ నూతన నిబంధనలతో సవరణల పేరిట అటవీ హక్కు చట్టాలను కాలరాసి అడవి నుండి ఆదివాసులను తరిమి, వారికి ఉనికి లేకుండా చేయడానికి పార్లమెంట్‌సాక్షిగా ప్రయత్నాలు కొనసాగుతుండడం విచారకరం. ఒకవైపు సామాన్య ప్రజల సంక్షేమమే మా ధ్యేయమని గతంలో రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ పేరిట దళితులకు అత్యున్నత పదవి అందించామని, ప్రస్తుతం ఆదివాసిబిడ్డ ద్రౌపతిముర్ముకు రాష్ట్రపతి పదవి అందించామని, దీంతో ఆదివాసుల సంక్షేమం అభివృద్ధి తారాస్థాయికి చేరిందని, చేరుతుందని ప్రచారం కొనసాగిస్తూ, మరోవైపు అడవినుండి దూరంచేసి అమాయకపు ఆదివాసీల అస్తిత్వాన్ని రూపుమాపేందుకు చర్యలు ఉండటం ఇబ్బందికరం. ఒకరికో ఇద్దరికో అత్యున్నత పదవులు కట్టబెట్టినంత మాత్రాన సామాజిక వర్గాల ప్రజలకు ఒరిగినది ఏమీలేదని గత అనుభవాల ద్వారా తెలుస్తున్నది. ఏ నినాదం వెనుక ఎవరి ప్రయోజనాలు దాగి ఉన్నాయో అర్థం చేసుకోలేనంతకాలం ప్రజలు మోసపోతూనే ఉంటారని కార్ల్‌మార్క్స్ అన్నట్లు తమ ఆలోచనలకు సంబంధించిన వారికి పాలక వర్గాలు పదవులు కట్టబెట్టి, ఆయా సామాజికవర్గాల ప్రజలకు మేలు చేశామని, అభివృద్ధిపరిచామని ప్రచారం చేస్తుండడం ఆశ్చర్యకరం. ఒకవైపు కాళ్ల కిందభూమిని లాగేసుకుంటూ వారి జీవన భద్రతకు రక్షణ లేకుండా వారి మనుగడకే ముప్పు తలపెట్టేలా ప్రభుత్వవిధానాలు, చట్టాల సవరణలు చేయడం రాజ్యాంగ విరుద్ధం. ఏలికలకు ఆదివాసీలపట్ల నిజమైన ప్రేమను కలిగి ఉంటే భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కల్పిస్తూ చట్టాలు అమలు చేయాలి. కనీస వసతులు అయినా కూడు, గూడు, గుడ్డ, విద్యావైద్య సౌకర్యాలు కల్పించి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలి. ఆదివాసీలను అడవి నుండి గెంటివేసి వనరులను దోచుకోవడానికి కార్పొరేట్లకు ధారాదత్తం చేయడానికి శ్రీకారం చుట్టడం నీటిలోని చేపను ఒడ్డున వేసిన చందమే. ఆదివాసుల అభివృద్ధి సంక్షేమాన్ని కాంక్షిస్తూ అటవీ చట్టాల సవరణలను రద్దు చేసి, అటవీ హక్కుల చట్టం2006 ప్రకారం సాగు చేసుకుంటున్న భూములకు హక్కుపత్రాలను తక్షణమే అందచేయాలి. అప్పుడు మాత్రమే ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి అర్థం ఉంటుంది. ●

# కేంద్రంపై వర్గీక'రణా'నికి సిద్ధం కావాలి!


సంపత్ గడ్డం

తరతరాల అంతరాలు తొలగిపోవడానికి సమాజంలో ప్రతీ ఒక్కరూ సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వం సాధించడానికి ప్రవేశపెట్టిన రిజర్వేషన్ల వ్యవస్థ వల్ల బడుగు, బలహీన వర్గాలకు ఊపిరిగా మారినప్పటికీ ఇంకా సామాజిక అంతరాలు మాత్రం తొలగిపోవడం లేదు. సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వాన్ని సాధించకుండా అనేక వర్గాలు వెనుకబాటుకు కారణం అవుతున్నాయి. అందులో ముఖ్యంగా దళితుల్లో అసమానతలు ఆధునిక కాలంలోనూ అవకాశాలు, సమానత్వాన్ని, రాజకీయ, ఉద్యోగ అవకాశాలతోపాటు ఆర్థిక స్వేచ్ఛకు ఆమడదూరంలో ఈవర్గం తరతరాలుగా వెనుకబాటుకు కారణం అవుతూనే ఉంది. దళిత వర్గాల్లో సామాజిక స్పృహ, చైతన్యం లేక ఇంకా అంధకారంలోనే జీవించాల్సిన స్థితిగతులు దాపురించాయి. భారతదేశంలో జరిగిన అనేక పోరాటాల చరిత్ర తెలిసిన సంగతులే. అయితే సామాజిక దొంతరలు తొలగించేందుకు అవసరమయ్యే రిజర్వేషన్లు సంపూర్ణంగా వెనుకబడిన వర్గాలకు అందినప్పుడే సామాజికంగా, ఆర్థికంగా ఈ వర్గాలు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. అటువంటి అభివృద్ధి విషయంలో కేంద్రం నాన్చుడు వైఖరివల్ల ఎస్సీ వర్గీకరణ అంశం రోజురోజుకు కనుమరగయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. ఎస్సీ వర్గీకరణ న్యాయమైన సామాజిక అంశమని గతంలోనే ఉషామెహ్రా కమిషన్, జస్టిస్ రామచంద్రరాజు కమిషన్‌లు సైతం సూచించి అప్పటి కేంద్ర ప్రభుత్వాలకు నివేదికలు ఇచ్చాయి. దళిత వర్గాల్లో అంతరాలు తొలగించడానికి వర్గీకరణ అవసరమని స్పష్టం చేసినప్పటికీ కేంద్రనిర్లక్ష్య వైఖరుల వల్ల ముఖ్యంగా దళిత జనాభాలో అధికంగా ఉన్న కొన్నివర్గాల ప్రజలు తీవ్రమైన అంధకారంలోకి జారుకునే పరిస్థితి ఏర్పడుతుంది. తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని చెప్పిన బిజెపి కేంద్రప్రభుత్వం ఏడు సంవత్సరాలు గడుస్తున్నా ఆ ఊసే ఎత్తడం లేదు. ఎన్నికల సమయంలో తప్పా మిగతా సమయంలో వర్గీకరణపై మాట్లాడకపోవడం నిజంగా ఆ వర్గం వారిని అణచివేయడమే అని స్పష్టం అవుతుంది. వర్గీకరణ న్యాయపరమైన అంశమని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ముఖ్యమంత్రి అధ్యక్షతన ఏకగ్రీవ తీర్మానాన్ని ప్రవేశపెట్టి కేంద్రానికి పంపిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ కేంద్రం వర్గీకరణపై ఎటూ తేల్చకపోవడంతో ఆ వర్గంవారు అన్ని రంగాల్లో నష్టపోవాల్సివస్తోంది. కేంద్రం అనవసరమైన చట్టాలను తెచ్చి సంవత్సరం కాలంగా రైతులను ఇబ్బంది పెట్టే మూడు చట్టాలు తెచ్చింది. ఏడాదిపాటు వీరోచితంగా చేసిన రైతాంగ పోరాటంతో కేంద్రం వెనక్కితగ్గి ఆ చట్టాలను రద్దుచేసిందంటే ఢిల్లీ నడిబొడ్డున రైతులు చూపిన పోరాట పటిమ ఎంత శక్తివంతమైనదో అర్థంఅవుతుంది. కేంద్ర ప్రభుత్వం అనేక చట్టాలు ప్రజలు వ్యతిరేకించిన నోట్లరద్దు, ఎన్ఆర్సీ, జీఎస్టీ తదితర చట్టాలను తెచ్చి అమలు చేస్తోంది. వీటినిఎవరూ డిమాండ్ చేయకపోగా వ్యతిరేకించినప్పటికీ కేంద్రం మొండిగా పార్లమెంటులో బిల్లుపెట్టి చట్టాలు చేసింది. అలాగే 10 శాతం ఈబ్లుఎస్ వర్గాలకు రిజర్వేషన్లు అమలు చేసే నిర్ణయాన్ని తీసుకుంది. దీంతో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఈ చట్టం ఊత మిచ్చేలా చేయడం బాగానే ఉంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి 2018లో ఎన్నికల మేనిఫెస్టోలో వర్గీకరణ అంశాన్ని సైతం చేర్చారు. ఓవైపు అధిక ధరలు, మరోవైపు రాజకీయ అధికారమే ధ్యేయంగా కేంద్ర సర్కారు తీరు ఉంది. రాష్ట్రాలలో ఉన్న ప్రభుత్వాలను కూల్చడం, రాష్ట్రాలకు సరైన సహాయాలు అందించకుండా పక్షపాతం వహించడం అత్యంత దౌర్భాగ్యం. సామాన్యుడు, పేదవారు బతకలేనంత భారమైన బతుకులను చేశారు. సచ్చిన శవం స్మశానానికి వెళ్లాలంటే జిఎస్టీ కడితేనే ఆ కాడు కాలాల్సిన పరిస్థితి దాపురించింది. ఏదిఏమైనా ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుపెట్టి వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎంపిలు గతంలోనూ ఈ అంశాన్ని లేవనెత్తినప్పటికీ కేంద్రం పట్టనట్లుగా దాటివేయడం శోచనీయం. పార్లమెంటులో వర్గీకరణపై పోరు చేయాల్సిన అవవరం ఎంతైనా ఉంది. పార్లమెంటు సమావేశాలలో బిల్లు పెట్టేందుకు ఒత్తిడి తీసుకురావాలి. ●

# 'తొలిమెట్టు' విద్యావ్యవస్థను గట్టెక్కించేనా?

భాస్కర్ యలకంటి

కరోనాకు ముందు జాతీయస్థాయిలో జరిగిన పలు సర్వేలు ముఖ్యంగా నేషనల్ అచీవ్మెంట్ సర్వే విద్యార్థులకు కనీస సామర్థ్యాలు లేవని తేల్చడంతో ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. చదవడం, రాయడంతోపాటు సాధారణ లెక్కలు సైతం చేయలేని దయనీయస్థితిలో ఉన్నట్లు ఆ సర్వేలు పేర్కొన్నాయి. ఇంకా ఎన్నో విస్తుపోయే విషయాలను తేల్చడంతో అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించాయి. విద్యార్థులలో నిర్దేశించిన కనీస సామర్థ్యాలను, అభ్యసన ఫలితాలు సాధించే విధంగా ప్రణాళికను రూపొందించడమే కాకుండా విద్యార్థులు పొందిన సామర్థ్యాలను ఎప్పటికప్పుడు మూల్యాంకనం చేసే విధంగా సరికొత్త ప్రయోగానికి పూనుకున్నాయి. జాతీయ విద్యావిధానం 2020లో ప్రాథమిక స్థాయి పిల్లల్లో గట్టి పునాది వేయాలనే ఆశయంతో 'నిపుణ్ భారత్' కార్యక్రమంలో భాగంగా ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ' పేరుతో సామర్థ్యాలను పెంచాలనే సంకల్పంతో జాతీయ విద్యాపరిశోధన శిక్షణ మండలి ఆధ్వర్యంలో కనీస సామర్థ్యాల పెంపుతోపాటు అభ్యసన ఫలితాలు రాబట్టడానికి ప్రణాళికలు రూపొందించారు. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక స్థాయిలో విద్యార్థులలో మౌలిక భాషా సామర్థ్యాల సాధనకు 'తొలిమెట్టు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గతంలో చదవడం, రాయడంతో పాటు అంకగణితంలో సాధారణ లెక్కలకు సంబంధించిన సామర్థ్యాలను విద్యార్థులలో పెంపొందించే ఉద్దేశ్యంతో రూపొందించిన 'త్రిపుల్ ఆర్' కార్యక్రమాన్ని కొన్నిరోజులకే అమలు చేసి పఠన సంసిద్ధతకే పరిమితం చేయడంతో ఆశించిన ఫలితాలు సాధించలేకపోయామని విమర్శకులు వాదిస్తున్నారు. దీన్ని అధిగమించే విధంగా 'తొలిమెట్టు' కార్యక్రమాన్ని రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణ మండలి రూపొందించింది. గతంలో పూర్వ తరగతి సామర్థ్యాలపై పూర్తి పట్టు సాధించలేకపోయినా కొత్త ఏడాదికి బోధన సాగించేవారు. ఇప్పుడు దానికి భిన్నంగా సామర్థ్యాల సాధన, మదింపు చేపట్టనున్నారు. విద్యాసంవత్సరం మొత్తం 220 పనిదినాలలో 140 రోజులు తొలిమెట్టు ప్రణాళికను అమలు చేయనున్నారు. వారానికి ఆరు రోజుల పనిదినాలలో ఐదు రోజులు బోధనాభ్యసన ప్రక్రియలు చేపట్టి చివరి రోజు ఆ వారానికి సంబంధించిన మూల్యాంకనం చేపడతారు. పిల్లల స్థాయిని గుర్తించి కనీస సామర్థ్యాల సాధనతో ప్రారంభించిన తరగతికి చెందిన సామర్థ్యాల అభ్యసన ఫలితాలు సాధిస్తారు. తరగతి పెరిగే కొద్దీ సామర్థ్యాల



కొనసాగింపు అనేది అంతర్లీనంగా ఉంటుంది. అంటేపూర్వ తరగతి సామర్థ్యాలను కొనసాగిస్తూ కొత్త తరగతి బోధన కొనసాగిస్తారు. దానికి అనుగుణంగా కృత్యాధార బోధన కోసం వార్షిక, వార, కాలాంశ ప్రణాళికలు రూపొందించుకోవడానికి విద్యాశాఖ రూపొందించిన కరదీపిక సహాయకారిగా నిలుస్తున్నదని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ప్రాథమిక స్థాయిలో భాష, గణితం, పర్యావరణ విద్య వేర్వేరు కావని భాషాగణిత సామర్థ్యాల సాధన ప్రధాన నినాద పునాదుల మీదనే తొలిమెట్టు కార్యక్రమం అమలు కానుంది. అంటే గణిత బోధనలో భాషా నైపుణ్యాలు అంతర్లీనంగా పెంపొందించబడతాయి. గణితంతోపాటు ఏ సబ్జెక్టును అభ్యసనం చేయాలన్నా భాష కీలకపాత్ర పోషించడం, దానికి అనుగుణంగా తొలిమెట్టు కార్యక్రమం కూడా భాషా నైపుణ్యానికి ప్రాధాన్యత ఇస్తుండడంతో విద్యావేత్తలు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తున్నారు. ప్రస్తుతం కనీస పరిజ్ఞానస్థాయి కన్నా దిగువన 52 శాతం మంది విద్యార్థులున్నారని చాలా సర్వేలు వక్కాణిస్తున్న నేపథ్యంలో తొలిమెట్టు కార్యక్రమం విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపర్చడంతో విద్యానావకు చుక్కానిలా దోహదపడనున్నదని మేధావులు సైతం అభిప్రాయపడుతున్నారు. తొలిమెట్టు కార్యక్రమాన్ని ఉపాధ్యాయవర్గాలు స్వాగతిస్తూనే విద్యావ్యవస్థలో కొన్ని ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యలను ఏకరువు పెడుతున్నాయి. ఒకే పాఠశాలలో దీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, 317 జీవో వల్ల ఇప్పటికీ కొన్ని సమస్యలు అపరిష్కృతంగా ఉండడం, మన ఊరు, మన బడికి నిధులు కేటాయింపు పూర్తిస్థాయిలో లేకపోవడం, సకాలంలో పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు విద్యార్థులకు అందకపోవడం, ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టకపోవడం వంటి విషయాలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమం మీద తీవ్రప్రభావం చూపనుందని, అందుకే ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాలు ఒకపక్క డిమాండ్ చేస్తున్నాయి. ఆకర్షణీయమైన తరగతి గదులు, ఆహ్లాదకరమైన వాతావరణం, నాణ్యమైన పౌష్టికాహారం పిల్లలకు అందించినప్పుడే వారిలో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించబడతాయని విద్యామనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు మరోపక్క అభిప్రాయపడుతున్నారు. తరగతికి ఒక ఉపాధ్యాయుడు లేదా సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చూడడమే కాకుండా పాఠశాలలో కనీస మౌలిక వసతులు, బాలికలకు ప్రత్యేక శౌచాలయాలు, తాగునీటి వసతి కల్పించి పిల్లల్లో ఉన్న సృజనాత్మక శక్తుల్ని, నైపుణ్యాలను వెలికితీసి అంతర్జాతీయ స్థాయిలో శాస్త్ర సాంకేతిక రంగాలవైపు మరలేలా ప్రోత్సహించవచ్చు. ఆ దిశగా విద్యార్థులు అడుగులు వేసే విధంగా తొలిమెట్టు కార్యక్రమం విద్యార్థుల అభివృద్ధికి పునాది కావాలి. ●

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

అమరావతి fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM, SRIKAKULAM

9-8-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 190, పేజీలు : 12 వెల : 6.50

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



చివరిరోజు కామన్వెల్త్‌క్రీడల్లో భారత్ దుమ్మురేపింది. సోమవారం మరో నాలుగు పతకాలు భారత్ సొంతం అయ్యాయి. బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో పివి సింధు, లక్ష్యసేన్‌లు బంగారు పతకాలు సాధించారు. సింధుకు మ్యాచ్‌లో ఎడమచీలమండపై గాయమైనాకూడా తన పోరును ఆపలేదు. 20 ఏళ్ల లక్ష్యసేన్ బ్యాట్మింటన్ విభాగంలో పురుషుల సింగిల్స్‌లో స్వర్ణం సాధించాడు. బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్ విభాగంలో ఫైనల్‌కు దూసుకువెళ్లిన భారత ఆటగాళ్లు సాత్విక్ సాయిరాజ్, రాంకిరెడ్డి, చిరాగ్‌శెట్టి జోడీ, ఇంగ్లండ్ ఆటగాళ్లయిన బెన్‌లేన్, సీన్ వెండీల జోడీపై వరుసగా రెండుమ్యాచ్‌ల్లోను 21:15, 21:13తేడాతో విజయం సాధించింది.

# భారత్ 'బంగారం'

## కామన్వెల్త్‌క్రీడల్లో భారత్‌కు 'పసిడి' పంటలు

### బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో సింధు, లక్ష్యసేన్‌కు గోల్డ్

### డబుల్స్‌లో సాత్విక్‌సాయిరాజ్, రాంకిరెడ్డి

### టేబుల్‌టెన్నిస్‌లో శరత్‌కమల్ ఆచంటకు గోల్డ్

**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌క్రీడల్లో చివరిరోజు భారత్ చెలరేగింది. బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో అటు పివిసింధు, లక్ష్యసేన్‌లు బంగారుపతకాలు సాధించారు. సింగిల్స్ ఫైనల్‌లో గోల్డ్‌మెడల్‌సాధించింది. కెనడా బ్యాడ్మింటన్‌స్టార్ మిచెల్‌లీను వరుసగేమ్‌లలో మట్టికరిపించింది. మరోసెట్ మిగిలి ఉండగానే విజయం నమోదు చేసింది. సింధుకు మ్యాచ్‌లో ఎడమచీలమండపై గాయమైనాకూడా తన పోరును ఆపలేదు. గోల్డ్‌కోస్ట్‌లో తనను ఓడించినమిచెల్ లీనే దెబ్బకుదెబ్బతీసి సింధు లెక్కసరిచేసింది. తన కోచ్ పార్క్‌టేసాంగ్‌ని కౌగలించుకుంది. ఇక సింధు గెలుపుతో మ్యాచ్‌నుప్రత్యక్షంగా వీక్షించిన అభిమానులు కేరింతలతో సంబరాలుచేసుకున్నారు. కామన్‌వెల్త్ గేమ్స్‌లో సింధుకు ఇది మూడో సింగిల్స్ పతకం. ఆ తర్వాత మరో నాలుగు పతకాలు భారత్ సొంతం అయ్యాయి. ఇక 20 ఏళ్ల లక్ష్యసేన్ బ్యాట్మింటన్ విభాగంలో పురుషుల సింగిల్స్‌లో స్వర్ణం సాధించాడు. మలేసియాకు చెందిన యోంగ్‌చేతిలో 19:21తో ఓపెనింగ్‌సెట్ కోల్పోయినా లక్ష్యసేన్ అద్భుతంగా చివరి రెండుసెట్లలో పుంజుకుని ఆడాడు. రెండోసెట్లోకూడా 8:9తో లక్ష్యసేన్ వెనుకబడ్డాడు. అయితే గంటకుపైగా హోరీహోరీగాసాగిన ఫైనల్‌లో లక్ష్యసేన్ లయ అందుకుని గెలిచాడు. 13 పాయింట్లను సాధించి గెలిచాడు. మూడోసెట్‌లోను అప్రతిహత పోరుతో గెలుపొంది గోల్డ్ మెడల్ సాధించాడు. ఫైనల్‌లో 19:21, 21:9, 21:16 సెట్ల విజయాలతో పతకం సులువుగా అందుకున్నాడు. బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్ విభాగంలో ఫైనల్‌కు దూసుకువెళ్లిన భారత ≫11

# భూ ఆక్రమణలపై కొరడా

## సర్కారు భూములు ఆక్రమించినవారి వివరాలివ్వాలని హైకోర్టు ఆదేశం

**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ భూముల్లో అక్రమంగా కట్టడాలు సాగించే వారిపై హైకోర్టు ధర్మాశాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలను హైకోర్టుకు సమర్పించాలని ప్రభుత్వాన్ని కోరింది. ఆ మేరకు ప్రభుత్వ న్యాయవాదులను ఆదేశించింది. ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని ఎలా భవనాలు నిర్మిస్తారని, ఇదేలా సాధ్యమని, అధికార యంత్రాంగం ఏమీ చేస్తుందని ప్రశ్నించింది. భూఆక్రమణలపై ఏలూరు జిల్లా కలిదిండి మండలానికి చెందిన చాపత్తిన రాజు హైకోర్టు పిటిషన్ దాఖలు చేసారు. ఈ పిటిషన్‌పై సోమవారం ఏపీ హైకోర్టులో జస్టిస్ ఆకుల శేషసాయి, జస్టిస్ వి.శ్రీనివాస్‌తో ధర్మాసనం విచారించింది. కేసులు ఫిర్యాదుదారు తరుపన న్యాయవాది జడ శ్రవణ్‌కుమార్ ధర్మాసనానికి వాదనలు విన్పించారు. రూ.కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిలో అక్రమణదారులు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నారని వివరించారు. ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు, ప్రభుత్వ అధికారులకు నివేదించినా చర్యలు లేవని న్యాయవాది శ్రవణ్‌కుమార్ ధర్మాసనానికి తెలిపారు. ఆక్రమణలపై రెవెన్యూ, పంచాయతీ, ప్రభుత్వ న్యాయవాదుల వివరణ ఇవ్వాల్సిందిగా ధర్మాసనం ఆదేశించింది. కేసు విచారణను హైకోర్టు రెండువారాలకు వాయిదా వేసింది.

# బంగాళాఖాతంలో వాయుగుండం

## భారీ వర్షసూచన

**విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాల వెంబడి బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ అల్పపీడనం రానున్న 48 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశమున్నట్టు తెలిపింది. ఇది ఒడిశా, చత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ వాయవ్య దిశగా కదిలే అవకాశమున్నట్టు పేర్కొంది. మంగళవారం ఉత్తరాంధ్రలో అక్కడక్కడా భారీ నుంచి అతిభారీ వర్షాలు, కురుస్తాయన్నారు. మంగళవారం, బుధవారాలు రాష్ట్రంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. బుధవారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవొద్దని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

# పార్లమెంటు నిరవధిక వాయిదా



సోమవారం రాజ్యసభలో ఛైర్మన్ ఎం. వెంకయ్య నాయుడు

# వెంకయ్య సేవలు అందరికీ ఆదర్శం

## వీడ్కోలు సమావేశంలో ప్రశంసించిన ప్రధాని మోడీ

### రాజ్యసభలో కంట తడిపెట్టిన వెంకయ్య

### ఉద్విగ్నంగా సాగిన కార్యక్రమం

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** రాజ్యసభలో భావోద్వేగం నిండుకుంది. ఛైర్మన్ హోదాలో వెంకయ్య వీడ్కోలు కార్యక్రమంలో ప్రధానితో సహా పలువురు సభ్యులు ఆయన సేవలను ప్రశంసించారు. ఛైర్మన్ సీట్లో ఉన్న వెంకయ్య సభ్యుల ప్రసంగం సమయంలో భావోద్వేగానికి గురయ్యారు. కంటతడి పెట్టారు. ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సేవలు అంకిత భావంపైనే ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. సభకు ఇది అత్యంత భావోద్వేగపరమైన క్షణంగా ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. వెంకయ్య నాయుడు కొత్త తరంతో అనుసంధానమయ్యారని ప్రధాని ప్రశంసించారు. ఆయన పని విధానం స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఏ బాధ్యత అప్పగించినా వెంకయ్య దానిపైన పెట్టే శ్రద్ధ, చూపించే బాధ్యత ప్రతీ ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. వెంకయ్య నాయుడు సమక్షంలో అనేక చారిత్రక ఘటనలు చోటు చేసుకున్నారని ప్రధాని వివరించారు. ఆయన అనేక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని ప్రధాని ప్రశంసించారు. వెంకయ్య నాయుడు రాజకీయాల నుంచి విరామం తీసుకుంటున్నానని, ప్రజా జీవితం నుంచి కాదనే విషయాన్ని ప్రధాని గుర్తు చేశారు. దేశంతోపాటు ప్రజల కోసం పనిచేసే వ్యక్తులకు వెంకయ్య నాయుడు అనుభవాల నుంచి నేర్చుకొనే అవకాశం ఎప్పటికీ ఉంటుందని ప్రధాని పేర్కొన్నారు. వెంకయ్యతో కలిసి పనిచేసే అవకాశం దక్కిందన్నారు. వెంకయ్య భాష, సంభోదన తీరు ప్రేరణ కలిగిస్తాయని చెప్పారు. వెంకయ్య ≫11




ప్రమాదంలో తుక్కుతుక్కు అయిన కారు

# లారీని ఢీకొన్న కారు ఒకే కుటుంబంలోని ఐదుగురు దుర్మరణం

### దైవ దర్శనానికి వెళ్తూ అనంత లోకాలకు..

**ఒంగోలు, ఆగస్టు 8, ప్రభాతవార్తప్రతినిధి:** విధి ఆడిన నాటకంలో ఓ కుటుంబం పూర్తిగా రోడ్డున పడినసంఘటన కంభంలో తెల్లవారుజామున చోటు చేసుకుంది. దైవ దర్శనానికి అని బయలుదేరిన వారు అనంతలోకాలకు వెళ్తారనిఊహించి ఉండరు. వెల్దురిమండలం సిరిగిరిపాడుకు చెందిని అనిమరెడ్డి (60), గురవమ్మ(60), అనంతమ్మ (55), ఆదిలక్ష్మీ(58), నాగిరెడ్డి(24) తిరుపతి దైవదర్శనానికి బయలుదేరి కంభం హైవే రోడ్డుకు సోమవారం తెల్లవారుజామున చేరుకోగా లారీ రూపంలో వారిని మృత్యువు కబళించింది. ఆగి ఉన్న లారీని వెనుక నుంచి వేగంగా వస్తున్న కారు ఢీకొనడంతో కారులో ఉన్న ఐదుగురు అక్కడికక్కడే మృత్యువాత చెందారు. విషయం తెలుసు కున్న కంభం సీఐ, ఎస్సైలు మృతదేహాలను కారులో నుంచి బయటకు తీసి కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 58.96కోట్లు

మరణాలు-64.37లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 16,167

మరణాలు - 41

**తెలంగాణలో**

తాజా కేసులు- 528

మృతులు -0

## రైతుకు లాభసాటిగా

# ధాన్యం కొనుగోళ్లు

- రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసే బాధ్యత పౌరసరఫరాలశాఖది
- రైతులకు సకాలంలో డబ్బు చెల్లించాలి
- వైద్యశాఖలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ మాదిరిగా వ్యవసాయంలో రైతులకు సహకరించే వ్యవస్థ ఉండాలి
- విచక్షణ రహితంగా ఎరువుల వాడకుండా నివారించాలి: సీఎం జగన్

**విజయవాడ.ఆగస్టు8 ప్రభాతవార్తప్రతినిధి:** ధాన్యం కొనుగోళ్ళు పూర్తి పారదర్శకంగా రైతుకు మంచి లబ్దిని కలిగించే దిశలో జరగాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. కనీస మద్దతు ధర కన్నా ఒక్క పైసా కుడా తగ్గకూడదన్నారు. రైతులకు ఎంఎస్‌పీ ధర అందాల్సిందేన్నారు. ధాన్యం కొనుగోళ్ళలో తమకు అన్యాయం జరిగిందనే ఆవేదన ఏ రైతు వ్యక్తం చేయకూడదన్నారు. పెట్టుబడికి మించిన గిట్టుబాటు ధర వచ్చిందని రైతు సంతోషపడాలన్నారు. రైతు భరోసా కేంద్రాలను, పౌరసంఫరా కేంద్రాలతో అనుసంధానం, ఖరీఫ్ సీజన్ ఆరంభ పరిస్దితి, వర్షాలు, పంటలసాగు, ఇ- క్రాపింగ్, వ్యవసాయ మండళ్ళ సమావేశాలు, ఎరువుల పంపిణీ, వ్యవసాయ విస్తరణ కార్యక్ర మాలు, రైతుభరోసా నిర్మాణ ప్రగతిపై సీఎం జగన్ సోమవారం తన వ్యక్తిగత కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన కొనుగోళ్ళకు సంబంధించి ఇప్పటి నుంచే సమాయత్తం కావాలన్నారు. రైతు భరోసా కేంద్రాల సమర్దవంతంగా జరగడానికి లైన్ డిపార్ట్‌మెంట్లలో సమర్దవంతమైన సమన్వయం ఉండాలన్నారు. ధాన్యం కొనుగోళ్ళలో మిల్లర పాత్రను తీసివేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్ళు జరపాలన్నారు. ధాన్యం విక్రయం కోసం రైతులు మిల్లర్ల దగ్గరకు వెళ్ళాల్సిన పనిలేదన్నారు. వారి దయా దాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పని లేదన్నారు ధాన్యం కొనుగోలు బాధ్యత పౌరసరఫ రాల శాఖదేనన్నారు. ధాన్యం కొనుగోలుచేసిన తరువాత రైతుల సకా లంలో డబ్బు చెల్లించే బాధ్యతకుడా పౌరసరఫరాల శాఖదేన్నారు. రైతులనుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి వేబ్రిడ్జి దగ్గర తూకం వేసి రశీదు ఇవ్వడం ముఖ్యమ న్నారు. దీనివలన రైతుకు ఎంఎస్‌పీ లభి స్తోందన్నారు. ప్రభుత్వం, అధికారులు రైతుల పక్షాలన నిలబడాలన్నారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు రైతులను ఒన్‌చేసుకోవాలన్నారు. రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అనుబంధసేద్యపు పథకాలను ప్రోత్స హిస్తుందన్నారు. ఈ క్రమంలో వ్యవసాయానికి సాగునీటి అవసరాలకు అనుగుణంగా బోరు బావుల ఏర్పాటుకు పూర్తి సహకారాన్ని అందిస్తోందన్నారు. వ్యవసాయబావులకు ఉచిత విద్యుత్తును అందించే విషయంలో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానా నికి కట్టుబడి పనిచేస్తోందని సీఎం వైఎస్ ≫11





రోడ్డుపైన టమోటాలు పారబోసి నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

# 'అనంత' టమోటా రైతుల ఆక్రందన

## ధరలేక నేలపాలు

**అనంతపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త బ్యూరో :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో టమోటా రైతులు పండించిన టమోటాలకు ధరలు లేక దిక్కులు చూస్తున్నారు. కోట్లాది రూపాయల పంట నష్టం వాటిల్లింది. మార్కెట్‌కు తీసుకుపోతే రవాణా ఖర్చులు కూడారావడం లేదు. ఈ పరిస్థితుల్లో అన్నదాతల ఆక్రందణలు చెప్పనలివికాదు. తోటల్లో పండినటమోటాను అలాగేఉంచితే.. పంట దెబ్బ తింటుందని కాయలు పీకి రోడ్ల వెంట పారేస్తున్నారు. మార్కెట్లలో 15 కేజీల బాక్సు 30-40 రూపాయలు కూడా పలకక పోవడంతో రోడ్డు పక్కన ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలిపి పారవేస్తున్న దృశ్యాలు ఉన్నాయి. అటు ఇటు దారి వెంట వెళ్లే కూలీలు టమోటా ≫11



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన ఎంపి విజయసాయి

# రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

## ప్రధాని మోడీని కోరిన ఎంపి విజయసాయి

**విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా సహకరిం చాలని వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి ప్రధాని మోదీని కోరారు. సోమవారం పార్లమెంట్ కార్యాలయంలో ప్రధాని నరేంద్రమోదీని విజయసాయిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు ఆయన ట్వీట్ చేశారు. నీతి ఆయోగ్ సమావేశాన్ని విజయవంతంగా పూర్తిచేయడంతో పాటు రాష్ట్రానికి సంబంధించిన ఇతర ముఖ్యమైన సమస్యలపై ప్రధానితో చర్చించినట్టు ఆయన ట్వీట్టర్‌లో పేర్కొన్నారు.

# నంద్యాలలో కానిస్టేబుల్ దారుణ హత్య

**నంద్యాల క్రైం, ఆగస్టు 8, ప్రభాతవార్త:** నంద్యాల్లో డిఎస్పీ కార్యాలయంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సురేంద్ర (35) దారుణ హత్యకు గురయ్యారు. డిఎస్పీ కార్యాలయం నుంచి విధులు ముగించుకొని ఇంటికి వెళ్తుండగా పట్టణంలోని రాజ్‌థియోటర్ సమీపంలో అర్థరాత్రి తనమోటార్ బైక్ కవర్ కుట్టించుకోవడానికి అక్కడి వెళ్లారు. అక్కడ కొందరు గుర్తుతెలియని దుండగలను మద్యం సేవిస్తున్నారా అని కానిస్టేబుల్ ప్రశ్నించారు. అక్కడున్న దుండగుడు ఆయన పోలీస్‌కానిస్టేబుల్ అయితే మాకేమిభయం అంటూ మద్యం బాటిల్‌తీసుకొని సురేంద్ర తలపై కొట్టారు. కానిస్టేబుల్ 6 మందిపై తిరగబడినా దుండగులు కానిస్టేబుల్‌ను బయటకు తీసుకువచ్చారు. పారిపోతున్న కానిస్టేబుల్‌ను వెంటపడి నూనెపల్లె నుంచి వస్తున్న ఆటోను అటకాయించి కానిస్టేబుల్‌ను బలవంతంగా ఆటలో వేశారు. అరవకుండా నోట్లో ≫11

# జెఇఇ మెయిన్‌లో మెరిసిన తెలుగు విద్యార్థులు

## 24 మందికి 100 పర్సంటైల్ మార్కులు

### ఫలితాలను విడుదల చేసిన ఎన్‌టిఎ

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఇఇ) మెయిన్-2022 ఫైనల్ ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. దేశ వ్యాప్తంగా 24 మంది 100 పర్సంటైల్‌ను సాధించగా.. అందులో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 10 మంది 100 పర్సంటైల్‌ను సాధించారు. వారిలో తెలంగాణ నుంచి 5 మంది ఉండగా.. ఆంధ్రప్రదేశ్ నుంచి మరో 5 మంది విద్యార్థులున్నారు. జెఇఇ మెయిన్-2022 ఫైనల్ ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) సోమవారం ప్రకటించింది. 100 పర్సంటైల్ సాధించిన వారిలో ఎపి, తెలంగాణతోపాటు మహారాష్ట్ర, రాజస్థాన్, హరియాణ, అస్సాం, బీహార్, పంజాబ్, కేరళ, కర్ణాటక, జార్ఖండ్, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల విద్యార్థులు కూడా ఉన్నారు. జెఇఇ మెయిన్-2022ను ఎన్‌టీఏ రెండు సెషన్‌లలో నిర్వహించింది. మొదటి సెషన్ జూన్ 24 నుంచి 30 వరకు నిర్వహించగా.. రెండో సెషన్‌ను జులై 25 నుంచి 30 వరకు నిర్వహించింది. 13 భాషల్లో పరీక్షను నిర్వహించారు. 622 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించారు.

ఇతర దేశాల్లో 17 నగరాలతో కలిపి మొత్తం 440 నగరాల్లో పరీక్షను నిర్వహించినట్టు ఎన్‌టీఏ ప్రకటించింది. మొదటి సెషన్‌కు 8,72,970 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 7,69,604 మంది హాజరయ్యారు. రెండో సెషన్‌లో 6,22,034 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 5,40,242 మంది హాజర ≫11

# గుంటూరు వార్త





హౌసింగ్, లేఅవుట్ల అభివృదిధ ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష నిర్వహించిన కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

## వాడివేడిగా జిఎంసి కౌన్సిల్ సమావేశం

గుంటూరు నగరపాలక సంస్థ, ఆగష్టు 8, ప్రభాతవార్త : గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం సోమవారం కౌన్సిల్ సమావేశ మందిరంలో వాడివేడిగా జరిగింది. మేయర్ కావటి మనోహర్‌నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సభ్యులు





లేవనెత్తిన పలు కీలక అంశాలపై మేయర్ స్పందిస్తూ రూలింగ్‌లు ఇచ్చారు. ఎమ్మెల్సీలు డొక్కా మాణిక్యవరప్రసాద్ , కె.ఎస్. లక్ష్మణరావు, శాసనసభ్యులు మద్దాళి గిరిధర్ తదితర ప్రజాప్రతినిధులు కౌన్సిల్‌కు హాజరై పలు అంశాలపై ప్రశ్నించారు. సెక్షన్ 122 ప్రకారం సభ్యులు 192 ప్రశ్నలను వివిధ సమస్యలపై కౌన్సిల్ లో ఎజెండా అంశాలుగా చర్చకు తెచ్చారు. అధికారులు ఆయా ప్రశ్నలకు సమాధానాల రూపంలో రూపొందించిన సమాధానాలకు పొంతన లేకుండా సూటి ప్రశ్నలకు సరైన సూటీ సమాధానాలను ఇవ్వకుండా ఆయా విభాగాల అధికారులు కప్పదాటు విధానంలో సమాధానాలను రూపొందించిన తీరుపై పలువురు సభ్యులు ధ్వజమెత్తారు. అధికారుల చేతకాని తనానికి తూర్పారా పట్టారు. ఒక సందర్భంలో ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు సైతం సహనం కోలో ్యియి ఒక అధికారిని 'ఏయ్' అనే పరిస్థితి వచ్చిందంటే ఆయా అధికారులు తీరు ఇట్టే అర్థమవుతుంది. ఏదో మీరుపెట్టే బిస్కట్లు, సమోసాలు, భోజనాలు తినేసి పోవటానికి మేము కౌన్సిల్‌కు వస్తున్నట్లుంది కానీ మా ప్రశ్నలకు సరైన తీరులో అధికారులు స్పందించే పరిస్థితి కనబడటం లేదని పలువురు కార్పొరేటర్లు సైతం అసహనం వ్యక్తంచేశారు. మేయర్ ఎంతో ఓర్పుతో సమావేశాన్ని నడుపుతూ కొన్ని సందర్భాల్లో రూలింగ్ ఇస్తూ అధికారుల తీరును ఆయన కూడా ప్రశ్నించారు. పలు డివిజనులలో కాంట్రాక్టర్లు అభివృద్ధి పనుల పేరిట టెండర్లు పాడుకొని పనులు మొదలుపెట్టలేదు దీనితో ఆయా కార్పొరేటర్ల కౌన్సిల్స్ లేవనెత్తారు. మేయర్ స్పందిస్తూ ఆయా కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్టులో పెట్టాలని ఆదేశించారు. అన్ని డివిజన్లులో నిలిచిపోయిన అభివృద్ధి పనుల జాబితాను అందజేయాలని మేయర్ అధికారులకు సూచించారు. డిప్యూటీ మేయర్ వనమా డైమండ్‌బాబు పలు ప్రజాప్రయోజన అంశాలపై కౌన్సిల్‌లో చర్చకు లేవనెత్తారు. పలు సందర్భాలలో ఇటు అధికార అటు ప్రతిపక్ష కార్పొరేటర్లకు విధానపర అంశాలపై వాగ్వివాదాలు చోటు చేసుకున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు సుదీర్ఘంగా జరిగిన కౌన్సిల్ సమావేశంలో 15ప్రియాంబుల్స్ అంశాలతో పాటు 191సభ్యుల ప్రశ్నలకు కౌన్సిల్ క్షుణ్ణంగా చర్చించింది.



## స్పందన అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

**– జిల్లా ఎస్పీ అరిఫ్ హఫీజ్**

గుంటూరు క్రైం, ఆగస్టు 8, ప్రభాతవార్తః స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో విచారించి తక్షణమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ అరిఫ్ హఫీజ్ సూచించారు. గుంటూరు జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. జిల్లా పరిధిలోని



వివిధ ప్రాంతాలకు చెందిన అర్జీదారులు వివిధ సమస్యలపై ఎస్పీకి ఫిర్యాదులు అందించారు. భార్యాభర్తల వివాదం, ఆస్తి తగాదాలు, మోసాలు తదితర విషయాలపై బాధితులు ఫిర్యాదులు చేశారు. కార్యక్రమంలో ఏఎస్పీ శ్రీనివాసరావు(క్రైమ్స్), సీసీఎస్ డీఎస్పీ మోజెస్‌పాల్ తదితరులు అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో ఎస్‌బీ సీఐ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## లాలుపురంలో చోరీ

లాలుపురం(గుంటూరు రూరల్), ఆగస్టు 8, ప్రభాతవార్తః గుంటూరు నగర శివారు లాలుపురంలో చోరీ సంఘటనపై సోమవారం నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు... గ్రామానికి చెందిన పొగడదండ శ్రీనివాసరావు ఆర్మీలో పనిచేసి పదవీవిరమణ చేశారు. ఈనెల 5వ తేదీన కుటుంబ సభ్యులు బాపట్ల వెళ్లారు. మరళా వచ్చి చూడగా ఇంటి తాళాలు పగలుకొట్టబడి ఉన్నాయి. అలాగే ఇంటి వెనుక తలుపులు తెరచి ఉన్నాయి. బీరువాను పరిశీలించగా లోపల సామాగ్రి చిందరవందరగా పడేసిఉన్నాయి. బీరువాలో దాచిన బంగారు గాజులు, నక్లెస్, ఉంగరాలు, చైన్లుతో పాటుగా సుమారు 25 సవర్ల బంగారు వస్తువులు కన్పించలేదు. బాధితుని ఫిర్యాదు మేరకు సీఐబత్తుల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఎస్సై ఆరోగ్యరాజు కేసు నమోదుచేసి దర్యాప్తుచేపట్టారు.

## ్ట విద్యార్థి ఆత్మహత్య

గుంటూరు క్రైం, ఆగస్టు 8, ప్రభాతవార్తః నగరంలోని రైలుపేటకు చెందిన బోగ్య ఆకాష్(18) అనే విద్యార్థి ఇంటో్ల ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై సోమవారం కొత్తపేట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... మృతుడు ఆకాష్ నల్లపాడు రోడ్డు నల్లకుంట ఎన్‌జీవో కాలనీలోని ఎస్‌కేబిపిఎం మున్సిపల్ పాఠశాల్లో 9వ తరగతి చదువుతున్నాడు. ఇతను చదువులో వెనుక బడటం వల్ల ఉపాధ్యాయులు టి.సి ఇచ్చి పంపిస్తామని చెప్పారు. అలాగే నీవు సరిగ్గా చదవవు.. నీకు భోజనం ఎందుకు అని ఉపాధ్యాయులు ప్లేటు తీసుకున్నారు. దీనికి కలత చెంది ఇంట్లో ఉరేసుకొని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సీఐ శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తుచేపట్టినట్లు ఎస్సై కె.శ్రీనివాసరావు తెలిపారు.

## క్విట్ ఇండియా ఉద్యమం చారిత్రాత్మక సంగ్రామం

గుంటూరు కల్చరల్, ఆగష్టు 8, ప్రభాతవార్త : దేశంలోని ప్రతి ఊరిలో ప్రజలు ఎవరికి వారే నాయకులై కదం తొక్కిన చారిత్రాత్మక సంగ్రామం క్విట్ ఇండియా ఉద్యమమని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో అదోమైలు రాయిగా నిలిచి పోయిందని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన




క్విట్‌ఇండియా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ సీనియర్ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రిన్సిపాల్ ఎస్. రవిబాబు మాట్లాడుతూ బ్రిటిష్ అరాచకపాలనో కుతకుతలాడుతున ్న భారతీయలు "చావో రేవో" అంటూ గాంధీజీ ఇచ్చిన ఒకేఒక్క పిలుపుతో ఉవ్వెత్తున పోరాటబరిలోనికి దూకిన అరుదైన ఘట్టం క్విట్ ఇండియా అన్నారు. అవగాహన సంస్థ సభ్యులు గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తూ, స్వాతంత్ర్య సమరయోధులకు జేజేలు పలుకుతూ జాతీయజెండాలతో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, సాంబయ్య, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అభ్యున్నతికి భాజపా ఎనలేని కృషి

గుంటూరు అర్బన్, ఆగష్టు 8, ప్రభాతవార్త : దళితుల అభ్యున్నతికి కేంద్రంలోని భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం ఎనలేని కృషిచేస్తుందని ఆ పార్టీ ఎస్సీ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి శంభుప్రసాద్ తుండియా పేర్కొన్నారు. బిజేపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె దేవానంద్ ఆధ్వర్యంలో గత మూడురోజులుగా జరుగుతున్న ప్రశిక్షణ తరగతుల ముగింపు సభలో శంభుప్రసాద్ తుండియా, భాజపా జాతీయ కార్యవర్గ సభ్యులు కన్నా లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుండియా మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ పట్ల నాటి కాం గ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా




వ్యవహరించిందన్నారు. కన్నా మాట్లాడుతూ అమరావతే ఏపికి ఏకైక రాజధాని అన్నారు. రాజధాని నిర్మాణం కోసం రాజధాని రైతులు చేసిన త్యాగాలు వృధా కావన్నారు. ఏపికి ఎన్నో కేంద్ర సంస్థలు, రోడ్లు ఇవ్వడం జరిగిందన్నారు. అమరావతిని దృష్టిలో పెట్టుకునే కేంద్రం సహకరించింది అన్నారు. విభజన చట్టంలో వివిధ అంశాలు పరిశీలన చేయమని చెబితే ఆచరణలోనికి తీసుకొచ్చిన ఘనత బిజేపి దే అన్నారు. చంద్రబాబు మోడీని దూషించడం వల్లే పరాజయం పాలయ్యాడన్నారు. జగన్ పాదయాత్ర చేసి జనాల్ని నమ్మించాడని ఇసుక, మద్యం, మైనింగ్ వంటి వాటివల్ల వచ్చే ఆదాయం సిఎం జగన్ కైంకర్యం చేస్తున్నాడని ఆరోపించారు. మద్యం ద్వారా వచ్చే ఆదాయం జగన్ ఖాతాలోకి వెళ్తుందని అన్నారు. దళితులకు కేంద్రం ఇచ్చిన నిధులు డైవర్ట్ చేసిన నీచ చరిత్ర జగన్‌ది అన్నారు. ఎస్ కార్పొరేషన్‌ని గుల్ల చేశాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రాభివృద్ధి జరగాలంటే బిజేపి అధికారంలోనికి రావాలని అన్నారు. ప్రశిక్షణ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు ఎస్సీ మోర్చా రాష్ట్ర పదాధికారులు వివిధ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## నాగార్జున యూనివర్సిటీకి జాతీయ ఉత్తమ ర్యాంకు

**--అత్యధిక పేటెంట్లు ప్రచురించిన కేటగిరిలో 2వ ర్యాంకు**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగష్టు 8, ప్రభాతవార్త : ప్రముఖ మీడియాసంస్థ ఇండియా టుడే తాజాగా 2022లో నిర్వహించిన ఉత్తమ ప్రభుత్వ యూనివర్సిటీల సర్వేలో మరోసారి మెరిసింది. ఓవరాల్‌లో జాతీయస్థాయిలో 18వ ర్యాంకును సాధించింది. ముఖ్యంగా అత్యధిక పేటెంట్ దాఖలు చేసిన కేటగిరిలో 1వ ర్యాంకు, పేటెంట్‌లు ప్రచురించిన కేటగిరిలో 2వ ర్యాంకును కైవశం చేసుకుంది. దీనిపై స్పందించిన వీసి ప్రొఫెసర్ పి. రాజశేఖర్ హర్షం



వ్యక్తంచేశారు. పరిశోధనల కేటగిరిల్లో దేశ విశ్వవిద్యాలయాలకు ఏఎన్‌యు దిక్సూచిగా నిలిచిందన్నారు. బోధనతోపాటు పరిశోధనలో తన మార్కును ప్రతియేటా పెంచుకుంటుందన్నారు. ఈ ర్యాంకు సాధనలో కృషిచేస్తున్న ఆచార్యులకు, పరిశోధకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో ఏ సంస్థ సర్వే చేసినా ఏఎన్‌యు ముందువరుసలో ఉందన్నారు. దినదినాభివృద్ధి చెందుతున ్న ఏఎన్‌యుకు ఇది శుభసూచికమని పేర్కొన్నారు. నిరంతరం పరిశోధనలు కొనసాగాలని అందుకు విశ్వవిద్యాలయం నుంచి పూర్తి సహకారం ఉంటుందని అభిప్రాయం వ్యక్తంచేశారు.

## కలంకారీ, చేనేత రంగానికి ప్రపంచ గుర్తింపుతీసుకొస్తాం

మచిలీపట్నం టౌన్, ఆగష్టు 8, ప్రభాతవార్త : చేనేత మరియు కలంకారి రంగానికి పుట్టినిల్లు అయిన మచిలీపట్నం తన పూర్వ వైభవాన్ని కోల్పోయిందని, తాము మరలా మచిలీపట్టణానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెస్తామని సమాన కాలేజ్ ఆఫ్ డిజైన్ స్టడీస్ ఛైర్‌పర్సన్ సమాన పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ అల్తాఫ్ హుస్సేన్, సమాన కాలేజ్ ఆఫ్ డిజైన్ స్టడీస్ ఛైర్మన్ సమాన మరియు ప్రపంచ ఫేమస్ ఫ్యాషన్ బ్రాండ్ డిజైనర్ అనూజ్‌శర్మ కలిసి ఈ నెల 7 మరియు 8 తేదీల్లో సమాన కాలేజ్ ఆఫ్ డిజైన్ స్టడీస్‌లో డిజైన్ మరియు సస్టైనబిలిటీపై రెండురోజుల వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ నేపథ్యంలో అనూజ్‌శర్మ ద్వారా వర్క్‌షాప్ అన్‌కట్ ఫ్యాబ్రిక్ మరియు గార్మెంట్ మేకింగ్, సాంప్రదాయేతర వస్తువులు, సాధనలతో అభివృద్ధి, తదితర విషయాల గురించి వివరిస్తూ.. విద్యార్థులు వివిధ అంశాల్లో నైపుణ్యం పెంపొందించుకోవడానికి ఈ వర్క్‌షాప్ ఒక వేదికగా ఉపయోగపడుతుందని వెల్లడించారు సమాన. సాంప్రదాయ కలంకారి, చేనేత వస్త్రాలకు సంబంధించి మార్కెటింగ్ పెరగడానికి ఫ్యాషన్ డిజైనింగ్ ద్వారా మరింత అభివృద్ధి చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో మచిలీపట్నంలో తయారవుతున్న కలంకారీ, చేనేత వస్త్రాలకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు వచ్చేలా ఒక పెద్ద ఎక్స్పో కార్యక్రమాన్ని త్వరలోనే చేపడుతున్నట్లు ఆమె తెలియచేశారు.



## అక్రమంగా పొలం దున్నిన వ్యక్తిపై కేసు నమోదు

సచివాలయం, ఆగష్టు 8, ప్రభాతవార్త : తాడికొండ మండల రెవెన్యూ పరిధిలో అక్రమంగా పొలంలోకి ప్రవేశించి పైరుని నాశనం చేసిన మహిళపై పోలీసులు కేసు నమోదుచేసిన విషయం ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తాడికొండ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెం 1246-1ఎ లో గల 1ఎకరం భూమిని తుళ్ళూరు మండలం పెదపరిమి గ్రామానికి చెందిన కావూరి నాగేశ్వరరావు అనే దళిత రైతు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకుంటున్నాడు. గత కొన్నేళ్ళుగా అధిక మొత్తం చేస్తున్న నాపై అక్కసుతో శివలీల అనే మహిళ తాను వ్యవసాయం చేసుకుంటున్న పొలంలోనికి అక్రమంగా ప్రవేశించి సాగుచేసుకుంటున్న పత్తిపంటను ధ్వంసం చేసిందని కావూరి నాగేశ్వరరాదు తాడికొండ పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎస్సై నరసింహులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

పెదనందిపాడు, ఆగష్టు 8, ప్రభాతవార్త : ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఆగష్టు 13నుంచి 15వరకు దేశవ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సాధనం అవుతుందని పెదనందిపాడు ఏపిఎం




సుబ్బారావు తెలిపారు. మండలంలోని ప్రతి ఒక్క ఇంట జాతీయ జెండా రెపరెప లాడాలని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆజాది కా అమృత్ మహోత్సవంలో మండల సమాఖ్య మహిళా ప్రతినిధులు సిబ్బంది, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిసి శ్రీనివాసరావు ,సైదావలి, మాధవి, సుబ్బారావు పాల్గొన్నారు.

## 12న ఎఎన్‌యులో జిల్లా అథ్లెటిక్స్ పోటీలు,ఎంపికలు

గుంటూరు స్పోర్ ్ట్స, ఆగష్టు 8, ప్రభాతవార్త : అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదిన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ క్రీడామైదానంలో జిల్లా అథ్లెటిక్స్ పోటీలు మరియు ఎంపికలు జరగనున్నట్లు సంఘ కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలు అండర్ 14,16,18 మరియు 20విభాగాల్లో జరుగుతాయని, ఈ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు జిల్లా అథ్లెటిక్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని ఆయన తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ ఎంట్రీలను ఈనెల 10వ తేదిలోపు బి.ఆర్. స్టేడియంలోని జిల్లా సంఘం కార్యాలయం నందు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, స్పాట్ రిజిస్ట్రేషన్లు జరగబోవని ఆయన పేర్కొన్నారు.

## మేడ్‌లో..ఘనంగా అగ్నికవి మోదుకూరి జన్మదిన వేడుకలు

గుంటూరు కల ్చరల్, ఆగష్టు 8, ప్రభాతవార్త : స్థానిక ఓల్డ్‌క్లబ్‌రోడ్డులోని మేడ్ రాష్ట్ర కార్యాలయంలోనటుడు, గాయకుడు, సినీ గేయ మాటల, పాటల రచయిత అగ్నికవి మోదుకూరి జాన్సన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాన్సన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదకళాకారుడు ఎ. పెంచలయ్యను ఘనంగా



సన్మానించారు. ఈ సందర ్భంగా మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ మాట్లాడుతూ నాటక రచయితగా నటుడిగా ఎంతోపేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న మోదుకూరి జాన్సన్ ప్రతిభను గుర్తించి మరోప్రపంచం సినిమాకు అవకాశం ఇవ్వగా అప్పటి నుండి ఎన్నో చిత్రాలకు మాటలు పాటలు రాయటమే కాకుండా ఆ చిత్రాలు అన్ని సూపర్‌హిట్‌లుగా నిలిచాయన్నారు. మరోప్రపంచం, డబ్బుకులోకం దాసోహం, పాడిపంటలు, కరుణామయుడు, లాంటి సినిమాలకు మాటలు, కదిలింది కరుణరథం, మన జన్మభూమి లాంటి పాటలు రాసిన గొప్ప మాటల రచయిత కులరక్కసి కోరలకు చికి ్క మట్టిలో మాణిక్యమై తగిన గుర్తింపు, గౌరవం పొందలేక పోవడం శోచనీయం అన్నారు. రానున్న రోజుల్లో మోదుకూరి రచనలు వెలుగులోనికి తెచ్చి ఆయన కీరి ్త దశదిశల వ్యాపించే విధంగా మేడ్ అసోసియేషన్ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ చిలకా వెంకటేశ్వరరావు, పసుపులేటి బాబురావు, కొడవటి వెంకటేశ్వర్లు, కుక్కమూడి కిషోర్, దాసరి మరియదాసు, గంగవరపు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల ఊబిలోకి రాష్ట్రం : టిడిపి

**నరసరావుపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త :** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి తీసుకెళ్తుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో ఆయన



పార్టీ నాయకులతో మాట్లాడుతున్న డాక్టర్ అరవింద్‌బాబు

మాట్లాడారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులకు వంద శాతం రాయితీతో జిప్సం, జింక్ ఇచ్చారని గుర్తు చేశారు. డ్రిప్ పరికరాలు రైతులకు అందజేయడం జరిగిందన్నారు. టిడిపి హయాంలో రైతులు రెండు పంటలు పండించారని తెలిపారు. ప్రస్తుతం అధిక ధరలు, పన్నులతో సామాన్యులు బ్రతికే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌కు సొంత నియోజకవర్గంలోనే వ్యతిరేకత ఉందన్నారు. ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. డబ్బులు ఉన్నాయని 175 సీట్లు వస్తాయని ముఖ్యమంత్రి భావిస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైకాపాను ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని, టిడిపి కార్యకర్తలు కష్టపడి పని చేయాలని డాక్టర్ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాసిరెడ్డి రవి, పులిమి రామిరెడ్డి, శ్రీను, ఆంజనేయులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

**దుర్గి, ఆగస్టు 8, ప్రభాతవార్త :** ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు దోమల ఉధృతి పెరిగిందని దానిని నివారించేందుకు చర్యలు చేపట్టాలని డిబిఎఫ్ నాయకులు సోమవారం ఎపిడిఒ వినతిపత్రాన్ని అందచేశారు. డిబిఎఫ్ పల్నాడు జిల్లా జనరల్ సెక్రటరీ వడ్డె మధుసూదన్‌రావు



వినతిపత్రాన్ని అందచేస్తున్న డిబిఎఫ్ నాయకులు

గ్రామాలలో దోమల బెడద అధికంగా ఉందని దీని వలన ప్రజలు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ లాంటి వ్యాధుల బారిన పడే అవకాశం ఉందన్నారు. కలుషిత నీటి వలన అతిసార వాంతులు వచ్చే అవకాశం ఉందని, గ్రామాలలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో కోరారు. మురుగు కాలువల్లో పూడిక తీయించి కాలువల ప్రక్కనున్న వ్యర్థాలను తొలగించాలని, వీధుల్లో బ్లీచింగ్ చేసి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని కోరుతూ వినతిపత్రాన్ని అందచేశారు. ఆయన వెంట డిబిఎఫ్ జిల్లా మహిళా కన్వీనర్ తిప్పాబత్తుల రాణి, చల్లా సంపూర్ణలు ఉన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఆర్టీసీ కార్గో, కొరియర్ డోర్ డెలివరీ సదుపాయం

**మాచర్ల, ఆగస్టు 8 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పార్శిల్ అండ్ కొరియర్ సర్వీస్‌ను ప్రారంభించడంతో పాటు సెప్టెంబర్ 1వతేదీ నుండి డోర్ డెలివరీ సదుపాయం ప్రారంభిస్తున్నట్లు డిపో మేనేజర్ సోమవారం తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 84 ముఖ్య పట్టణాలలో 50 కేజీల వరకు పది కిలో మీటర్ల లోపు ఈ డోర్ డెలివరీ సదుపాయం అందుబాటులో ఉంటుందన్నారు. ఏపిఎస్ ఆర్టీసీ వారు ది.25-7-2022 నుండి 24-8-2022 వరకు డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవంను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున ప్రజలందరూ ఆర్టీసీ కార్గో సర్వీస్ నందు మీ పార్శిల్‌ను బుక్ చేసుకొని అతి చౌకగా, అతి వేగంగా, సురక్షితంగా కేవలం 24 గంటల్లో మీరు కోరుకున్న ప్రాంతానికి డోర్ డెలివరీ చేయబడుతుందన్నారు. కావున మాచర్ల పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని ఏపిఎస్ ఆర్టీసీ పార్శిల్ ను ప్రోత్సహించాలని డిపో మేనేజర్ కోరారు.

# మహోన్నత త్యాగానికి ప్రతీక మొహరం పండుగ

## : మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఆగస్టు8, ప్రభాతవార్త:** మహోన్నత త్యాగానికి ప్రతీక మొహరం పండుగ అని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. రాష్ట్ర ముస్లిం సోదరులందరికి మొహరం పండుగ శుభాకాంక్షలను ఆదివారం ఆయన తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వాసం, నమ్మకం కోసం మహ్మద్ ప్రవక్త మనవడు ఇమామ్‌హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవటం కోసమే మొహరం అని తెలియచేశారు. మానవజాతిలో త్యాగం ఎంతో గొప్పదని, మంచితనం, త్యాగాన్ని గుర్తుచేసుకోవటమే ఈ వేడుకకు నిజమైన అర్ధమని అన్నారు. ఇస్లాంలో ముఖ్యమైన మానవతావాదాన్ని ప్రతిబింబించే మొహరం స్ఫూర్తిని అనుకరిద్దామని ప్రత్తిపాటి తెలిపారు. త్యాగం, శాంతి, న్యాయం వంటి ఆదర్శాలు మనలో ఎప్పటికి స్ఫూర్తి నింపుతాయన ఆయన ఈ సందర్భంగా తెలిపారు.



మాజీమంత్రి ప్రత్తిపాటి

# పట్టణంలోని 25వేల గృహాలపై జాతీయజెండా ఎగరాలి

## : మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు

**చిలకలూరిపేట, ఆగస్టు8, ప్రభాతవార్త:** ఆజాదీకా అమృతోత్సవంలో భాగంగా స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు వచ్చిన సందర్భంగా పట్టణంలో ఉన్న 25వేల గృహాలపై ఆగస్టు 15వ తేదిన జాతీయజెండాలు ఎగరవేయటానికి అన్ని ఎర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు సోమవారం విలేకరులు సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని ఆదేశాల మేరకు మెప్మా ఆధ్వరంలో పట్టణంలోని 25వేల గృహాల యజమానులకు ఈ నెల 12వ తేదీనుంచి జాతీయ జెండాలని అందించటానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన ఈ సందర్భంగా వివరించారు. కావున గృహ యజమానులందరూ తప్పనిసరిగా ఆగస్టు 15వ తేదీన తమ నివాసాలపై జాతీయ జెండాలను ఎగురవేయాలని ఆయన కోరారు.



మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు

# దత్తసాయి పీఠంలో ప్రత్యేక పూజలు

**చిలకలూరిపేట, ఆగస్టు8, ప్రభాతవార్త:** పట్టణంలోని సుబ్బయ్యతోటలో వేంచేసియున్న దత్తసాయి పీఠంలో సోమవారం దత్త అవధూత శ్రీరామధూత స్వామి వారి శిష్యుడు నాగకాలభైరవ బాబా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాసం విశిష్టతను వివరించారు. అమ్మవారు 5 ప్రదేశాలలో ఉంటుందని, బిల్వదళంలోను,



గజముఖంలోను, ముత్తయిదువ పాపిటలోనూ, గోమాత తోకలోనూ ఉంటుందన్నారు. వాటిని పూజిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ పూసపాటి బాలాజి, మానేపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# ప్రతి పంచాయితీ కార్యాలయంలో జాతీయ జెండా

**నరసరావుపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త :** ప్రతి గ్రామ పంచాయితీలోనూ, సచివాలయంలోనూ జాతీయ జెండాలను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశాలు జారీ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో లింగంగుంట్ల గ్రామ పంచాయితీ కార్యదర్శి కె.వి.శివప్రసాద్ 50 జాతీయ




జాతీయ జెండాలను ప్రదర్శిస్తున్న కలెక్టర్, జేసి, లింగంగుంట్ల సచివాలయ సిబ్బంది

జెండాలను సొంతంగా కొనుగోలు చేసి పంపిణీ చేయడాన్ని కలెక్టర్ శివశంకర్ అభినందించారు. పంచాయితీ కార్యదర్శి శివప్రసాద్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ, వార్డు సచివాలయాల్లో, రేషన్ దుకాణాలలో జాతీయ జెండాలను ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిడిఓ మహాలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు పద్మావతి, రమాదేవి, పార్వతీ, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

# స్పందన కార్యక్రమానికి 58 ఫిర్యాదులు

**నరసరావుపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కార్యాలయంలో ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజలు 58 ఫిర్యాదులను అందించారు. ఎస్పీ




స్పందన కార్యక్రమంలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి

స్వయంగా ఫిర్యాదులను స్వీకరించారు. సంబంధిత డిఎస్పీలకు సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలిచ్చారు. భార్య భర్తల సమస్యలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులలో వాస్తవాల ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అధిక వడ్డీల ఆశ చూపుతూ అమాయక ప్రజలను మోసం చేసే వారిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని పోలీస్ అధికారులకు ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో డిఎస్పీలు విజయభాస్కరరెడ్డి, రవిచంద్ర, కమలాకర్, సి.ఐ.లు, ఎస్.ఐ.లు పాల్గొన్నారు.

# స్పందన కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**నరసరావుపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త :** స్పందన కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కార వేదిక అని ఎమ్మెల్యే గోపిరెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో సత్యసాయి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వాహకులు చిన్న శ్రీనివాసరావు అధ్యక్షతన స్పందనకు వచ్చిన ఫిర్యాదుదారులకు




స్పందన కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి, కలెక్టర్ శివశంకర్, నిర్వాహకులు

అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ ఎల్.శివశంకర్‌తో కలిసి ఎమ్మెల్యే గోపిరెడ్డి ప్రారంభించారు. సమస్యలు తెలిపేందుకు వచ్చిన ప్రజలకు ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే నిర్వాహకులను అభినందించారు. స్పందన కార్యక్రమంలో ప్రతి వారం జిల్లా ఉన్నతాధికారులు పాల్గొని ప్రజా సమస్యలను సాధ్యమైనంత త్వరగా రోజుల వ్యవధిలోనే పరిష్కరిస్తున్నారని తెలిపారు. ప్రజలకు అవసరమైన సేవలను సత్వరమే అందించేందుకు ముఖ్యమంత్రి జగన్ స్పందన కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. అదే విధంగా జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను ప్రారంభించారు. హ్యాండ్‌లూమ్స్, టెక్స్‌టైల్స్ శాఖ ఆధ్వర్యంలో ప్రదర్శనకు ఉంచిన వస్త్రాలను వారు పరిశీలించారు. పలువురు నేతన్నలను ఎమ్మెల్యే గోపిరెడ్డి సత్కరించారు.

# వాలంటీర్ వ్యవస్థ సక్రమంగా పని చేయడం లేదు

## : డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త :** వాలంటీర్ వ్యవస్థ సక్రమంగా పని చేయడం లేదని, ఎక్కడి సమస్యలు అక్కడే ఉంటున్నాయని, 50 మందికి ఒక వాలంటీర్ పని చేస్తే ఆ ఇళ్ళల్లోని వారి సమస్యలు ఎందుకు ప్రభుత్వానికి తెలియడం లేదని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం కరోనా మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక నష్టపరిహారం రూ.5 లక్షలు అందించాలని, అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు



డాక్టర్ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం గొప్పగా ప్రకటిస్తున్న వాలంటీర్లు ఎక్కడా ఉన్నారో ఎవరికి అర్థం కావడం లేదన్నారు. సచివాలయ వ్యవస్థ కనిపించడం లేదన్నారు. వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ పని చేస్తే అర్హులైన వారికి పెన్షన్లు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల మంది కరోనా భారినపడి మృతిచెందారని, ఆ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోలేదన్నారు. పెన్షన్లు, ముద్ర రుణాలు అర్హులైన వారికి ఇవ్వాలని కలెక్టర్‌ను కోరడం జరిగిందన్నారు. నెల రోజుల్లోపు సమస్యలు పరిష్కారం కాకుంటే కోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. గ్రామ గ్రామానికి, ప్రతి వార్డుకు టిడిపి వెళ్తుందని, ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి వాటి పరిష్కారం కొరకు పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు అన్నారు. కార్యక్రమంలో నాయకులు పులిమి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 11న వీఆర్ఏ సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టర్‌కు వినతి

**నూజెండ్ల, ఆగస్టు8, ప్రభాతవార్త:** వీఆర్ఏల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 11వ తేదిన జిల్లా కేంద్రంలో నిర్దిష్ట ప్రదేశం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్రగా వెళ్లి సామూహిక రాయబారం పేరుతో కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని వీఆర్ఏ సంఘం నాయకులు తెలిపారు. సోమవారం ఈ మేరకు మండల వీఆర్ఏ సంఘ నాయకులు మండల తహశీల్ధార్ కార్యాలయంలో తహశీల్ధార్‌కు వినతిపత్రం అందజేశారు. తమ న్యాయమైన డిమా ండ్ల సాధనకు చేపట్టిన ఈ కార్యక్రమానికి అనుమతి కోరుతూ వినతిపత్రం అందజేశారు.



# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**వినుకొండ, ఆగస్టు8, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరికి బాధ్యత అని అందరూ ఈ విషయాన్ని గుర్తించాలని కోరుతూ స్థానిక వెల్లటూరు రోడ్డులోని నారాయణ హై స్కూల్ విద్యార్థులు పట్టణంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. వెల్లటూరు రోడ్డు నుంచి శివయ్యస్థూపం వరకు ప్లకార్డులు చేతబూని చెట్లు నాటండి పర్యావరణాన్ని కాపాడండీ అంటూ నినాదాలు చేస్తూ స్థూపం సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో నారాయణ స్కూల్ పల్నాడు ఏజీఎం వై. లక్ష్మణరెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ ప్రసాద్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయితీల్లోని పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**బొల్లాపల్లి, ఆగస్టు8, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన బొల్లాపల్లి గ్రామంలోని గ్రామ పంచాయితీ కార్మికుల ప్రధమ మహాసభ కార్యక్రమం సోమవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి ఏ. మారుతీ వర ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే గ్రామ పంచాయితీల్లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించి బకాయిలను చెల్లించాలన్నారు. కార్మికులకు 18 మాసాలుగా వేతనాలు ఇవ్వకపోవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. 380 జీవో ప్రకారం కార్మికులకు కనీస వేతనం పదివేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం నియోజకవర్గ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి బూదాల శ్రీను మాట్లాడుతూ కార్మికులకు గ్లౌజులు, మాస్కులు, శానిటైజర్లు సబ్బులు, నూనెలు, యూనిఫారం ఇవ్వాలని, రిక్షాబండ్లను కొత్తవి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.



# తండావాసులకు చట్టాలపై అవగాహన

**బొల్లాపల్లి, ఆగస్టు8, ప్రభాతవార్త:** వినుకొండ మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఛైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి ఏ. తౌషిద్ హుసే స్సన్ ఆదేశాల మేరకు మండలంలోని కేశవపేటతండా గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు న్యాయవాదులు సంఘం కోశాధికారి పి.వి రమణారెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు న్యాయవాదులు గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సలహా ఎలా పొందాలో తెలియజేశారు. చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి ప్రశాంత జీవితాన్ని గడపాలన్నారు. కార్యక్రమంలో కె. చెన్నకేశవరెడ్డి, పఠాన్ గౌస్ మొహిద్దీన్‌ఖాన్, శ్రీనునాయక్, శివశంకర్, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సమస్యలు పరిష్కరించాలి

**నరసరావుపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త :** వ్యవసాయ కార్మిక సమస్యలను పరిష్కరించాలని పల్నాడు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.నాగేశ్వరరావు, ఎ.లక్ష్మీశ్వరరెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. వ్యవసాయ కూలీలకు పని హక్కును కల్పించాలన్నారు. పట్టణాలలోనూ ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు. గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పని దినాలు 200 రోజులు ఉండాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు డి.శివకుమారి, శిలార్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి ఓటమి తప్పదు

## : జి.వి.ఆంజనేయులు

**రొంపిచర్ల, ఆగస్టు 8 ప్రభాతవార్త :** ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి ఓటమి తప్పదని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. మండలంలోని వీరవట్నం గ్రామంలో సోమవారం నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో జి.వి.ఆంజనేయులతో పాటు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో కార్యకర్తలు ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనంపై వారు గ్రామంలో పర్యటించి మాట్లాడారు. రాష్ట్రంలో అవినీతి పాలన పెరిగిందన్నారు. ప్రభుత్వం ధరలను నియంత్రించడంలో విఫలమైందన్నారు. రైతులు, ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలు, నిరుద్యోగులు, మహిళలు, కార్మికులు ఏ వర్గం వారు సంతోషంగా లేరన్నారు. ప్రభుత్వం చేస్తున్న అప్పులు ప్రజలపై భవిష్యత్తులో మరింత భారం కానున్నట్లు తెలిపారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను పార్టీ శ్రేణులు ప్రజలకు తెలియజేయాలని జిల్లా పార్టీ అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, డాక్టర్ అరవింద్‌బాబులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కొండలు, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాష్‌నగర్‌లో ఉన్న షాదీఖానాను అభివృద్ధి చేయాలి

**నరసరావుపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త :** ప్రకాష్‌నగర్‌లో ఉన్న షాదీఖానాను అభివృద్ధి చేయాలని, అలా వీలు కాకుంటే కనీసం ఎవరికైనా లీజుకైనా ఇవ్వాలని ఎంఐఎం నాయకులు మస్తాన్‌వలి సోమవారం కోరారు. ప్రకాష్‌నగర్‌లోని షాదీఖానా గత మూడు సంవత్సరాల నుండి ఎటువంటి అభివృద్ధికి నోచుకోక శిథిలావస్థకు చేరిందన్నారు. అభివృద్ధి చేయాలని అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదన్నారు. పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. షాదీఖానాకు వచ్చే ఆదాయం ఎవరికైనా లీజుకు ఇస్తే సమకూరుతుందని ఈ సందర్భంగా మస్తాన్‌వలి విజ్ఞప్తి చేశారు.

# గృహాలలో దొంగతనాల కేసులో నిందితుని ఆరెస్ట్

## -సెల్‌ఫోన్లు, ల్యాప్‌ట్యాప్ స్వాధీనం

**చిలకలూరిపేట, ఆగస్టు8, ప్రభాతవార్త:** పలుదొంగతనాల కేసులలో నిందుతుడైన నాదెండ్ల మండలం సాతులూరు గ్రామానికి చెందిన మన్నేపల్లి పవన్‌కుమార్‌ను సోమవారం మండలంలోని లింగంగుంట్ల గ్రామం వద్ద చిలకలూరిపేట రూరల్ యస్ఐ యస్ రాజేష్ వారి సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. అతనిని విచారించగా ఇటీవల అరిగెల వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఒంగోలు వెళుతూ మార్గమద్య ంలో బొప్పూడి ఆంజనేయస్వామి గుడి వద్ద తన ద్విచక్రవాహనం టివియస్ స్టార్ సిటి మోటార్ సైకిల్‌ను పార్క్‌చేసి దేవుని దర్శనానికి వెళ్లాడు. కాగా ఆబైక్‌ను మన్నేపల్లి పవన్‌కుమార్ దొంగిలించాడని విచారణలో తెలిపాడు. అదేవిధంగా నరసరావుపేట రావిపాడు రోడ్‌లోను, హైదరాబాద్ ఖైరతాబాద్‌లో దొంగతనం చేసిన 5 సెల్‌పోన్లను, 1 ల్యాప్‌ట్యాప్‌ను అమ్మటానికి పోతుండగా పోలీసులు పట్టుకున్నారు. గతంలో ఇతనిపై నరసరావుపేట రూరల్, తాడికొండ, చేబ్రోలు, పొదిలి పోలీస్ స్టేషన్ల పరిధిలో సెల్‌పోన్లు, ల్యాప్‌ట్యాప్‌లు, గృహాలలో ప్రవేశించి దొంగతనం కేసులు ఉన్నాయని వాటిని చేసినట్లు తమ విచారణలో ఒప్పుకోవడంతో అతనిని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్లు రూరల్ యస్ఐ తెలిపారు.

**పాస్ బుక్ పోయినది**

చుండూరు మండలం వలివేరు గ్రామ కాపురస్తులు కోట శ్రీనివాసరావు భార్య కోట లక్ష్మీకి చెందిన పాస్ బుక్ పోయినది. రెవెన్యూ వారిచే జారీ చేయబడిన నంబర్ జి 568820 గల పట్టాదారు పాస్ పుస్తకం, టైటిల్ డీడ్, మరియు ఖాతా నెంబరు 38, ఆర్‌ఓఆర్ 012152806370 దొరికినవారు ఈ క్రింది అడ్రస్‌కు పంపగలరు. కోట లక్ష్మీ వైఫాఫ్ శ్రీనివాసరావు, డోర్ నెంబర్ 9-107, ఆపోజిట్ సెంట్ ఆన్స్ స్కూల్, వలివేరు పోస్టు, చుండూరు మండలం. సెల్ నెంబరు 9948741635.

# ప్రజా సమస్యలపై స్పందనలో అర్జీ

**పొన్నూరు, ఆగస్టు 8,ప్రభాతవార్త:** పట్టణ, మండల పరిధిలోని పలు సమస్యలపై మునిసిపల్ కమీషనర్ డాక్టర్ నలమలపు రాధ, తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాధ్‌లకు సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో అర్జీని అందజేశారు. పట్టణంలో పందులు స్వైర విహారం చేస్తున్నాయని,



మునిసిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

తద్వారా అనేక వ్యాధులు వ్యాప్తికి కారణంగా మారుతున్నాయి. వీటిని కట్టడి చేయాలని కోరుతూ మునిసిపల్ కమిషనర్ డాక్టర్ యన్.రాధకు అర్జీని అందజేశారు. శ్రీరంగపురం కెనాల్‌లో అనేక చోట్ల గుర్రపు డెక్కాకు పెరగడంతో పారుదల సక్రమంగా జరుగడంలేదని, నీటి పారుదల సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాధ్‌కు అర్జీని అందజేశారు. స్పందించిన అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలపాల శ్రీనివాసరావు, మొగిలిపువ్వు సాంబశివరావు,గోవాడ వెంకటకృష్ణారావు, తోట జనార్ధనరావు, గుడివాడ పవన్, సోమేశ్వరరావు, ఎస్.స్వామిబాబు, సిహెచ్ వెంకటేశ్వర్లు, జిపియన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నిదానముల కన్నా అన్నదానం మిన్న

**పొన్నూరు, ఆగస్టు 8,ప్రభాతవార్త:** అన్నిదానముల కన్న అన్నదానమె మిన్న యని ప్రతి ఒక్కరూ గుర్తించి పేదలకు, ఆకలిగా ఉన్నవారికి అన్నదానాలు చేయాలని అర్బన్ సిఐ పి.శరత్‌బాబు కోరారు. నిడుబ్రోలు శాంతోమ్ కరుణాలయంలోని వివిధ రకాల వికలాంగులకు శరత్‌బాబు నేతృత్వంలో అన్న



అన్నదాన కార్యక్రమంలో మాట్లాడుతున్న అర్బన్ సిఐ పి.శరత్‌బాబు తదితరులు

సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. శాంతోమ్ కరుణాలయంలో వున్నటువంటి వారిని చూస్తుంటే చాలా జాలి వేస్తుందన్నారు. ఇక్కడ అనేక రకాలైన వికలాంగులు ఎక్కువ మంది ఉన్నారన్నారు. ఇలాంటి వారిని ఆదుకొనేందుకు దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కరుణాలయాన్ని నిర్వహిస్తున్న గోతాల స్వామి ధన్యుడని పేర్కొన్నారు. మథర్‌థెరిస్సా చేసిన సేవలను మనం చూశామో లేద కానీ, గోతాలస్వామి చేస్తున్న సేవలు పలువురికి ఆదర్శంగా నిలిచాయన్నారు. కరుణాలయాన్ని సందర్శించిన ప్రతి ఒక్కరూ మానవత్వంతో స్పందిస్తారనే నమ్మకం తనకు కలిగిందన్నారు. సుమారు 200మందికి అన్న సంతర్పణ చేసి శరత్‌బాబు ఉదారత్వాన్ని చాటుకొన్నారని గోతాలస్వామి చెప్పారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎస్సై షేక్ హసీం,సిబ్బంది పాల్గొన్నారు.

# చేబ్రోలు రైతు విభాగం అధ్యక్షుడిగా పసుపులేటి

**పొన్నూరు, ఆగస్టు 8,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ చేబ్రోలు మండల రైతు విభాగం అనుబంధ కమిటి సభ్యులను మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ప్రకటించారు. పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్న నరేంద్రకుమార్ టిడిపి అనుబంధ కమిటీలను పూర్తిస్థాయిలో నియమిస్తూ, కమిటీలలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేస్తున్నారు. ఈ కమిటీల నియామకం పట్ల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చేబ్రోలు మండల రైతు విభాగం అధ్యక్షుడిగా పసుపులేటి సుధీర్, ఉపాధ్యక్షుడిగా తాళ్ళూరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా సింహాద్రి సాంబయ్య, కోశాధికారిగా దానబోయిన హరికృష్ణ, కార్యనిర్వహణ కార్యదర్శులుగా వరుసగా చిమటా సీతారామయ్య, పరిసా శ్రీనివాసరావు, తోట పోలిరాజు, కార్యదర్శులుగా వరుసగా అడుసుపల్లి లక్ష్మి నరసింహారావు, నల్లమేకల సీతయ్య, కంకణాల యల్లమందలను నియమిస్తూ నరేంద్రకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటి సభ్యులను పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

# ఆజాదికా అమృత మహోత్సవ్ ర్యాలీ

**పొన్నూరు, ఆగస్టు 8,ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి పిలుపు మేరకు ఆజాది కా అమృత మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఆలపాటి సుబ్బారాయుడు బాలికోన్నత జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు పట్టణంలో జాతీయ పతాకాలను చేతపట్టుకొని ర్యాలీ నిర్వహించారు. భారత మాతాకీ జై, మహాత్మాగాంధీకీ జై అంటూ నినాదాలు చేశారు.




పాఠశాల నుంచి ఐలాండ్ సెంటర్‌వరకు సాగిన ర్యాలీ పట్టనంలోని పురవీధులను చుట్టి పాఠశాల వద్దకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకుడు ముద్దన ఇకలేరు

**పొన్నూరు, ఆగస్టు 8,ప్రభాతవార్త:** టిడిపి సీనియర్ నాయకుడు ముద్దన మల్లికార్జునరావు(మల్లి)(57) హఠాన్మరణం చెందారు. అతి చిన్న వయసులోనే రాజకీయ రంగ ప్రవేశం చేసిన మల్లికార్జునరావు మల్లిగా అందరికీ సుపరిచితులయ్యారు. సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన ఆయన ఆ తర్వాత టిడిపిలో చేరి పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. ముద్దన అకాల మరణం పట్ల మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు, బాబూజీ సేవా సంస్థ అధినేత తోట రాంబాబు, బోయిన శివనాగరాజు, ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, తలశిల శివప్రసాద్,మాజీ కౌన్సిలర్ సిద్దాబత్తుని శ్రీనివాసచక్రవర్తి, ఎం.శశిభూషణ్‌రావు, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



ముద్దన మల్లిఖార్జునరావు (మల్లి)(ఫైల్‌ఫోటో)

# ఎంపిడిఓను కలిసిన విద్యావనరుల కేంద్రం సిబ్బంది

**పొన్నూరు, ఆగస్టు 8,ప్రభాతవార్త:** మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా తుమాటి సుధారాణి ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల విద్యావనరుల కేంద్రం అధికారి రుద్రపాటి శోభాచంద్, సిబ్బంది సోమవారం మర్యాదపూర్వకంగా ఎంపిడిఓను కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని పాఠశాలలు, వాటి పరిస్థితులు, నాడు-నేడు కార్యక్రమంలో మొదటి విడత,రెండవ విడత చేపట్టిన పనులు, పాఠ్యపుస్తకాలు, పాఠశాలల్లో అడ్మిషన్లు తదితర విషయాలను అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు దేవరపల్లి దాసు, అరుణకుమారి, రాజేశ్వరి, సుజిత్ తదితరులున్నారు.



## బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు

**కొల్లిపర,అగస్టు 8 ప్రభాతవార్త:** విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని విద్యుత్ ఈఈ శ్రీనివాసులురెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని గ్రామాల్లో విద్యుత్ శాఖాధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు.డీపీఈ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కెవీఎల్‌ఎన్ మూర్తి ఆద్వర్యంలో 54 బృందాలుగా ఏర్పడి తనిఖీ నిర్వహించారు.ఈ మండలంలో 4 వేల 409 విద్యుత్ సర్వీసులను పరిశీలించి అదనపు లోడ్ విద్యుత్ వినియోగం కింద 180 సర్వీసులు నమోదు చేసి 7 లక్షల 60 వేల 810 రూపాయలు విధించామన్నారు.విద్యుత్ చౌర్యం కింద రూ.67 వేలు అపరాధ రుసుం విధించటం జరిగిందన్నారు.వినియోగదారులు విద్యుత్ బకాయిలను సకాలంలో చెల్లించాలన్నారు.ఈ తనిఖీలో విద్యుత్‌శాఖ డిప్యూటి ఇంజనీర్ కె.రాజశేఖర్,విద్యుత్ ఏఈ ప్రధీప్‌కుమార్,దుగ్గిరాల ఇన్‌చార్జి ఏఈ ఎస్.సత్యన్నారాయణ, సబ్ ఇంజనీర్ శివసత్యన్నారాయణ,డివిజెన్ స్ధాయి విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న పాలనలో ప్రజలందరికి మెరుగైన వైద్యం

**చిలకలూరిపేట,ఆగస్టు8,ప్రభాతవార్త:** ప్రాధమిక వైద్యవిభాగంలో పెను మార్పులు చేయటం జరిగిందని, జగనన్న పాలనలో ప్రజలందరికి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని తెలిపారు. సోమవారం సచివాలయంలో ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లు, యుహెచ్‌సిలు, పిహెచ్‌సిల నిర్మాణానికి రూ2,532 కోట్లు కేటాయించటం జరిగిందన్నారు. ఈ సంవత్సరం చివరకు అందుబాటులోకి నూతన భవనాలు వస్తాయన్నారు. ఫ్యామిలి డాక్టర్ విధానాన్ని అమలులోకి తీసుకువస్తున్నామని, దేశ చరిత్రలో వైద్య ఆరోగ్యశాఖలో ఇది సరికొత్త విప్లవం అని ఆమె తెలిపార. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న అన్ని హెల్త్ క్లీనిక్‌లు, అర్బన్ హెల్త్ సెంటర్లు, పిహెచ్‌సిలు వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఫ్యామిలి డాక్టర్ వైద్యవిధానానికి వైయస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లు, యుహెచ్‌సిలు, పిహెచ్‌సీలు కీలకమని ఈ సందర్బంగా ఆమె వివరించారు. రాష్ట్రంలోని పేద ప్రజలందరికి ఆధునిక వైద్యాన్ని ఉచితంగా అందించే దిశగా కృషిచేస్తున్నామని తెలిపారు. గ్రామ గ్రామాన వైయస్ఆర్ విలేజ్ క్లినిక్‌లు నిర్మిస్తున్నామని, రూ 1500 కోట్లతో 1032 విలేజి క్లినిక్‌ల నిర్మాణం, 184 యుహెచ్‌సిలు ఆధునీకరణ, 344 కొత్త యుహెచ్‌సిలు నిర్మాణం కోసం ప్రభుత్వం రూ665 కోట్లు కేటాయించిందని తెలిపారు. ఈ పనులు దాదాపు పూర్తి కావచ్చాయని వివరించారు. 976 పిహెచ్‌సిలను ఆధునీకరణ చేస్తున్నామని, 150 కొత్త పిహెచ్‌సిల నిర్మాణం కోసం రూ 367 కోట్లు వెచ్చిస్తున్నామని వివరించారు. నిర్మాణంలో ఉన్న భవనాలన్ని ఈ ఎడాది చివరికల్లా పూర్తికావాలని మంత్రి ఆదేశాలు జారీచేశారు. పనుల పురోగతిపై ఇకనుంచి ప్రతినెల తానే స్వయంగా సమీక్ష నిర్వహిస్తానని సమావేశంలో తెలిపారు. అన్ని భవనాల నిర్మాణం, రూపు ఎకరీతిలో ఉండాలని కోరారు. ఆయా భవనాల నిర్మాణం కోసం బిల్లుల చెల్లింపులో ఎలాంటి ఇబ్బందులు లేవని చెప్పారు. ఒకవేళ ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా అధికారులంతా పనిచేయాలని చెప్పారు. సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖా ప్రధాన కార్యదర్శి యంటి కృష్ణబాబు, వైద్య ఆరోగ్యశాఖా, పంచాయితిరాజ్, ఆర్అండ్‌బి, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని

# ఎల్ఆర్ఎం క్లబ్‌ను బ్రాహ్మణ సంఘాలకు అప్పగించాలి

## -బ్రాహ్మణ పరిషత్ సభ్యుల డిమాండ్

**తెనాలి, ఆగస్టు 8, ప్రభాతవార్తః** లాలాలజపతిరాయ్ మెమోరియల్ క్లబ్‌గా స్థానిక నాజర్‌పేటలో ఉన్నటువంటి స్థలాన్ని కొందరు అక్రమించుకుని బార్ అండ్ రెస్టారెంట్, కల్యాణ మండపం ఏర్పాటు చేశారని బ్రాహ్మణ సంఘానికి చెందిన స్థలాన్ని ఆక్రమణదారుల నుండి విడిపించి బ్రాహ్మణ పరిషత్‌కు అప్పగించాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌కు పరిషత్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక ఆర్‌డిఓ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నిధి మీనా, గంగానమ్మపేటలోని వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌కు వినతి పత్రం అందించి అన్యాక్రాంతమైన స్థలాన్ని తిరిగి బ్రాహ్మణ సంఘానికి అప్పగించాలని కోరారు. కార్యక్రమంలో గాలి అరవింద, పి పురషోత్తమశర్మ, ఎన్ఆర్‌కె శర్మ, పలువురు బ్రాహ్మణ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బ్రాహ్మణ పరిషత్ సభ్యులు

# ఎస్‌సి వర్గీకరణకు చట్ట బద్దత కల్పించాలి

**తెనాలి, ఆగస్టు 8, ప్రభాతవార్తః** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్ట బద్దత కల్పించాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు చిలకా కిరణ్ మాదిగ డిమాండ్ చేశారు. స్థానిక కొత్తపేటలోని తహశీల్థార్ కార్యాలయం ఎదుట ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ఏర్పాటుచేసి చట్టబద్దత కల్పించాలని మాదిగలపట్ల బిజెపికి ఉన్న చిత్తశుద్దిని చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంఆర్‌పిఎస్ నేతలు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి ఏకైక రాజధాని అమరావతి

**తెనాలి, ఆగస్టు 8, ప్రభాతవార్తః** రాష్ట్రానికి ఏకైక రాజధానిగా అమరావతి కొనసాగుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు పాటిబండ్ల రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం తెనాలిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాజధాని పాదయాత్ర కార్యక్రమం దిగ్విజయమైనట్లు వెల్లడించారు. రాజధాని అమరావతి కోసం భూములిచ్చిన రైతుల



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు పాటిబండ్ల రామకృష్ణ

త్యాగాలను విస్మరించి వైసిపి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను ఎండగట్టారు. బిజెపి నేతలు చేపట్టిన పాదయాత్రలో రైతులు, రాజధాని ప్రాంత ప్రజలు తమ గోడు వెళ్ళబోసుకున్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా రాజధాని అమరావతి విషయంలో వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. త్వరలో తెనాలి ప్రాంతంలో బిజెపి ఆధ్వర్యంలో పాదయాత్ర చేపడతామని తెలియజేశారు. సమావేశంలో మంచాల రత్నరాజు, షేక్ బాషా, దొడ్డా జార్జ్, తదితరులున్నారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

**తెనాలి, ఆగస్టు 8, ప్రభాతవార్తః** రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతిచెందిన సంఘటన తెనాలి-నందివెలుగు ప్రధాన రహదారిపై చోటు చేసుకుంది. తాలూకా పోలీస్‌ల కథనం ప్రకారం హాఫ్‌పేట గ్రామానికి చెందిన బెజ్జం సుగుణమ్మ(70) నందివెలుగు వద్ద రోడ్డు దాటుతుండగా విజయవాడ వెళ్ళే ఆర్‌టిసి బస్సు ఢీ కొని ప్రమాదంలో మృతిచెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు వెల్లడించారు.

# ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలి

**రేపల్లె, ఆగస్టు 8, ప్రభాతవార్తః** ఎస్‌సి వర్గీకరణకు చట్ట బద్దత కల్పించాలని ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు రేపల్లె డివిజన్ ఎంఆర్‌పిఎస్ మహాజన్ సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్థార్ కార్యాలయం ఎదట రిలే నిరాహారదీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ దీక్షలు 5 రోజులు జరుగుతాయని రేపల్లె డివిజన్ ఎంఆర్‌పిఎస్‌నాయకులు బేతపూడి వెంకటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ దీక్షలో ఎన్ కిషోర్ మాదిగ, జి వంశీ, జి సతీష్, ఎన్ నరేష్, నన్నెపాముల నాగేశ్వరరావు, కె కళాకర్, రేపల్లె డివిజన్ నాయకులు కూచిపూడి రవీంద్ర, బేతపూడి భాస్కరావు, పి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**కొల్లిపర,అగస్టు 8 ప్రభాతవార్త:** ప్రప ంచ శాంతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రధానోపాధ్యాయుడు రాయపాటి శివనాగేశ్వరరావు అన్నారు.సోమవారం మండల పరిధిలోని అత్తోటలో ఏపి విజ్ఞాన శాస్త్ర సాంకేతిక సంస్థ వారి ఆద్వర్యంలో హిరోషిమా నాగసాకి డే సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్ధులు,ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు,ఈ సందర్భంగా శివనాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో జపాన్ దేశానికి చెందిన హిరోషిమా నాగసాకి పట్టణాలపై అణుదాడి అనంతరం జరిగిన మారణహోమం మానవాలి వినాశనానికి ఆనవాలుగా మిగిలిందన్నారు.అనంతరం విద్యార్ధులకు వ్యాచరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు బసవలింగప్రసాద్,దేవదాసు,లక్ష్మి,శారద,యేసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# వీరబాబు కుటుంబానికి రూ10వేల ఆర్ధిక సహాయం

**చిలకలూరిపేటటౌన్,ఆగస్టు8,ప్రభాతవార్త:** పట్టణంలో ప్లంబింగ్ పనులు చేసే దాసరి వీరబాబు ఇటీవల మృతిచెందాడు. కాగా ఆ కుటుంబ సభ్యులు ఆర్ధికంగా ఇబ్బంది పడుతున్న పరిస్దితులు గమనించిన గంగా భవాని ప్లంబర్స్ యూనియన్ నాయకులు వీరబాబు కుటుంబానికి రూ10వేలు, అనారోగ్యంతో బాధపడుచున్న మరోక కార్మికుడు పిచ్చయ్యకు మరో రూ 10వేలు యూనియన్ నాయకులు అందచేశారు.కార్యక్రమంలో యూనియన్ నాయకులు పిచ్చయ్య, బసవయ్య పాల్గొన్నారు.




# సలాంను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేట,ఆగస్టు8,ప్రభాతవార్త:** మండలంలోని బొప్పూడి గ్రామానికి చెందిన వైయస్‌ఆర్‌సిపి సీనియర్ కార్యకర్త నక్కల సలాం అనారోగ్యంతో భాదపడుచున్నాడు. కాగా సోమవారం మాజీ శాసనసభ్యుడు, కృష్ణ, యన్‌టీఆర్ జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ వారి నివాసానికి వెళ్లి సలాంను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# భారతీనగర్ సొసైటీ కమిటీ ప్రమాణస్వీకారం

**పొన్నూరు, ఆగస్టు 8,ప్రభాతవార్త:** మండల పరిధిలోని భారతీనగర్ సొసైటీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం సోమవారం అత్యంత ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, మునిపల్లె సొసైటీ ఛైర్మన్ కోట



భారతీనగర్ సొసైటీ ఛైర్మన్, డైరెక్టర్లకు నియామకపత్రాలు అందజేస్తున్న దాసరి నారాయణరావు, కోట శ్రీనివాసరావు తదితరులు

శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కమిటి సభ్యులు సొసైటీ అభివృద్ధికి కృషి చేయడంతోపాటు రైతుల ప్రయోజనాలను నెరవేర్చే విధంగా కృషి చేయాలని కోరారు. సొసైటీ ఛైర్మన్‌గా గుర్రంకొండ సురేష్, పర్సన్లుగా గండికోట వెంకట రమణ, తలతోటి కామయ్యలను సొసైటీ డిప్యూటీ రిజిస్ట్రార్ నియమించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు నూతన కమిటి సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకుడు కొల్లేరు శ్రీనివాసరావు, గ్రామ సర్పంచి తిరుపతయ్య, ఇన్‌చార్జి సిఈఓ సావిత్రి, గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాముకాటుకు ఒకరు మృతి

**రేపల్లె, ఆగస్టు 8, ప్రభాతవార్తః** పాముకాటుకు గురై ఒకరు మృతిచెందిన సంఘటన మండలంలోని పోటుమెరకలో చోటు చేసుకుంది. చోడాయపాలెం ఎస్ఐ శివప్రసాద్ కథనం ప్రకారం రేపల్లె పున్నారావు పాముకాటుకు గురై మరణించాడని భార్య రేపల్లె సత్యవతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమత్తం రేపల్లె ప్రభుత్వవైద్యశాలకు తరలించామన్నారు. పోసు ్టమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగిస్తామన్నారు. పున్నారావు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.



మృతుడు రేపల్లె పున్నారావు

# బంగాళాఖాతంలో అల్పపీడనం

**నిజాంపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్తః** బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని మత్స్యశాఖ ఎఫ్‌డిఓ కౌసర్ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ అల్పపీడనం వాయుగుండగంగా మారే అవకాశం ఉందని, తీరం వెంట 40-60 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని తెలియజేశారు. ఈనెల 10వ తేదీ వరకు మత్స్యకారులెవరూ సముద్రంలోకి వేటకు వెళ్ళరాదని ఆమె కోరారు. బోట్లను సురక్షితమైన ప్రదేశాలలో భద్రపరుచుకోవాలని ఆమె తెలిపారు.

# 12న మండల స్థాయి క్విజ్ పోటీలు

**నిజాంపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్తః** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌ను పురస్కరించుకుని ఈనెల 12న మండల స్థాయి క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నామని ఎస్‌టియు నాయకుడు నిజాంపట్నం వెంకట సుబ్బారావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నిజాంపట్నం జడ్‌పి ఉన్నతపాఠశాలలో ఉదయం 10 గంటలకు పోటీలు ప్రారంభం అవుతాయన్నారు. నిజాంపట్నం జడ్‌పి ఉన్నతపాఠశాల, ఎస్‌టియు ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. మండలంలోని అన్ని మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, గురుకుల పాఠశాలల బాలబాలికలకు క్విజ్ పోటీలు నిర్వహించబడతాయన్నారు. జూనియర్ విభాగంగా 3,4,5 తరగతులవారికి, సీనియర్ విభాగంగా 6-10 విద్యార్థులకు పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 11వ తేదీ మద్యాహ్నం 1 గంట లోపు పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. వివరాలకు బి ప్రసాద్ సెల్ నెం.9440469114, టి రామకృష్ణ సెల్ నెం.9948094202, టి జోసెఫ్ 8985653471, రేవు వెంకటేశ్వరరావు సెల్ నెం.9849846083లను సంప్రదించాలన్నారు.

విజయవాడ వార్త



# స్పందనలో 35 అర్జీల స్వీకరణ

విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 8,ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రతి సోమవారం కార్పొరేషన్ కంట్రోల్ రూంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో నగర మేయర్ భాగ్యలక్ష్మి ,మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లు ప్రజల నుండి 35 అర్జీలను




స్వీకరించారు. అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పునరావృతం కారుండా వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సోమవారం జరిగిన స్పందనలో అదనపు కమీషనర్(జనరల్)విభాగానికి సంబంధించి-5,అక్కౌంట్స్-2,పట్టణ ప్రణాళిక-7, ఇంజనీరింగ్-8,పబ్లిక్ హెల్త్ విభాగం-7,ఎస్టేట్ విభాగం-1,యుసిడి-3,రెవిన్యూ-2 అర్జీలను స్వీకరించారు.సర్కిల్-3లో ఇంజనీరింగ్-1 ఫిర్యాదును జోనల్ కమీషనర్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్‌జిఇసిలో అమృత మహోత్సవ్ వేడుకలు



గుడ్లవల్లేరు, ఆగస్టు 8 ప్రభాతవార్త: స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా సంవత్సరం కాలం పాటు నిర్వహిస్తున్న ఆజాదికా అమృత మహోత్సవ్ వేడుకలను జెఎన్‌టియుకె, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థులలో స్వాతంత్ర్య పోరాట పటిమను పెంపొందించేందుకు అత్యంత వైభవంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా|| జివిఎస్ఎన్ఆర్‌వి.ప్రసాద్ సోమవారం తెలియజేశారు. తొలుత స్వాతంత్రోద్యమంలో అసువులు బాసిన ఎందరో త్యాగధనులకు నివాళులర్పించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సలహాదారు పి.రవీంద్రబాబు, ఎన్ఎస్ఎస్ విభాగాలు, డా|| ఎస్.సురేష్, ఎస్.శివరామ్, ప్రొఫెసర్ డా|| భాస్కరరావు, డా|| వి.నవీన్‌కుమార్, డా|| పిఎస్‌వి.శ్రీనుబాబు, డా|| టి.గోవిందరావు, పి.రజని, డా|| పి.హరిత, టి.బాబూరావు, డా|| ఎస్‌కె.బాజీవలి, డికె.పవన్‌కుమార్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలంకారీ, చేనేత రంగానికి ప్రపంచ గుర్తింపుతీసుకొస్తాం



మచిలీపట్నం టౌన్, ఆగస్టు 8, ప్రభాతవార్త : చేనేత మరియు కలంకారి రంగానికి పుట్టినిల్లు అయిన మచిలీపట్నం తన పూర్వ వైభవాన్ని కోల్పోయిందని, తాము మరలా మచిలీపట్టణానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెస్తామని సమాన కాలేజ్ ఆఫ్ డిజైన్ స్టడీస్ ఛైర్‌పర్సన్ సమాన పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ అల్తాఫ్ హుస్సేన్, సమాన కాలేజ్ ఆఫ్ డిజైన్ స్టడీస్ ఛైర్మన్ సమాన మరియు ప్రపంచ ఫేమస్ ఫ్యాషన్ బ్రాండ్ డిజైనర్ అనూజ్‌శర్మ కలిసి ఈ నెల 7 మరియు 8 తేదీల్లో సమాన కాలేజ్ ఆఫ్ డిజైన్ స్టడీస్‌లో డిజైన్ మరియు సస్టైనబిలిటీపై రెండురోజుల వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ నేపథ్యంలో అనూజ్‌శర్మ ద్వారా వర్క్‌షాప్ అన్‌కట్ ఫ్యాబ్రిక్ మరియు గార్మెంట్ మేకింగ్, సాంప్రదాయేతర వస్తువులు, సాధనలతో అభివృద్ధి, తదితర విషయాల గురించి వివరిస్తూ.. విద్యార్థులు వివిధ అంశాల్లో నైపుణ్యం పెంపొందించుకోవడానికి ఈ వర్క్‌షాప్ ఒక వేదికగా ఉపయోగపడుతుందని వెల్లడించారు సమాన. సాంప్రదాయ కలంకారి, చేనేత వస్త్రాలకు సంబంధించి మార్కెటింగ్ పెరగడానికి ఫ్యాషన్ డిజైనింగ్ ద్వారా మరింత అభివృద్ధి చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో మచిలీపట్నంలో తయారవుతున్న కలంకారీ, చేనేత వస్త్రాలకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు వచ్చేలా ఒక పెద్ద ఎక్స్పో కార్యక్రమాన్ని త్వరలోనే చేపడుతున్నట్లు ఆమె తెలియచేశారు.

# యువకుడి ప్రాణాలు కాపాడిన మెరైన్, తాలూకా పోలీసులు

మచిలీపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త : బందరు తాలూకా పోలీస్‌స్టేషన్ పరిధిలోని మంగినిపూడి బీచ్ ప్రాంతంలో సోమవారం సుమారు 25 సంవత్సరాల వయస్సు కలిగిన ఒక యువకుడు ఆత్మహత్య చేసుకోవడానికి మంగినిపూడి గ్రామ శివారు నుండి సముద్రంలోకి కలిసే కాలువలోకి దూకాడు. అతడు



సముద్రంలోకి సుమారు 200 మీటర్లు కొట్టుకుపోతూ ప్రాణభయంతో కేకలు వేయగా.. ఆ కేకలను గమనించిన మెరైన్ ఎఎస్సై పి.మురళీకృష్ణ సదరు విషయాన్ని మెరైన సిఐ సతీష్‌కుమార్‌కు తెలుపగా ఆయన ఆదేశాల మేరకు హోమ్‌గార్డ్ స్వామి, బోట్ క్రూ నరేష్‌కుమార్‌లు లైఫ్ జాకెట్ల సహాయంతో సముద్రంలోకి ఈదుతూ వెళ్లి లైఫ్‌బోయను అతనికి అందించి యువకుడి ప్రాణాలు కాపాడారు. ప్రధమచికిత్స అనంతరం మెరైన్ ఎస్సై చంద్రబోస్ అతనిని విచారించగా.. తన పేరు కొత్తమసు అఖిల్ అని, తమది విజయవాడలోని వన్‌టౌన్ ప్రాంతమని, తాను తన మేనమామ సురేష్‌తో పాటు వన్‌టౌన్‌లోని భాస్కర్ మెడికల్ షాపు నందు పనిచేస్తున్నాడని, తమకున్న చిన్న చిన్న ఆర్థిక సమస్యల కారణంగా ఇంట్లో వారితో గొడవపడి మనస్తాపం చెంది చనిపోవాలని నిర్ణయించుకున్నట్లు వివరించాడు. కాగా అతడిని మెరుగైన చికిత్స నిమిత్తం మచిలీపట్నంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. ఒక యువకుడి ప్రాణాలను కాపాడినందుకు గానూ మెరైన్, తాలూకా పోలీసులను, క్రూ సిబ్బందిని ఉన్నతాధికారులు మరియు బీచ్‌కు వచ్చిన సందర్శకులు అభినందించారు.

# అన్నక్యాంటీన్‌కు వంటనూనె వితరణ



జగ్గయ్యపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త : పట్టణంలోని సీతారామపురంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నిర్వహణకు 1వ వార్డుకు చెందిన సూరపునేని సుబ్బారావు సోమవారం 25 కిలోల వంటనూనెను వితరణగా అందజేశారు. సుబ్బారావు తన తండ్రి దివంగత శివరామకృష్ణ ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని సేవా కార్యక్రమంలో భాగస్వామి అవుతూ ఆయన పవిత్రాత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ క్షుద్బాధతో ఇబ్బందులు పడుతున్న వారిని అక్కున చేర్చుకుంటున్న అన్నక్యాంటీన్‌కు వితరణ అందించి సంతృప్తి వ్యక్తంచేశారు. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సుబ్బారావును అభి నందించి కృతజ్ఞతలు తెలిపారు. అనం తరం 33వ రోజు అన్నక్యాంటీన్‌లో భోజనాల పంపిణీని రాజగోపాల్ ప్రారంభించారు. నాయకులు శ్రీరాం చినబాబు, నెట్టెం శివరామ్, నూకల కుమార రాజ, యలమంచిలి రాఘవ, మైనేని రాధాకృష్ణ, గింజుపల్లి రమేష్, కళ్యాణం కృష్ణారావు, షేక్ సత్తార్, బొందిలి బాలాజీసింగ్, కేళీ నాగేశ్వరరావు, సామినేని మనోహర్, పేరం సైదేశ్వరరావు, వెంకన్న, అట్లూరి వెంకటేశ్వరరావు, కొర్రకూటి సైదులు, పోలవరపు కృష్ణప్రసాదు, షేక్ అక్బర్ పాల్గొన్నారు.

# ఘనంగా ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం



ఎ కొండూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త :ఎంఆర్‌పిఎస్ అధినాయకుడు మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు ఆగస్టు 7న ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవ వేడుకలు ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం కంభంపాడు గ్రామంలో ఎంఆర్‌పిఎస్ యువనాయకులు శీలం సుధీర్‌కుమార్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వందలాది మందితో నిరసన దీక్షా శిబిరం వద్దకు చేరుకొని పిల్లలతో కేక్ కటింగ్ జరిపారు. జైభీమ్, జై మందకృష్ణమాదిగ అంటూ నినాదాలతో పట్టణంలో హోరెత్తించారు.

# గాంధీ హిల్ ప్లానిటోరియంలో పెయింటింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 8,ప్రభాతవార్త: గాంధీ హిల్‌లో ఉన్న ప్లానిటోరియంలో జరుగుతున్న పెయింటింగ్ పనులు త్వరగా పూర్తి చేసి ఫొటో ప్రదర్శన్‌కు తగిన ఏర్పాట్లు సిద్ధం చేయాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. అజాదీ కా అమృత్ మహోత్సవాలలో భాగంగా గురువారం నిర్వహించనున్న హెరిటేజ్ వాక్ నిర్వహనకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లకు సంబంధించి ఆయన అధికారులతో కలిసి గాంధీ హిల్‌ను సోమవారం పర్యటించారు. గాంధీ హిల్ కాంపౌండ్ వాల్,కొండపైకి వెళ్ళే దారిలో ఉన్న వాల్ గ్యాప్‌లకు తగిన మరమ్మత్తులు నిర్వహించడంతో పాటు ఇంపుగా

**మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

పెరిగిన చెట్ల గుబురు తొలగించి పరిసరాలన్నీ పరిశుభ్రంగా తీర్చిదిద్దాలన్నారు. గాంధీజీ స్థూపం వద్దకు వెళ్ళే మెట్ల మార్గానికి అవసరమైన ప్యాచ్ వర్క్ పనులు నిర్వహించి పెయింటింగ్ వేయాలని, మెట్ల మార్గానికి ఇరువైపులా చెట్ల కొమ్మలను ట్రిమ్మింగ్ నిర్వహించాలని సూచించారు. కొండపైన ఉన్న గాంధీజీ స్థూపం వద్ద జెండా పోల్ ఏర్పాటు చేయాలని,అక్కడ గల ప్రారంభ శిలాఫలకాలకు పెయింటింగ్ నిర్వహించాలని సూచించారు. అజాదీ కా అమృత్ మహోత్సవాలలో పాల్గొనే విద్యార్థులకవసరమైన అన్ని



మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, కొండ ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉన్న టాయిలెట్స్ కవసరమైన మరమ్మత్తులు నిర్వహించి పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ అవుట్ డోర్ స్టేడియం నందు రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించి నగరపాలక సంస్థ ద్వారా చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలిచ్చారు. ఈ పర్యటనలో అదనపు కమీషనర్(ప్రాజెక్ట్స్) కెవి సత్యవతి, చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకరరావు,ఎస్ఇ పివికె భాస్కర్,డిప్యూటీ సిటీ ప్లానర్ జుబిన్ శిరన్‌రాయ్,చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ బాబు శ్రీనివాసన్,ఎఇలు ఏఎస్ఎన్ ప్రసాద్,వి.శ్రీనివాస్,హెల్త్ ఆఫీసరుల సురేష్,రామకోటేశ్వరరావు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేడు కర్బలా షహీద్ ..మొహరం

ఎ కొండూరు, ఆగష్టు 8, ప్రభాతవార్త : ఎ కొండూరు మండలంలో ముస్లీం సోదరులు మొహరం పర్వదినాన్ని మంగళవారం భక్తి శ్రద్ధతలతో ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ఇరాక్‌లోని కర్బలాలో దుష్టుడైన యజీద్‌తో జగత్ ప్రవక్త హజరత్ ముహమ్మద్ ముస్తఫా సల్లాల్లాహ) అలైహివ సల్లం వారి మనుమలు, వారి పరివార్ సత్యం కోసం, న్యాయం కోసం, ధర్మం కోసం, విలువల కోసం, హక్కుల కోసం, ఇస్లామియా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం హజరత్ ఇమామె హుస్సేన్ (ర.జి) అమరులైన షహీద్ పొందిన చారిత్రక రోజు మంగళవారం (యౌమె ఆషురా) మొహరం పదవ తేదీ అమరవీరుల సంస్మరణ సందర్భంగా మత గురువుల ఆధ్వర్యంలో వారి జీవిత చరిత్రను వివరిస్తూ ఖురాన్ పఠిస్తూ అనంతరం షర్బత్ (పానకం) ప్రసాద వితరణ గావిస్తారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిన ప్రస్తుత తరుణంలో దాన్ని కాపాడుకోడానికి ప్రతి ఒక్కరూ నడుము బిగించడం ద్వారా అమరవీరులైన హజరత్ ఇమామె హుస్సేన్ వారి కర్బలా సంఘటన మనకిస్తున్న ఇస్లామియా ప్రజాస్వామ్య పరిరక్షణ సందేశం.

# ఆయకట్టుకు నీరు విడుదల



చాట్రాయి,ఆగస్టు8,ప్రభాతవార్త: తమ్మిలేరుకు నీరు పుష్కలంగా రావటంతో గోనెలవాగు నుండి తూము తీసి నీటిని పోలవం మాజీ సర్పంచ్ ,పోలవరం సహకార సంఘ అధ్యక్షులు చెలికాని సత్యధర్మారావు(బాబ్జి) ఆదివారం విడుదల చేశారు. తమ్మిలేరుకు అనుసంధానమైన గోనెల వాగు ద్వారా కృష్ణాజిల్లాలోని మంకొల్లు, పోలవరం, మర్లపాలెం ఆయకట్టుకు నీరు అందుతుంది.ఈ సందర్భంగా చెలికాని మాట్లాడుతూ వరద ప్రవాహంలా వస్తుండటంతో మంకొల్లు, పోలవరం, మర్లపాలెం గ్రామాలలోని చెర్వులకు నీరు విడుదల చేసినట్లు ఆయన వివరించారు. అధికారులు ఆదేశాల మేరకు నీటిని విడుదల చేయటం జరిగిందని తమ్మిలేరుకు పుష్కలంగా నీరు రావటం శుభపరిణామమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోలవరం,మంకొల్లు రైతులు పాల్గొన్నారు.



# బ్లడ్ డోనర్స్ స్ఫూర్తితో మూడోసారి రక్తదానం

జగ్గయ్యపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త :జగ్గయ్యపేట మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన వరలక్ష్మి అనే మహిళ కడుపునొప్పితో బాధపడుతూ సోమవారం వైద్యశాలకు వెళ్ళగా వెంటనే శస్త్రచికిత్స చెయ్యాల్సిన అవసరం ఏర్పడింది. ఓ పాజిటివ్ రక్తం అత్యవసరం కాగా జగ్గయ్యపేట బ్లడ్ డోనర్స్ ద్వారా అదే గ్రామానికి చెందిన వాసి బుల్లిబాబు కోదాడ ల్యాబ్‌కు వెళ్ళి రక్తదానంచేసి తనలోని మానవీయతను ప్రదర్శించారు. ఇప్పటికి మూడు సార్లు బులిబాబు ఆపదలోవున్న వారికి రక్తదానంచేసి ఆదుకున్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని ఒక ప్రైవేటు వైద్యశాలలో మహిళకు శస్త్రచికిత్స చేయనుండగా 20 కిలోమీటర్ల దూరంలోని తెలంగాణా రాష్ట్ర పరిధిలోగల కోదాడ బ్లడ్ బ్యాంకుకు వెళ్ళి రక్తం సేకరించి వినియోగించటం విశేషం. కాగా ఆపదలోవున్న మహిళను ఆదుకునేందుకు రక్తదాతల కోసం యర్రంశెట్టి ఆంజనేయులు, కావేటి శ్రీనివాస్, గోలి రాఘవ, ఇనుపనుర్తి లవకుమార్, మోటమర్రి లక్ష్మి, సిహెచ్ వెంకటేశ్వరరావు, వి వెంకటబాబు కృషిచేశారు.

# నిస్సహాయస్థితిలోని కుటుంబానికి ఆవాసం

## -సొంత ఖర్చుతో మానవీయతను ప్రదర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్

జగ్గయ్యపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త :జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలోని పెనుగంచిప్రోలు మండలం, నవాబుపేట గ్రామంలో కడు దయనీయ స్థితిలోవున్న నిరుపేద కుటుంబాన్ని గమనించిన తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మనసు ద్రవించింది. సొంత ఖర్చుతో ఆకుటుంబానికి ఆవాసం కల్పించేందుకు రాజగోపాల్ ఆత్మీయ హస్తం అందించారు. నవాబుపేట గ్రామంలో ఇటీవల తెలుగుదేశం పార్టీ బాదుడే బాదుడు కార్యక్రమంలో పాలొ ్గన్న రాజగోపాల్ గ్రామంలో పర్యటిస్తుండగా మూగ యువకుడు గుంజ శ్రీను తమ ఇంటి వద్దకు రావాలంటూ ఆయన్ను సైగలతో వేడుకున్నాడు. దీంతో రాజగోపాల్ అక్కడికి వెళ్ళి ఆ పేద కుటుంబ దీనావస్థను గమనించి



చలించిపోయారు. గుంజ శ్రీను తండ్రి అనంత రాములు పక్షవాతంతో మంచంపైనే హృదయవిదారక పరిస్థితిలో కన్పించాడు. ఇక శ్రీను తల్లి వృద్ధురాలు రాఘవమ్మ తన రెక్కల కష్టంతో కుటుంబాన్ని పోషిస్తోంది. వారు ఉంటున్న ఇల్లు పూర్తిగా కూలిపోయి ఒక గోడ మాత్రమే మిగిలివుండగా దానికే పట్టాలు చుట్టుకుని జీవనం వెల్లదీస్తున్న పరిస్థితి ఆ కుటుంబ స్థితిని తేటతెల్లంచేస్తోంది. వర్షం కురిస్తే ఆ రోజు వీరికి నిద్ర ఉండదు. తక్షణమే వీరిని ఆదుకోవాలన్న సంకల్పం కలుగటంతో ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అందుకు అవసరమయ్యే ఇసుక, సిమెంట్, ఇనుముతోపాటు రూ.25,000ల నగదును గ్రామ పెద్దల ద్వారా వారికి అందజేశారు. కార్యక్రమంలో గ్రామనాయకులు గింజుపల్లి వెంకటేశ్వరరావు, చింతా వెంకటేశ్వరరావు (బుల్లి), జామా ఆనందరావు, ముత్తవరపు వెంకటేశ్వరరావు, నంబూరి వెంకటేశ్వరరావు, గింజుపల్లి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి బాలసౌరి చొరవతో పాఠశాల పనులు ప్రారంభం



గుడివాడ, ఆగస్టు 8 ప్రభాతవార్త: ఎంపి బాలశౌరి కృషితో సిఎస్ఆర్ విధులతో గుడివాడ పట్టణం కాకార్ల వీధిలోని ఏకేటిపి బాలికల ఉన్నత పాఠశాలలో నిర్మిత మవుతున్న నూతన భవన నిర్మాణ పనులు పట్టణ వైఎస్సార్‌సిపి పార్టీ అధ్యక్షుడు గొర్ల శ్రీను సోమవారం పరిశీలించారు. భవన నిర్మాణ పనుల పురోగతి మరియు నాడు నేడు నిధుల ద్వారా అభివృద్ధి చేయనున్న అభివృద్ధి పనుల వివరాలను మునిసిపల్ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కార్పోరేట్ స్కూళ్ళకు ధీటుగా అభివృద్ధి చేయడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైసిపి ప్రభుత్వం నూటికి నూరుశాతం విజయం సాధించిందన్నారు. 50లక్షలతో ఏకేటిపి పాఠశాలలో నూతన భవనం నిర్మించడమే కాకుండా, నాడు నేడు ఫేస్ టులో ఇదే పాఠశాలకు కోటిన్నర నిధులు మంజూరయ్యాయన్నారు. పాఠశాల రూపురేఖలు మార్చడమే కాకుండా విద్యార్థులకు డిజిటల్ తరగతి గదులు, సైన్స్ లేబరేటరీ, డిజిటల్ లైబ్రరీ తదితర ఆధునిక వసతులను అందుబాటులోకి తీసుకురావడం గొప ్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అల్లం రామ్మోహనరావు, మునిసిపల్ డిఇ కరుణాకర్, ఏఇ రవికుమార్, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ కార్యాలయంలో అందుబాటులో జాతీయజెండాలు

గుడివాడ, ఆగస్టు 8 ప్రభాత వార్త: స్వాతంత్ర్య 75ఏళ్ళ వజ్రోత్సవ దినోత్సవ వేడుకల్లో భాగంగా గుడివాడ పోస్టల్ కార్యా లయంలో జాతీయ జెండాలను అందు బాటులో ఉంచినట్లు పోస్టల్ సూపరింటెండెంట్ హరి ప్రసాద్ తెలిపారు. స్థానిక సబ్ డివిజన్ పోస్టల్ కార్యాలయంలో ప్రజానీకానికి అందుబాటులో ఉంచిన జాతీయ జెండాలను అధికారులతో కలిసి సూపరింటెండెంట్ హరిప్రసాద్



సోమవారం విలేకరులకు చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా వేడుకల్లో భాగంగా ప్రజానీకానికి జాతీయ జెండాలను అందుబాటులో ఉంచామన్నారు. కేవలం రూ.25ల నామమాత్రపు ధరను చెల్లిస్తే జాతీయ జెండాను అందజేస్తామన్నారు. గుడివాడ పోస్టల్ డివిజన్ పరిధిలోని నూజివీడు, కైకలూరు తదితర ప్రాంతాల్లోని పోస్టల్ కార్యాలయాల్లో సెలవు దినాల్లో సైతం అందుబాటులో ఉంచిన జెండాలను ప్రజలు తమ ఇళ్ళపై ఎగరవేస్తూ ఆజాది కా అమృత్ మహోత్సవాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ డి.శ్రీనివాసరావు, పోస్టల్ ఇన్స్‌పెక్టర్ దేవానంద్, లక్ష్మి, డెవలప్‌మెంట్ అధికారి కరుణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తపాలా బీమా పథకం ఏజెంట్ల ఎంపికకు ఇంటర్వ్యూలు

గుడివాడ, ఆగస్టు 8 ప్రభాతవార్త: స్థానిక గుడివాడ సబ్ డివిజన్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో ఈ నెల 18వ తేదీన తపాలా భీమా పథకం ఏజెంట్ల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని పోస్టల్ సూపరింటెండెంట్ హరిప్రసాద్ తెలియజేశారు. సబ్ డివిజన్ పోస్టల్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అర్హులైన అభ్యర్థులు తపాలా భీమా పథకానికి ఏజెంట్లు ఇంటర్వ్యూలో పాల్గొనాలని ఆయన సూచించారు. సబ్ డివిజన్ పరిధిలో తపాలా భీమాలు సేకరించే ఏజెంట్ల ఎంపికకు ఈనెల 18వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. పదోతరగతి ఉత్తీర్ణులై 18ఏళ్ళు దాటిన యువతీ యువకులు ఇంటర్వ్యూలో పాల్గొనవచ్చునని తెలియజేశారు. ఎంపికైన ఏజెంట్లకు భీమా పాలసీ సేకరణ ఏజెంట్ కోడ్ కేటాయిస్తామన్నారు. సేకరించే పాలసీలను బట్టి కమీషన్లు అందజేస్తామని, ఆసక్తి ఉన్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హరిప్రసాద్ కోరారు.

# ప్రజల చెంతకు ప్రజాప్రతినిధులు

## వర్షాన్ని సైతం లెక్క చేయక ముందుకుసాగిన ఆళ్లనాని

## ప్రభుత్వ పనితీరుపై ప్రజల స్పందన అడిగి తెలుసుకున్న వైనం



ఏలూరులోని ఎంఆర్‌సి కాలనీలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఆళ్ళనాని

**పభాతవార్త-ఏలూరు:** ప్రభుత్వ పాలన, ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు వివరించేందుకు ప్రజల చెంతకు ప్రజా ప్రతినిధులు పయనమయ్యారు. గత మూడేళ్లలో వైఎస్సార్సీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు లబ్ధిదారులందరికీ అందుతున్నాయా లేదా అనేవి ఆరా తీశారు. జోరువానను సైతం లెక్క చేయకుండా ఆళ్లనాని తన అనుచరగణంతో ముందుకు సాగారు. వర్షంలో తడుస్తూనే ప్రజల చెంతకు వెళ్లి వైఎస్సార్సీ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనేది అడిగి తెలుసుకున్నారు. సోమవారం ఏలూరు నగరంలోని 50వ డివిజన్‌లో మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్లనాని గడప గడపకు వైఎస్సార్సీ ప్రభుత్వ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా 50వ డివిజన్ లోని ఎంఆర్‌సి కాలనీ వద్ద నుండి ఆళ్ళనాని పాదయాత్ర ప్రారంభించి ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని దానిని లబ్ధిదారులకు చేరేలా వైసిపి శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు చేరవేయడంలో క్షేత్రస్థాయిలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ముఖ్య భూమిక పోషించాలన్నారు. నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేయడానికి సచివాలయ వ్యవస్థ ఎంతగానో దోహద పడుతుందన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఒక్క సిఎం జగన్‌మోహనరెడ్డితోనే సాధ్యపడిందన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత సిఎం వైఎస్.జగన్‌కే దక్కుతుందన్నారు.

మహిళలు అభివృద్ధికి కోట్ల రూపాయలు ద్వాక్రా రుణాలు అందజేయడంతో పాటు పేద వర్గాల అభ్యున్నతికి జగనన్న తోడు పథకాన్ని అమలు చేసి లబ్ధిదారులకు అందజేశారన్నారు. అలాగే అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో వుంచుకుని ప్రతీ ఒక్కరికీ న్యాయం జరిగేలా జగనన్న సంక్షేమ పాలన సాగుతుందన్నారు. ఇప్పటి వరకు వైసిపి అమలు చేసిన సంక్షేమ పథకాలు గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయలేదని ఆళ్లనాని చెప్పారు. ఎన్నికల సమయంలో సిఎం జగన్ చేసిన పాదయాత్రలో ప్రజలు ఏకరవు పెట్టిన అనేక సమస్యలను క్రోడీకరించి అధికారం చేపట్టిన తర్వాత జగన్ అందుకు అనుగుణంగా సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు పాలన సాగిస్తున్నారని కొనియాడారు.

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఏకైక నాయకులు సిఎం జగన్ అన్నారు. అటువంటి జగన్‌పై ప్రతిపక్షాలు లేనిపోని కుట్రలు చేస్తూ బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని వాటిని ప్రజలే తిప్పి కొట్టాలని ఆళ్లనాని పిలుపునిచ్చారు. జగన్ ప్రభుత్వంలో మహిళలకు ముఖ్య ప్రాధాన్యత ఇస్తూ వారి అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేశారన్నారు. అలాగే చట్ట సభలు, నామినేటెడ్ పోస్టుల్లో కూడా మహిళలకు సమాన ప్రాధాన్యత కల్పించిన వైసిపి ప్రభుత్వానికి ప్రజలు తోడుగా వుండాలని ఆళ్ళనాని కోరారు. ఈ సందర్భంగా ఆళ్ళనాని 50వ డివిజన్‌లో వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకోవడంతో పాటు వైఎస్సార్సీ ప్రభుత్వ పనితీరుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, ఉడా ఛైర్మన్ మధ్యాహ్నాపు ఈశ్వరి బలరాం, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్ బాబు, వైఎస్సార్సీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, వైఎస్సార్సీ నాయకులు ఎస్ఎంఆర్.పెదబాబు, ఎంఆర్‌డి.బలరాం, కార్పొరేటర్లు, వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



యోగా శిక్షకురాలు హోతా విజయలక్ష్మి రచించిన యోగా గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న గవర్నర్ హరిచందన్

## యోగాపై గ్రంథాన్ని ఆవిష్కరించిన గవర్నర్

**భువనేశ్వర్, ఆగస్టు 8:** ప్రముఖ యోగా శిక్షకురాలు బిజయ్‌లక్ష్మి హోతా రచించిన యోగా ఫర్ సూపర్ ఇమ్యూనిటీ పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆవిష్కరించారు. శరీరంలోని చెడును అంతంచేసి మానసిక ఒత్తిడిని తగ్గించి మొత్తం శరీర అవయవాలను సక్రమంగా పనిచేసేటట్లుచేసే యోగ విద్యపై పూర్తి అవగాహన కల్పించే విధంగా ఈపుస్తకంలో అన్ని అంశాలను పొందుపరిచారు. అంతేకాకుండా జీవనశైలి మార్పులు, సరైన పౌష్టికాహార విలువలు వివరాలను కూడా అందించారు. యోగా వల్ల అంటువ్యాధులు, కరోనా అనంతర శారీరక రుగ్మతలు మొత్తం నయంచేసే యోగా జీవనశైలిని యోగాఫర్ ఇమ్యూనిటీ పుస్తకంలో సమూలంగా రచయిత్రి వివరించారు. యోగాథెరపిస్టుగా నాలుగుదశాబ్దాల అనుభవం ఉన్న బిజయ్‌లక్ష్మి హోతా ఆస్తమా, అర్థరైటిస్, వెన్నునొప్పి, కేన్సర్లు వంటి వాటిపై విజయవంతంగా యోగాథెరపీతోనే నయంచేసిన అనుభవం ఉంది. అంతేకాకుండా భారత్‌లోను బయటా కూడా యోగా వర్కుషాపులు నిర్వహించారు. అనేక పుస్తకాలు వెలువరించడంతోపాటు టెలివిజన్ కార్యక్రమాలను కూడా రూపొందించారు. కుండలిని తంత్ర, యోగాలలో నృత్యరూపకాలను కూడా మలిచారు. బిజయ్‌లక్ష్మి హోతా యోగాపై పదిపుస్తకాలు రాసారు. ఒడియా వంటకాలపైనా ఒక బుక్‌రాసారు. యోగాఫర్ బిజీపీపుల్ అన్నపుస్తకానికి విశేష ఆదరణ లభించింది. ఇదే కార్యక్రమంలో ఇదే కార్యక్రమంలో గవర్నర్ హరిచందన్ బిజయ్‌లక్ష్మి దివంగత భర్త పూర్ణచంద్ర హోతా రచించిన నగ్గెట్స్ ఆఫ్ విజ్‌డమ్ అనేపుస్తకం కూడా ఆవిష్కరించారు. పూర్ణచంద్రరావు హోతా మాజీ ఐఎఎస్ అధికారి, యుపిపిఎస్‌సి మాజీ ఛైర్మన్‌గా కూడా పనిచేసారు. ప్రాథమిక హక్కులు, రాజ్యాంగపరమైన అంశాల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులు పరిశీలన, సమగ్ర విశ్లేషణ వంటివి ఉన్నాయి. ఈకార్యక్రమంలో ఉత్కళ్ వాణిజ్యమండలి ఇన్‌ఛార్జి అధ్యక్షుడు అశోక్‌కుమార్‌శర్మా, శ్రీమతి సంజుక్త శర్మాలు కూడా పాల్గొన్నారు.

## మొహరం శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్

**విజయవాడ, ఆగష్టు 8, ప్రభాతవార్త ప్రతినిధి** :ఇస్లాం మత పునరుజ్జీవానికి ప్రాణం పోసిన అమరుల త్యాగాన్ని స్మరించడమే మొహరం అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఈ నెల 9న మొహరం పండుగను పురస్కరించుకొని ట్విట్టర్ వేదికగా ఆయన స్పందిస్తూ.. "ఇస్లాం మత పునరుజ్జీవానికి ప్రాణం పోసిన అమరుల త్యాగాన్ని స్మరించడమే మొహరం. పవిత్ర యుద్ధంలో వీర మరణం పొందిన ఇమాం హుస్సేన్ త్యాగం వెలకట్టలేనిది. ఈ పవిత్రమైన సంతాప దినాలు (పీర్ల పండుగ) రాష్ట్రంలో హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు.

## కొండపై మోస్తరుగా భక్తులు

**తిరుమల,ఆగస్టు 8 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి కొండపై భక్తులు మోస్తరుగా వున్నారు. సోమవారం ఉదయానికి వైకుంఠంలో 28 కంపార్టుమెంట్లలో ఉండగా సాయంత్రానికి కాస్త తగ్గారు. సర్వదర్శనానికి సుమారుగా 7గంటలు సమయం పడుతోంది. ప్రత్యేక ప్రవేశదర్శనాలకు మూడు గంటలు సమయం పడుతుంది. సాయంత్రం వరకు 53 వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. సాయంత్రం కొద్దిసమయం బలమైన వర్షం కురిసింది.

## భారతమాల పరియోజన ద్వారా తిరుపతి జిల్లాకు రెండు రహదారులు

### తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి



**తిరుపతి,ఆగస్టు 8ప్రభాతవార్తప్రతినిధి:** భారతమాల పరియోజన కార్యక్రమం ద్వారా తిరుపతి జిల్లాకు రెండు రహదారులు మంజూరయ్యాయని తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి తెలిపారు. తిరుపతి జిల్లాలో చిల్లకూరు క్రాస్ నుంచి చింతవరం మీదుగా తూర్పుకనుపూరు వరకు 36.05 కిలో మీటర్ల మేర, 909.47కోట్ల రూపాయల అంచనాతో నాలుగులేన్ల రహదారి నిర్మాణం చేయనున్నారు.

ఈ రహదారికి సంబం ధించి బిడ్డింగ్ కార్యక్రమం పూర్తయిందని తెలిపారు. అలాగే నాయుడుపేట గ్రీన్‌పీల్డ్స్ నుంచి తూర్పు కనుపూరు వరకు 34,881కిలోమీటర్ల మేర 1398.64 నిధులు అంచనాతో రహదారి నిర్మాణానికి సంబంధించి బిడ్డింగ్ ప్రతిపాదనల్లో ఉందన్నారు. ఈ రహదారుల నిర్మాణంతో పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి ఊపందుకుంటుందన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని చెప్పారు. ఈ ప్రధాన రహదారుల అనుసంధానం చేస్తూ దగ్గరలోనే ఉన్న బీచ్‌లకు రోడ్లనిర్మాణం చేపడితే పర్యాటకంగా కూడా అభివృద్ధి చెందుతుందని ఎంపి డాక్టర్ గురుమూర్తి పేర్కొన్నారు. రహదారుల నిర్మాణం గురించి చొరవతీసుకుని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, అలాగే రహదారులను మంజూరుచేసిన కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీకి ధన్యవాదాలు తెలిపారు.

## వేంకటేశ్వరస్వామి దైవబలం ప్రభుత్వానికి ఉండాలి

### సిఎం జగన్‌కు మరింతశక్తినివ్వాలని కోరా: తిరుమలలో మంత్రి పెద్దిరెడ్డి



**తిరుమల,ఆగస్టు 8 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్‌లో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, ప్రభుత్వానికి దైవబలం, స్వామివారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించినట్లు రాష్ట్ర ఇంధన, అటవీ, భూగర్భగనుల శాఖలమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్రప్రజలు మంచి మనస్సుతో ముఖ్యమంత్రి జగన్‌ను ఆశీర్వదిస్తున్నా రని అన్నారు. అయితే రాష్ట్రంలో విపక్షాలు ప్రవర్తిస్తున్న తీరు కూడా ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో శ్రీవారి ఆశీస్సులు ప్రభుత్వానికి కావాలని ప్రార్థించినట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని తెలిపారు.

రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు అందరూ చూస్తు న్నారని, మంచి చేసేవారికి ప్రజలు ఎప్పుడూ ఆదరి స్తారని పెద్దిరెడ్డి తెలిపారు. దేవదేవుడు తిరుమ లేశుని ఆశీర్వాదం కోసం తిరుమలకు వచ్చానని తెలిపారు. కుటుంబసమేతంగా ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, తంబళ్ళపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి అందరూ కలసి సోమవారం ఉదయం తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమ యంలో వీరంతా వెంకన్నను దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకులు మండ పంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసా దాలు అందజేశారు.

## నిమ్మల శాంతియాత్రకు పోలీసులు బ్రేక్



**పాలకొల్లు (నరసాపురం) - ప్రభాతవార్త :** పాలకొల్లు పట్టణంలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు సోమవారం తలపెట్టిన శాంతియాత్రను పోలీసులు అడ్డుకున్నారు. పట్టణంలో ఆయన పలు సమస్యలపై పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఎమ్మెల్యేను పార్టీ శ్రేణులను అడ్డుకున్నారు. మార్గం మధ్యలో ఓ ఇంటి వద్ద ఆయనను నిలువరించి పాదయాత్రకు ఎటువంటి పర్మిషన్‌లేదని చట్టపరమైన సమస్యలు తలెత్తే అవకాశంవున్నందున పాదయాత్రను రద్దుచేసుకోవాలని సూచించారు. దీనిపై రామానాయుడు తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. ప్రతి ఇంటికి వెళ్లకూడదు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడకూడదని రాజ్యాంగంలో ఎక్కడాలేదని ప్రజాస్వామ్య విలువలను కాపాడడంకోసం ప్రజలను చైతన్యపరచాల్సిన అవసరం ఎంతోవుందన్నారు. ప్రజల కష్టాల్లో భాగం పంచుకోకూడదనే ప్రభుత్వానికి వ్యతిరేకంగా పర్యటించకూడదని మీరు వ్రాసి ఇవ్వగలరాని పోలీసులను ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా ప్రజలను కలవడం వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం తన విధ్యుత్కధర్మమన్నారు. పోలీసుల తీరు రోజురోజుకూ ప్రతి పక్షాలను పూర్తిగా నిలువరించేలా మారిందన్నారు. టిడ్కో గృహాల ప్రారంభోత్సవాల సభలో డిఎస్పీతో పాటు ఐదుగురు సిఐలు ఐదుగురు ఎస్సైలు వున్నారని అయినా దారుణంగా తనను కిందకు లాగివేసి తొక్కివేసారని అప్పుడు పోలీసులకు లా అండ్ ఆర్డర్ కనబడలేదాని ప్రశ్నించారు. తనను నిలువరించినా తనలక్ష్యంప్రజలను కలుసు కుని వారిని సాదకబాదకాలు తెలుసుకోవడంలో వెనకడుగు వేసేదిలేదన్నారు.

## కోట్లాది తెలుగువారికి వెంకయ్య గర్వకారణం

### వెంకయ్యనాయుడు ఉపన్యాసాలు దేశ వ్యాప్తంగా ప్రజలను ప్రభావితం చేశాయి : రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

**సచివాలయం. ఆగస్టు 8. ప్రభాతవార్త:** ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మెన్ వెంకయ్య నాయుడు కోట్లాది మంది తెలుగు ప్రజలకు గర్వకారణమని వైఎస్సార్సీపీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. రాజ్యసభ ఛైర్మెన్‌గా వెంకయ్య నాయుడు పదవీ విరమణ చేయబోతున్న సందర్భంగా రాజ్యసభలో సోమవారం జరిగిన వీడ్కోలు సమావేశంలో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ రాజ్యసభ అధ్యక్ష స్థానంలో తెలుగు వ్యక్తి కూర్చోవడం గురించి పార్లమెంట్‌లోని ఉభయ సభల్లో తెలుగు రాష్ట్రాల ఎంపీలు గర్వంగా చెప్పుకుంటారని అన్నారు. వెంకయ్య నాయుడు సొంత జిల్లా అయిన నెల్లూరుకు చెందిన వ్యక్తి కావడం తన అదృష్టమన్నారు. అనేక సభల్లో ఆయన చేసిన ఉపన్యాసాలు తెలుగు రాష్ట్రాల ప్రజలనే కాక దేశ వ్యాప్తంగా ప్రజలను ఎంతగానో ప్రభావితం చేశాయన్నారు. ఒక విద్యార్థిగా తాను కూడా ఎంతో ప్రభావితం అయ్యానన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లుగా తెలుగు, హిందీ, ఇంగ్లీష్, తమిళం వంటి అనేక భాషలలో వెంకయ్యనాయుడి పరిజ్ఞానం అపారమైనదని కొనియాడారు. రాజ్యసభను సమర్థవంతంగా నడిపించడంతో పాటు కొత్త, పాత అనే తేడా లేకుండా ప్రతి ఒక్క సభ్యుడికి మాట్లాడే అవకాశం కల్పించడం వెంకయ్యనాయుడి ప్రత్యేకత అన్నారు. ఉద్రిక్త వాతావరణంలో చర్చ జరుగుతున్నప్పటికీ ప్రాంతీయ పార్టీలకు సైతం బిల్లులపై మాట్లాడే అవకాశం కల్పించడం వెంకయ్యనాయుడి గొప్పతనానికి నిదర్శనమన్నారు. సుమారు ఆరేళ్ల క్రితం సభలో అడుగుపెట్టినప్పుడు చివరి వరుసలో కుర్చున్న తనకు మాట్లాడే అవకాశం వస్తుందో రాదోనని సంశయిస్తున్న తరుణంలో తనను గుర్తించి మాట్లాడే అవకాశం కల్పించారన్నారు. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీలకు వెంకయ్యనాయుడు అధిక ప్రాధాన్యత కల్పించారన్నారు. సమయానుకూలంగా సమీక్షలు నిర్వహించడం, విలువైన సూచనలు అందిచండం ద్వారా కమిటీలు సమర్ధవంతంగా పని చేశాయన్నారు. స్టాండింగ్ కమిటీ ఛైర్మన్లు, సభ్యుల్లో స్ఫూర్తిని నింపారన్నారు. రాజ్యసభ ప్యానల్ వైస్ ఛైర్మన్ ప్యానల్‌గా రాజ్యసభ అధ్యక్ష స్థానంలో కూర్చొని సభను నిర్వహించే అవకాశం కల్పించడం తన జీవితంలో మరుపురానిదన్నారు. వెంకయ్యనాయుడు ఎల్లప్పుడు ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో ఉండాలని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు.

## రోజు రోజుకి పెరిగిపోతున్న జ్వరపీడితులు

**సచివాలయం, ఆగస్టు 8, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖ నిర్లక్ష్యం కారణంగా రోజురోజుకు జ్వరపీడితులు రెట్టింపవుతున్నారు. వైద్యశాలల్లో కనీసం అవసరమైన మందులు కూడా సరఫరా చేయటంలో సంబంధిత శాఖ నిర్లక్ష్యం వహిస్తుందంటూ స్వయంగా వైద్యాధికారుల ద్వారా విమర్శలొస్తున్నాయి. అయితే వివరాలు పూర్తిగా వివరించాలంటే ప్రభుత్వ వైద్యులు భయాందోళనలకు గురవుతున్నారు. గతంలో రాష్ట్రప్రభుత్వంపై విమర్శలు చేసినందుకు విశాఖకు చెందిన ఒక వైద్యుడు పరిస్థితి ఎలా ముగిసిందో అందరికీ తెలిసిన విషయమే.. జిల్లా వైద్యశాలలు, ప్రాధమిక వైద్యశాలల్లో గర్భిణీలకు చెల్లించాల్సిన నిధులు సైతం సక్రమంగా అందకపోవడంతో పాటు వారికి అందించాల్సిన పౌష్టికాహారం సైతం సక్రమంగా అందించలేని పరిస్థితి గతంలో ఎన్నడు జరగని విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సంబంధిత శాఖా మంత్రి కనీసం పర్యటించకపోవడం పై రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా పోలవరం విలీన మండలాల్లో జ్వర పీడితులుగా కుటుంబంలోని అందరికి ఉండటంతో కనీస సాయం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఉచిత మెడికల్ క్యాంపులు వరదలు వచ్చిన ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సి ఉండగా సకాలంలో ఎక్కడా వైద్యశిబిరాలు ఏర్పాటుచేయలేదు. వర్షాలు ఎక్కువగా ఉన్న సమయంలో, వరదలతో ముంపు ఉన్న ప్రాంతాల్లో పంచాయతీ రాజ్ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా రోగాలను నియంత్రించేందుకు కృషిచేయాల్సి ఉండగా ఈశాఖలు ఎలాంటి చర్యలు చేపట్టటం లేదు.

ఇటీవల రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు వైద్యశాలల సందర్శించి, అంబులెన్స్‌ను పర్యవేక్షిం చగా కనీస వసతులు లేకపోవడం చూసి జిల్లా అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయాలు పాఠకులకు విధితమే.

## మలయప్పకు మొదలైన పవిత్రోత్సవాలు

**తిరుమల,ఆగస్టు 8ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శాస్త్రోక్తంగా జరిగే మూడురోజుల సాలకట్ల పవిత్రోత్సవాలు సోమవారం ఉదయం ఆగమోక్తంగా మొదలయ్యాయి. మొదటిరోజు ఆలయ అర్చకులు వేదోక్తంగా పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామివారిని సంపంగిప్రాకారంలోని యాగశాలకు వేంచేపుచేశారు. అక్కడ ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు సంపంగి ప్రాకారంలో వేడుకగా హోమాలు, స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరిజలం తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం 4గంటలకు స్వామి అమ్మవార్లకు విశేష సమర్పణ చేశారు. సాయంత్రం 6గంటలకు ఉభయనాంచారులతో మలయప్పస్వామివారు ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆభరణాలతో సళ్ళింపు నిర్వహించారు. రాత్రి 8గంటల నుంచి 11గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరిగాయి. పవిత్రోత్సవాల సందర్భంగా తొలిరోజు సోమవారం ఆలయంలో జరగాల్సిన కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలు రద్దయ్యాయి. ఈ పవిత్రోత్సవాల్లో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ ఎం.రమేష్ బాబు, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, విజిఓ బాలిరెడ్డి, ఆలయ ఏవిఎస్ఓ సురేంద్ర, గృహస్థభక్తులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో 532 మలేరియా, 44 డెంగ్యూ కేసులు

### మలేరియా అధికారి దాడి సాంబమూర్తి



**రాజవొమ్మంగి, ఆగస్టు 8, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా గల 22 మండలాల్లో 2లక్షల 73 వేల 679 మంది నుండి మలేరియా నిర్ధారణకు రక్తపరీక్షలు చేయగా 532 మందికి మలేరియా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యాయని సోమవారం తెలిపారు. జిల్లాలో మలేరియా నివారణకు చేపడుతున్న చర్యలను ఆయన ప్రభాతవార్తకు వివరించారు. అల్లూరి జిల్లాలో ఎంపిక చేసిన 1,643 గ్రామాలల్లో మొదటి విడత దోమలు మందు పిచికారీ పూర్తి అయ్యిందన్నారు. 44 డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. 1,643 గ్రామాల్లో 93,816 గృహాల్లో 1 లక్షా 87 వేల 632 గదుల్లో దోమల మందు పిచికారీకి రూ.30 లక్షలు వ్యయం అవుతుందన్నారు. రెండు విడతలు పిచికారీకి కలిపి రూ.60 లక్షలు కూలీలకు చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో ఇంటికి రూ.500లు పిచికారీకి నిధులను వెచ్చిస్తున్నట్లు వివరించారు. రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పిహెచ్‌సి పరిధిలో జెడ్డంగి చైతన్యనగర్‌కు చెందిన తెడ్ల పార్వతి (40) అనే గిరిజన మహిళకు జ్వరం నాలుగు రోజులుగా తగ్గకపోవడంతో సోమవారం డెంగ్యూ పరీక్షల్లో భాగంగా ఎన్.యస్.1 పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో అనుమానిత డెంగ్యూ కేసుగా గుర్తించినట్లు డా.సుజి అన్నారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి డా.సేవా సుజి రిఫర్ చేసారు. ఐటిడిఏ అంబులెన్స్‌లో పార్వతిని తరలించారు. ఈకార్యక్రమంలో డా.సుజి, అసిస్టెంట్ మలేరియా అధికారి రామకృష్ణ, రాజవొమ్మంగి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్, టెక్నికల్ సూపర్‌వైజర్ పల్లాల సోమరాజురెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, హెల్త్‌అసిస్టెంట్లు సాగిన లక్ష్మయ్య, కంచెం శ్యామూల్, ఎఎన్ఎమ్ కొప్పు శేషారత్నం, ఆశవర్కరు గొర్లె వసంతకుమారి పాల్గొన్నారు.

## గతం రోజుల్లోకి వెళుతున్నామనే భావన వస్తోంది: ముద్రగడ

**కాకినాడ, ఆగస్టు 7,ప్రభాతవార్త బ్యూరో:** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ని ఆయన జన్మించిన రాష్ట్రంతో పాటు, దేశ, విదేశాలలో కొనియాడపడుతున్నా, కోనసీమ ప్రత్యేక ప్రాంతానికి అటువంటి మహావ్యక్తి పేరున డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాగా నామకరణం చేయడంతో అలజడులు సృష్టించుకోవడం న్యాయంగా లేదని, వీరి పేరున రాష్ట్రంలో ఎక్కడ జిల్లా పెట్టినా కాదనలేని పరిస్థితి ఉంటుందని భావిస్తున్నట్లు ముద్రగడ పద్మనాభం లేఖ ద్వారా తెలియజేసారు. ఇటీవల అమలాపురంలో జరిగిన అలజడుల నేపథ్యంలో అన్ని వర్గాలకు చెందిన కోనసీమ పెద్దలనుద్దేశించి సోమవారం లేఖను విడుదల చేసారు. మనమందరం సోదరభావంతో మెలగవలసిన సమయంలో కుల, మతాల కుంపట్లలో మగ్గిపోతున్నామని, గతంలో చాలా విషయాల్లో పట్టింపులు, మూఢనమ్మకాలతో తగాదాలు పడేవారని, సమాజంలో ఎన్నో మార్పులు వచ్చాయన్నారు.

కోనసీమ ప్రత్యేక ప్రాంతానికి కోనసీమ అభివృద్ధి కారకులు, దివంగత లోక్‌సభ స్పీకర్ జి.ఎం.సీ.బాలయోగి పేరు పెట్టాలని, ఏ కారణం చేతనో రాష్ట్ర ప్రభుత్వం బాలయోగి పేరును పరిగణలోకి తీసుకోలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రం లోనే జిల్లాలకుకొందరి గౌరవ పెద్దల పేర్లుపెట్టడం, రాష్ట్రం విడిపోయాక కొందరి గౌరవ పెద్దలు పేర్లుపెట్టడం జరిగిందన్నారు. వారి పేర్లు పెట్టినంతమాత్రాన ఆ జిల్లాలు ఆ పేరుగల వారి ఆస్తులుగా మారిపోవని, కోనసీమ ప్రాంతానికి అంబేడ్కర్ పేరు పెట్టినదానికి అభ్యంతరం పెట్టడం న్యాయమంటారా? అలోచించండి..అంటూ లేకలో పేర్కొన్నారు. ఆ మహావ్యక్తి పేరును జిల్లాకు పెట్టినందుకు గర్వంగా ఫీలవ్వాలని నేను భావిస్తున్నానన్నారు. బ్రిటీష్ ప్రభుత్వ కబంధ హస్తాలలో భారతదేశం చిక్కుకున్నా, ఆ దేశస్తుడు కాటన్‌దొర ధవళేశ్వరంలో గోదావరి నదిపై బ్యారేజీ కట్టించారని ఆయన విగ్రహాలను ప్రభుత్వ కార్యాలయాలలోనూ, ఫోటోలను గృహాల్లోనూ పెట్టుకున్నామని, ఆయన వంశ స్తులు ధవలేశ్వరం వచ్చినప్పుడు గౌరవిస్తున్నామని లేఖలో తెలిపారు. విదేశీయులనే గౌరవిస్తున్న మనము, మనదేశంలో పుట్టి మనకు హక్కులు కల్పించి, భారత రాజ్యాంగంను రచించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను గౌరవించాలా? వద్దా? అంటూ లేఖలో ప్రశ్నించారు.

ఆయన రచించిన రాజ్యాంగం ద్వారా ప్రతీ వ్యక్తి స్వేఛ్ఛగా జీవిస్తున్నామన్నది నగ్నసత్యం. నిజంకూడా. ఆయన 'ఫాదర్ ఆఫ్ ఇండియన్ కాన్స్టిట్యూషన్'గా చెప్పకతప్పదన్నారు. కోనసీమ ప్రాంత గౌరవ పెద్దలకు మొక్కసారి చేతులెత్తి నమస్కరిస్తున్నాని, గౌరవ మంత్రివర్యులు పినిపే విశ్వరూప్, శాసనసభ్యులు పొన్నాడ వెంకట సతీష్‌కుమార్, గౌరవనీయులు కుడుపూడి సూర్యనారాయణ రావు, కల్వకొలను తాతాజీలు సమస్యకు ముగింపు పలకడానికి ఆలోచన చేయమని కోరుతున్నానని, నేను ఎ స్వార్థంతోనూ ఈ లేకను రాయడంలేదని, మీరందరూ సంతోషంగా ఉండాలనేదే నా కోరిక అంటూ లేఖను ముగించారు.



ఒడిశా కటక్ ప్రాంతంలోని నేతాజీ జన్మస్థలానికి వెళ్లి ఆయనకు నివాళులు అర్పిస్తున్న అమిత్‌షా

# భారత్ 'బంగారం'

≫ ఆటగాళ్లు సాత్విక్ సాయిరాజ్, రాంకిరెడ్డి, చిరాగ్‌శెట్టి జోడీ, ఇంగ్లండ్ ఆటగాళ్లయిన బెన్‌లేన్, సీన్ వెండీల జోడీపై వరుసగా రెండుమ్యాచ్‌ల్లోను 21:15, 21:13తేడాతో విజయం సాధించింది. దీనితో బ్యాడ్మింటన్‌లో భారత్ నేడు మూడో పసిడినికైవసంచేసుకుంది, ఇది కామన్వెల్త్‌క్రీడల్లో బ్యాడ్మింటన్ విభాగంలో భారత్‌కు మంచి ప్రదర్శన అనే చెప్పాలి. ఈగేమ్‌లో గతంలో ఎప్పుడూ కూడా మూడు స్వర్ణాలు సాధించలేదు. భారత్ బ్యాడ్మింటన్‌కు గొప్పరోజుగా మిగిలింది. ఇక పురుషులు టేబుల్ టెన్నిస్‌లోనూ భారత ఆటగాడు శరత్‌కమల్ ఆచంట గెలుపొందాడు. ఇంగ్లండ్ ఆటగాడు లియామ్‌ఫిచ్‌ఫోర్డ్‌తో తలపడిన తుదిపోరులో 4:1తో గెలుపొందాడు. దీనితోభారత్‌కు సోమవారం ఒక్కరోజే నాలుగు పసిడిపతకాలు సాధించినట్లయింది. శరత్ 2006లో మెల్‌బోర్న్‌వేదికగా జరిగిన కామన్‌వెల్త్‌క్రీడల్లో తొలిసారి స్వర్ణం సాధించాడు. మళ్లీ కామన్వెల్త్‌లోఘనతసాధించాడు. కామన్వెల్త్‌క్రీడల్లో శరత్ 13 పతకాలుసాధించాడు. పురుషులు టేబుల్ టెన్నిస్‌లోనే భారత ఆటగాడు జ్ఞానశేఖరన్ సాతియాన్ కాంస్యపతకపోరులో పతకం గెలుపొందాడు. మూడోస్థానంకోసం జరిగినపోరులో ఇంగ్లండ్ ఆటగాడు పాల్‌డ్రింక్ హాల్‌ను 11:9, 11:3, 11:5, 8:11,9:11,10:12, 11:9 తేడాతో ఓడించి 4:3తో విజయం సాధించాడు. కామన్వెల్త్ క్రీడల్లో తొలిసారి సింగిల్స్‌లో పతకం సాధించాడు. ఇక సోమవారం హాకీ పురుషుల విభాగంలో ఫైనల్స్‌కు చేరిన భారత జట్టు పూర్తిగా నిరాశనే మిగిల్చింది. తుదిపోరులో ఆస్ట్రేలియా చేతిలో ఘోరంగా ఓడింది. మ్యాచ్‌లో నాలుగు క్వార్టర్లలోనూ సంపూర్ణ ఆధిపత్యంతో ఉన్న ఆసీస్‌జట్టు 7:0తో భారత్‌ను చిత్తుగా ఓడించింది. దీనితో కామన్వెల్త్‌క్రీడల్లో ఆజట్టు వరుసగా ఏడోసారి బంగారంపతకం సాధించినట్లయింది. మరోవైపు ఈ ఓటమితో భారత్ రజతంతో సరిపెట్టుకుంది. ఇక మొత్తంగా భారత్ ఈసారి కామన్వెల్త్‌క్రీడల్లో 61 పతకాలు సాధించింది. వాటిలో 22 స్వర్ణాలు ఉంటే 16 రజతపతకాలు, 23 కాంస్యపతకాలు ఉన్నాయి.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:08/08/22

DAY - SINGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 443316
2nd Prize Rs.7000/- 58702
3rd Prize Rs.3500/-
21570 26364 30972 40525 50860
53039 61633 61799 78016 85109
4th Prize Rs.200/-
0211 0364 0707 0768 1851 2781 4462
5338 6510 9712
5th Prize Rs.100/-
0697 0824 1521 2060 3108 3653 6661
7509 8756 9719
6th Prize Rs.50/-
0053 1671 3461 4996 5968 7745 9268
0175 1711 3531 5036 6063 8053 9317
0204 2078 3619 5056 6527 8094 9355
0433 2170 3626 5240 6531 8172 9372
0463 2206 3750 5325 6857 8204 9442
0498 2654 3752 5413 6948 8279 9506
0592 2776 4066 5439 6958 8287 9632
0684 2847 4201 5478 7175 8597 9656
0711 2959 4222 5495 7259 8607 9728
0854 2969 4358 5505 7465 8776 9781
0886 3048 4367 5585 7501 8784
0966 3157 4503 5661 7570 8791
1069 3169 4575 5900 7640 9206
1257 3237 4761 5916 7657 9217
1367 3344 4926 5951 7669 9241

DAY - KUIL SERIES Dr No:147
1st Prize Rs.100000/- 839824
2nd Prize Rs.7000/- 05205
3rd Prize Rs.3500/-
15162 19883 20588 46656 52297
68835 83241 83644 86066 94274
4th Prize Rs.200/-
0942 2036 2952 3367 4405 5678 6730
6883 8850 9937
5th Prize Rs.100/-
0412 1713 2289 2802 2889 3320 3555
7332 8248 8569
6th Prize Rs.50/-
0112 1360 2392 4563 6267 7466 9069
0252 1437 2416 4608 6271 7501 9144
0366 1469 2583 4667 6392 7590 9262
0413 1481 2772 4779 6420 7627 9265
0440 1495 2987 4836 6455 7761 9376
0679 1557 3389 4861 6495 7769 9398
0748 1723 3613 4925 6609 7844 9523
0774 1735 3745 5077 6628 7856 9553
0879 1813 3846 5114 6631 7897 9647
0890 1973 3941 5199 6668 7983 9743
0931 2057 3995 5282 6802 7991
1076 2067 4028 5326 6945 8418
1141 2210 4071 5699 7143 8615
1258 2301 4234 6029 7206 8700
1302 2306 4500 6238 7345 8703

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:08/08/22

DAY - THANGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 439793
2nd Prize Rs.7000/- 78743
3rd Prize Rs.3500/-
07170 18776 32040 41468 52138
56602 57852 65908 75634 96074
4th Prize Rs.200/-
0756 1361 1404 2315 2737 3336 3592
6211 6841 8655
5th Prize Rs.100/-
1505 1820 2946 4283 6089 7589 7795
9701 9760 9812
6th Prize Rs.50/-
0234 1141 2824 4887 6416 7720 9117
0248 1183 2845 4962 6510 7892 9124
0309 1261 2899 4987 6545 8001 9239
0358 1398 3079 5202 6609 8226 9319
0425 1659 3492 5311 6611 8259 9423
0544 1708 3505 5429 6649 8319 9482
0559 1763 3529 5577 6664 8357 9654
0678 1782 3587 5698 6665 8445 9843
0755 2074 3623 6008 6917 8622 9903
0826 2131 3627 6099 6974 8646 9948
0886 2261 4233 6229 7076 8717
0964 2269 4373 6241 7178 8829
1092 2406 4611 6298 7477 8871
1102 2467 4667 6382 7511 8950
1136 2736 4705 6383 7626 8960

DAY - VAIRAM SERIES Dr No:6
1st Prize Rs.50000/- 599628
2nd Prize Rs.7000/- 10721
3rd Prize Rs.3500/-
00211 02448 09702 16685 33655
36862 38317 67320 92200 98948
4th Prize Rs.200/-
1610 1739 2154 2548 3006 5257 5788
9547 9572 9734
5th Prize Rs.100/-
0350 2510 3961 4150 5626 7958 8199
8240 9622 9791
6th Prize Rs.50/-
0137 1361 3159 4767 6302 7960 9055
0196 1470 3178 4807 6446 8109 9167
0199 1528 3233 4921 6523 8125 9205
0341 1530 3329 5016 6752 8131 9220
0343 1646 3495 5140 6790 8171 9438
0436 1666 3666 5181 6990 8184 9647
0484 1756 3721 5444 7085 8270 9680
0530 1825 3734 5500 7126 8633 9810
0625 2140 3736 5660 7150 8637 9857
0684 2147 3908 5726 7252 8639 9933
0956 2254 4118 5844 7386 8653
1020 2496 4256 5847 7417 8754
1087 2558 4371 5951 7458 8791
1181 2595 4388 6092 7653 8803
1255 2984 4551 6123 7917 8947

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:08/08/22

DAY - KUMARAN SERIES Dr No:147
1st Prize Rs.50000/- 445985
2nd Prize Rs.7000/- 24160
3rd Prize Rs.3500/-
05061 22807 27092 35918 36298
43283 73579 75246 85209 99467
4th Prize Rs.200/-
1016 1162 2865 3325 4577 4906 6104
8224 9930 9945
5th Prize Rs.100/-
1874 3363 6038 6192 7012 8524 8566
8664 8908 9305
6th Prize Rs.50/-
0053 1493 2659 4738 5917 7330 8845
0373 1639 2737 4758 5932 7336 9157
0405 1794 2952 4867 5986 7426 9263
0411 1802 3019 5010 6098 7678 9371
0472 1805 3036 5145 6287 7746 9386
0594 1898 3259 5401 6557 7781 9522
0682 1913 3369 5460 6687 7835 9538
0899 1931 3807 5536 6705 7856 9605
0913 1944 3810 5546 6782 7882 9836
0999 1986 3876 5658 6801 7900 9884
1232 2033 3942 5676 6844 7903
1352 2244 4072 5707 6862 8025
1361 2321 4159 5788 7183 8312
1427 2559 4214 5840 7186 8378
1449 2567 4518 5878 7231 8462

DAY - VISHNU SERIES Dr No:147
1st Prize Rs.50000/- 643718
2nd Prize Rs.7000/- 36947
3rd Prize Rs.3500/-
09000 21485 29919 36543 40290
40498 62462 70444 80938 83883
4th Prize Rs.200/-
0143 0967 1422 1580 4349 5328 6285
6874 7746 8756
5th Prize Rs.100/-
1016 3161 4383 5797 6053 6630 6632
6870 7904 9701
6th Prize Rs.50/-
0052 1303 2922 4193 5788 7523 9529
0202 1405 2951 4533 5921 7586 9556
0212 1616 3048 4654 5922 7824 9566
0278 1649 3139 4660 6175 7991 9649
0333 1736 3234 4714 6216 8330 9720
0404 1946 3365 4776 6279 8474 9750
0523 2429 3409 4782 6281 8546 9874
0596 2587 3455 4784 6433 8592 9884
0617 2651 3460 5014 6541 8620 9905
0746 2690 3671 5057 6656 8958 9963
0775 2700 3736 5137 6657 9062
0866 2791 3786 5296 6673 9153
0990 2834 3934 5307 6778 9388
1013 2856 4025 5532 6840 9402
1289 2907 4082 5775 7495 9475

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:08/08/22

DAY - ROSA SERIES Dr No:147
1st Prize Rs.100000/- 945149
2nd Prize Rs.7000/- 38998
3rd Prize Rs.3500/-
17002 17731 21696 23766 26879
38243 38951 73071 76248 78084
4th Prize Rs.200/-
0202 2939 4127 4621 5571 7092 7154
9000 9515 9600
5th Prize Rs.100/-
0318 0693 0764 1386 3191 5210 6764
7373 7582 8153
6th Prize Rs.50/-
0002 2001 3200 5119 6526 7978 9128
0049 2122 3263 5174 6674 8036 9294
0383 2295 3435 5264 6887 8166 9473
0419 2481 3551 5390 6966 8186 9524
0761 2619 3742 5537 7100 8209 9539
1003 2627 3761 5570 7160 8294 9645
1132 2635 3909 5725 7295 8369 9672
1253 2828 3973 6012 7426 8385 9746
1313 2870 4165 6122 7483 8439 9909
1402 2884 4254 6151 7557 8545 9968
1410 3017 4423 6161 7577 8709
1481 3032 4569 6175 7610 8773
1569 3052 4679 6255 7917 8850
1700 3146 4881 6326 7958 8989
1899 3188 4935 6513 7969 9047

DAY - DEER SERIES Dr No:147
1st Prize Rs.100000/- 382971
2nd Prize Rs.7000/- 00801
3rd Prize Rs.3500/-
01143 30528 39357 40589 45977
59050 59670 87709 92230 94652
4th Prize Rs.200/-
0740 1442 1598 3381 3878 5479 8217
9134 9738 9924
5th Prize Rs.100/-
0015 1983 2019 3105 3554 5102 5853
6125 6325 7309
6th Prize Rs.50/-
0052 1271 2597 4175 5201 6918 9332
0110 1546 2707 4245 5294 7240 9376
0132 1555 2752 4300 5554 7744 9569
0137 1675 3080 4312 5633 7781 9597
0142 1854 3095 4329 5769 8012 9612
0169 1884 3118 4357 5866 8126 9632
0193 2041 3526 4407 5920 8240 9668
0217 2043 3556 4452 6025 8244 9813
0452 2106 3695 4458 6090 8297 9877
0494 2114 3782 4634 6189 8326 9961
0627 2196 3805 4655 6219 8362
0697 2269 3929 4956 6314 8421
0804 2301 3938 4985 6540 8436
0901 2420 3943 5133 6605 8616
1085 2478 4159 5192 6628 8837

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:08/08/22

DAY - NALLANERAM SERIES Dr No:147
1st Prize Rs.50000/- 561542
2nd Prize Rs.7000/- 91984
3rd Prize Rs.3500/-
13826 49030 50915 56006 58830
67980 70979 76099 83623 85262
4th Prize Rs.200/-
0349 0574 0866 1072 2690 4841 6821
8569 8586 9497
5th Prize Rs.100/-
0945 2472 2572 5310 5859 8220 8463
8891 9216 9733
6th Prize Rs.50/-
0044 1134 2986 4198 5931 7901 9312
0075 1447 3064 4254 6041 7919 9356
0101 1877 3209 4579 6097 8050 9506
0138 1978 3315 4706 6133 8051 9538
0230 2053 3472 4725 6244 8111 9566
0304 2060 3516 4729 6341 8181 9586
0645 2115 3587 4815 6699 8258 9665
0711 2158 3646 4850 6745 8283 9726
0727 2198 3659 4992 6747 8551 9750
0758 2211 3675 5332 7012 8695 9754
0835 2244 3724 5336 7477 8752
0885 2551 3741 5401 7586 8794
0967 2739 3825 5479 7649 9039
1063 2848 4147 5540 7654 9043
1101 2891 4150 5891 7703 9245

DAY - MANI SERIES Dr No:6
1st Prize Rs.50000/- 152259
2nd Prize Rs.7000/- 97173
3rd Prize Rs.3500/-
11698 28349 29020 49981 51026
56544 64775 65007 65661 92600
4th Prize Rs.200/-
1421 1894 2108 3600 3734 4127 4372
4575 8107 9392
5th Prize Rs.100/-
0093 1413 1525 1900 2622 3800 5853
7115 7710 8353
6th Prize Rs.50/-
0019 1347 2989 4114 6055 6985 8854
0078 1350 3044 4138 6110 7025 8946
0249 1360 3046 4423 6414 7349 8989
0299 1388 3117 4520 6514 7378 9083
0316 1635 3237 4632 6519 7391 9194
0340 1669 3286 4646 6535 7714 9307
0433 1718 3502 4973 6539 7723 9328
0434 1895 3546 5050 6579 7745 9452
0565 1918 3625 5136 6589 8053 9476
0637 2164 3825 5267 6632 8192 9692
0740 2204 3867 5269 6736 8223
0751 2268 3929 5396 6841 8398
0999 2522 3984 5590 6853 8480
1084 2634 4006 5886 6947 8514
1156 2736 4063 5907 6963 8793

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:08/08/22

DAY - SWARNALAXMI SERIES Dr No:147
1st Prize Rs.50000/- 532124
2nd Prize Rs.7000/- 65340
3rd Prize Rs.3500/-
19287 21405 32570 43630 54832
65701 65905 76517 76826 98340
4th Prize Rs.200/-
0449 0535 2381 4560 6396 7449 8368
8963 9235 9489
5th Prize Rs.100/-
0394 0505 2246 2574 2840 3092 3309
3917 4330 8503
6th Prize Rs.50/-
0152 1357 2662 5084 6079 7230 9176
0258 1487 3047 5086 6133 7342 9249
0383 1490 3112 5207 6205 7380 9391
0480 1527 3412 5251 6281 7501 9394
0520 1789 3426 5517 6491 7740 9545
0527 1808 3497 5540 6601 7752 9549
0574 1810 3616 5541 6650 7843 9668
0621 1956 3892 5636 6718 7860 9733
0695 2000 4002 5661 6812 7952 9744
0720 2048 4287 5821 6829 7994 9858
0724 2105 4774 5970 6917 8054
0775 2244 4852 6007 7007 8218
0855 2255 4855 6025 7109 8265
0891 2438 4871 6052 7145 8353
1231 2658 4912 6053 7182 8796

DAY - LION SERIES Dr No:6
1st Prize Rs.50000/- 218217
2nd Prize Rs.7000/- 29536
3rd Prize Rs.3500/-
18439 29121 31350 42248 53867
64578 64909 75626 86300 97735
4th Prize Rs.200/-
0181 0433 3571 4711 4881 4951 5928
6763 7500 8084
5th Prize Rs.100/-
0032 1026 2524 3434 5037 7766 7973
9112 9266 9438
6th Prize Rs.50/-
0177 1090 2525 4315 5655 7429 8556
0330 1163 2685 4342 5740 7461 8598
0391 1387 2886 4656 5772 7485 8599
0534 1522 3032 4742 5974 7497 8618
0545 1531 3035 4749 6180 7701 8663
0591 1621 3097 4755 6352 7728 8970
0704 1742 3177 4796 6471 7736 9058
0741 1790 3499 4807 6611 7785 9426
0754 1875 3741 4859 6645 7918 9832
0803 2053 3841 4990 6764 7998 9925
0825 2111 3923 5188 6797 8001
0830 2338 4044 5268 6849 8028
0865 2376 4093 5334 6893 8354
0950 2506 4145 5540 7007 8474
1060 2511 4246 5576 7077 8538

# ధాన్యం కొనుగోళ్లు

≫ జగన్ వెల్లడించారు. ఖరీఫ్ తరుణం ప్రారంభమగుతున్న తరుణంలో రైతు పండించిన పంటను కచ్చితంగా ఇ- క్రాపింగ్ చేయాలన్నారు. చేసిన తరువాత డిజిటల్ రశీదును నేరుగా రైతు సెల్‌ఫోన్‌కు పంపాలన్నారు.ఒక వేళ తనకు నష్టం వస్తే రైతు ప్రశ్నించే హక్కును ఈ రశీదు ఆధారంగా కల్పించాలన్నారు.ఇ- క్రాపింగ్ ఆగస్టు నాటికి పూర్తి కావాలన్నారు.సెప్టెంబరు మొదటివారం సామాజిక తనిఖీ జరగాలన్నారు.ఖరీఫ్ సీజనులో వ్యవసాయ అవసరాలకు సంబంధించి విద్యుత్తు సరఫరాకు ఎటువంటి ఆటంకం ఉండకూడదన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల కోరిన ఎరువులు, పురుగు మందులు,విత్తనాలు నిర్దేశిత సమయం లోగా అందాలని స్పష్టం చేసారు.

నేచురల్ ఫార్మింగ్‌పైన రైతులకు అవగాహన కలిగించాలన్నారు. వ్యవసాయరంగానికి ఉచిత విద్యుత్తు.బోరుబావుల ఏర్పాటు ఇతర ప్రయోజిత అంశాలపై సీఎం జగన్ ఆయా విభాగాల అధికారు లకు కీలకాదేశాలు జారీ చేసారు. తొమ్మిదిగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని కచ్చితంగా అమలు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఇప్పటికే అమలులోకి వచ్చిన ఈ వాగ్దానాన్ని నిరాటంకంగా ముందుకు తీసుకుని పోతామన్నారు.ఈ దశలోనే నాణమైన విద్యుత్తును అందించడానికి కీలక చర్యలు చేపట్టామన్నారు.ఉచిత విద్యుత్తు,మోటార్ల బిగింపు,రైతులకు అవగా హన తదితరంశాలపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు అనుగుణంగా వ్యవహరించాలని అధికారులకు సీఎం జగన్ కీలక ఆదేశాలను జారీ చేసారు.10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ పనులు వేగవంత కావాలన్నారుజవవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నా మన్నారు. తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు,రైతులకు గత ప్రభుత్వం విద్యుత్తు రాయితీని భారీ మొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు.తమ ప్రభుత్వం రూ.8655కోట్లు విద్యుత్తు రాయితీలను రైతులకు చెల్లించిందన్నారు.పగటి పూట నాణ్యమైన విద్యుత్తును తొమ్మిదిగంటల పాటు,నిరంతరాయం గా సరఫరా చేయడం కోసమే మీటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు.క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు,గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు.మోటారుల గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు.వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రం చేత రైతులకు అదనంగా ఒక్క రుపాయి కుడా పడదన్నారు.మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు.దీని వల్ల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిది గంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చు నన్నారు.

ఈ అంశంపై రైతులకు అవగాహన కలిగించాల్సి వుందన్నారు. గ్రామ సచివాలయాల్లో పోస్టర్లు తప్పని సరిగా ప్రదర్శించాలన్నారు.నాణ్యమైన విద్యుత్తును పగటిపూట తొమ్మిదిగంటల పాటు సరఫరా చేయడానికే మీటర్లు వ్యవస్థను అందు బాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్థమయ్యే విధంగా చెప్పాలన్నారు.ఆ ప్రక్రియలో భాగంగా గ్రామ,మండల,డివిజన్.జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు, మీటర్లు ఏర్పాటులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. మీటర్లు,ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుల్లో నాణ్యత విషయంలో రాజీపడకూడదన్నారు. అవసరమైతే కేంద్రప్రభుత్వ ఎజెన్సీ(ఈఈఎస్ ఎల్)తో మాట్లాడాలన్నారు. రైతులు ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన మోటార్లు వినియోగించే విధంగా అవగాహన కలిగించాలన్నారు.కెపాసిటర్లు కుడా ఐఎస్ఐ ప్రమాణాలతో ఉండాలన్నారు. నూటికి నూరుశాతం ఫీడర్లు ద్వారా ఉచిత విద్యుత్తును వ్యవసాయానికి అందిస్తామని రైతులకు మనం చెప్పిన పరిస్థితులకు అనుగుణంగా చర్యలు ఉండాలన్నారు,ఉచిత వాగ్దానానికి మనం కట్టుబడి ఉంటామన్నారు.

వైద్యరంగంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ మాదిరిగా రైతులకు సలహాలు ఇచ్చేందుకు ఒక వ్యవస్థ ఉండాలన్నారు,ఎరువుల విచక్షణా రహిత వాడకాన్ని తగ్గించడం,సేంద్రీయ పద్ధతుల్లో ఉత్పత్తులు పెంచడానికి ఈ వ్యవస్థ సహకరించాలన్నారు. వ్యవసాయ,మార్కెటింగ్,సహకార, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి, పౌరసరఫ రాలశాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, సీఎస్ సమీర్‌శర్మ, వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య, మార్కెటింగ్‌శాఖ కమీషనర్ ప్రద్యుమ్న పౌరసరఫరాల శాఖ ఎండీ వీరపాండియన్, వ్యవసాయశాఖ కమీషనర్ సి.హరికిరణ్, సివిల్‌సప్లయిస్ కమీషనర్ గిరిజాశంకర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలుగు విద్యార్థులు

≫య్యారు. పరీక్షకు జనరల్ అభ్యర్థులు 4,31, 233 మంది దరఖాస్తు చేసుకోగా.. అందులో 3,78,207 మంది హాజరయ్యారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో 88,085 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 83,043మంది హాజరయ్యారు. ఓబీసీ-ఎన్‌సీఎల్ వారు 3,69,676 మంది దరఖాస్తు చేసుకోగావారిలో 3,27,211మంది హాజరయ్యారు. ఎస్సీ అభ్యర్థులు 1,00, 085 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో85,938మందిహాజరయ్యారు. ఎస్టీవిద్యార్థులు 37,720మంది దరఖాస్తు చేసుకోగా.. 31,191 మంది హాజరయ్యారు. పిడబ్ల్యూడీ వారు 2804 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 2480మంది హాజరయ్యారు. నలుగురు థర్డ్ జండర్‌వారు దరఖాస్తుచేసుకొని పరీక్షకు హాజరయ్యారు. మొత్తం 10,26,799 మంది దరఖాస్తు చేసుకోగా.. 9,05,590 మంది హాజరయ్యారు.

**100 పర్సంటైల్ సాధించిన ఎపికి చెందిన విద్యార్థులు**

పెనికలపాటి రవికిషోర్, పొలిశెట్టి కార్తికేయ, మెంద హిమవంశీ, కొయ్యన సుహాస్, పల్లి జలజాక్షి ఉన్నారు.

**తెలంగాణ విద్యార్థులు**

రూపేష్ బియాని, ధీరజ్ కోరుకుండ, జాస్తి యశ్వంత్ వీవీఎస్, బుసా శివ నాగ వెంకట ఆదిత్య, అంకిత్ ఛటోపాధ్యాయ.

## రైతుల ఆక్రందన

≫ కాయలు ఏరుకుని ఇంటికి తీసుకెళ్తున్న సంఘటనలు కూడా ఉన్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాదాపు 15వేల హెక్టార్లలో రైతులు పంట సాగు చేశారు. వ్యవసాయ బావుల కింద, బోర్ల కింద పంటలు వేశారు. టమోటా మార్కెట్ల నుంచి బెంగుళూరు, హైదరాబాద్, మదనపల్లె తదితర ప్రాంతాలకు ఎగుమతి కూడా అవుతుంటాయి. ప్రస్తుతం ధర తగ్గడం, వారం రోజులుగా వర్షాలు రావడంతో టమోటా రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారు. టమోటా ధర తగ్గినప్పుడు ప్రభుత్వమేకొనుగోలు చేసి జూస్‌ఫ్యాక్టరీలు తదితర వాటికి తరలిస్తామని ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏళ్ల తరబడి చెబుతూనేవస్తున్నారు. ఆది ఆచరణలో అమలుకావడం లేదు. చిత్తూరు జిల్లాలోని కొన్నిప్రాంతాల్లో టమోటాజూస్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఇక్కడ కూడా అలాంటి జూస్, పల్ప్‌ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎపి రైతు సంఘం, పండ్ల తోటల రైతు సంఘం ఆధ్వర్యంలో టమోటా రైతులు స్థానిక క్లాక్ టవర్ వద్ద టమోటా పండ్లను రోడ్డుపైనే పారవేసి సోమవారం పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేశారు. టమోటా రైతులను ఆదుకోవాలని, ధరల స్థిరీకరణకింద రైతులకు గిట్టుబాటు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతులు నిరసన వ్యక్తం చేశారు.

# విశాఖ రైల్వే జోన్‌కు సర్వం సిద్ధం

## విజయసాయిరెడ్డికి రైల్వే మంత్రి హామీ

**విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త:** విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటుకు సర్వం సిద్ధం చేసినట్టు కేంద్ర రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. భవన నిర్మాణానికి స్థల సేకరణ కూడా పూర్తయిందని తెలిపారు. జోన్ ఏర్పాటుకు నిధులు కూడా సిద్ధంగా వున్నాయని వివరించారు. సోమవారం రాజ్యసభలో కేంద్రీయ విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లుపై జరిగిన చర్చలో భాగంగా వైఎస్సార్‌సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుపై అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. రైల్వే జోన్ ఏర్పాటుకు సంబంధించిన డీపీఆర్‌ను ఆమోదించినట్టుమంత్రి తెలిపారు. అంతకు ముందు బిల్లుపై విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, రైల్వేకు సంబంధించి రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలపై రైల్వే మంత్రికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో భాగంగా విశాఖ కేంద్రంగా ప్రకటించిన సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటును వేగవంతం చేయాలని కోరారు. రైల్వే మంత్రిత్వశాఖ వద్ద మూడు సంవత్సరాలుగా డీపీఆర్ పెండింగ్‌లోనే వుందని ఆయన పేర్కొన్నారు.

**ఏపీలో రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలి**

విశాఖ కేంద్రంగా ఏర్పాటు చేయనున్న సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌లో రౌల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని విజయసాయిరెడ్డి మంత్రిని కోరారు. దేశంలో మొత్తం 21 రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డులు ఉన్నా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు లేదన్నారు. దీంతో ఉద్యోగార్థులు రైల్వే పరీక్షల కోసం పక్క రాష్ట్రంలోని సికింద్రాబాద్‌కు వెళ్లాల్సి వస్తోందని ఆయన పేర్కొన్నారు.

**భారతీయ రైల్వే ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే వ్యవస్థ**

భారతీయ రైల్వే ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే వ్యవస్థ అని విజయసాయిరెడ్డి వివరించారు. 68 వేల కిలోమీటర్ల రైల్వే లైన్లు ఉన్నాయని, ప్రతి రోజు 21 వేల ట్రైన్లు నడుస్తున్నాయని పేర్కొన్నారు. దేశంలో 7,350 రైల్వే స్టేషన్ల నుంచి ప్రతిరోజు 2.2 కోట్ల మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని ఆయన తెలిపారు. రోజుకు 30 లక్షల టన్నుల సరుకు రవాణా జరుగుతుందని వివరించారు. ఇంతటి గొప్ప వ్యవస్థకు సారధ్యం వహిస్తున్న రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ఆయన అభినందించారు.

**రైల్వేలో 2.97 లక్షల ఉద్యోగాల ఖాళీలు**

రైల్వేలో 2.97 లక్షల ఉద్యోగాలు ఖాళీగా వున్నాయని, వీటిని యుద్ధ ప్రాతిపదికన భర్తీచేయాలని విజయసాయిరెడ్డి కోరారు. 2020-21లో 9529 ఖాళీలు భర్తీచేయగా, 2021-22లో 10,637 ఖాళీలు మాత్రమే భర్తీ చేశారని పేర్కొన్నారు.

**విశాఖ స్టీల్ ప్లాంటుకు తగినన్ని వ్యాగన్లు కేటాయించాలి**

విశాఖ స్టీల్ ప్లాంట్‌కు డిమాండ్‌కు తగ్గట్టుగా వ్యాగన్లు అందుబాటులో లేకేపోవడంతో బొగ్గు సరఫరాలో కృత్రిమ కొరత ఏర్పడుతోందని విజయసాయిరెడ్డి వివరించారు. తద్వారా ఉత్పత్తి కుంటుపడుతోందని పేర్కొన్నారు. వ్యాగన్ల కొరత కారణంగా మహానది కోల్ ఫీల్డ్ నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్‌కు తగినంతగా బొగ్గు సరఫరా చేయలేక పోతున్నారన్నారు. ఫలితంగా స్టీల్ ప్లాంటులో ఒక బ్లాస్ట్ ఫర్నేస్ మూసివేయాల్సి వచ్చిందన్నారు. దీంతో ఉక్కు ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడిందని వివరించారు.



సోమవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్‌ను కలిసిన సిఎస్ఐఆర్

# అందరికీ ఆదర్శం

≫ నాయుడు జనాదరణ ఉన్న నేతగా ప్రధాని అభివర్ణించారు. వెంకయ్య భాషలో సున్నితత్వం, గంభీరణ ఉంటాయన్నారు. వ్యక్తి పురోగతికి ప్రాంతం, భాష అడ్డుకావాని చెప్పారు. శాసన సభ్యుడి నుంచి సుదీర్ఘకాలం రాజ్యసభ సభ్యుడిగా ఆయన వ్యవహార శైలి ఎప్పటికీ ఆదర్శనీయమన్నారు. ఇక, ప్రతిపక్ష నేత మల్లిఖార్జు ఖర్గే తనకు వెంకయ్యతో ఉన్న అనుబంధాన్ని వివరించారు. పార్టీల పరంగా సిద్ధాంతాల్లో విభేదాలున్నా, పరస్పర గౌరవంలో మాత్రం వెంకయ్య ఎప్పుడూ స్ఫూర్తిగా నిలిచారనిచెప్పారు. ఆయన సభాధ్యక్షుడిగా వ్యవహరించిన సమయం ఎప్పటికీ నిలిచి పోతుందని చెప్పుకొచ్చారు. టిఎంసి ఎంపి డెరెక్ ఓబ్రెయిన్ ప్రసంగిస్తున్న వేళ, వెంకయ్య కుటుంబ నేపథ్యంలో ఆయన బాల్యం కష్టాల గురించి వివరిస్తున్నప్పుడు వెంకట్య కంట తడి పెట్టారు. భావోద్వేగానికి లోనయ్యారు. వెంకయ్య సాధారణ రైతు కుటుండంనుంచి వచ్చి, ఈస్థాయికి ఎదిగారని ప్రశంసించారు. ఎవరి ప్రాంతీయ భాషల్లో వారు ప్రసంగించే అరుదైన అవకాశం ఇచ్చిన వెంకయ్య తీరు అభినందీయమని చెప్పిన డిఎంకే సభ్యులు స్నేహపూర్వక వ్యక్తిఅంటూ అభినందించారు.

## పివి సింధు, కిడాంబి శ్రీకాంత్‌కు సిఎం జగన్ అభినందన

**విజయవాడ,ఆగస్టు 8,ప్రభాతవార్త ప్రతినిధి:** కామన్‌వెల్తు క్రీడల్లో బాడ్మింటెన్(షెటిల్)లో ఘన విజయం సాధించి,భారత్‌కు బంగారు పతాకాన్ని తీసుకుని వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగిని పివి సింధును సిఎం ఎం జగన్ అభినందించారు. ఫైనల్స్‌లో అత్యంత ప్రతిభావంతంగా ఆడి,కెనాడా ప్లేయర్‌పై ఏకపక్షంగా విజయం సాధించిన సింధు అభినందనీయురాలన్నారు.

ఆమె క్రీడా ప్రతిభ యువతరానికి సూర్తిదాయకంగా ఉందన్నారు. ఒలంపిక్స్‌తో సహా అనేక ప్రపంచ స్థాయి పతకాలను సింధు సాధించి రాష్ట్రానికి, దేశానికి ఘనత తెచ్చారన్నారు. పురుషుల షెటిల్‌లో కాంశ్య పతకాన్ని సాధించిన కిడాంబి శ్రీకాంత్‌ను సిఎం జగన్ అభినందించారు. సింధు, శ్రీకాంత్‌లు రాష్ట్ర కీర్తికిరీటం మణిపూసలని సిఎం జగన్ వ్యాఖ్యానించారు.

ఏపీ క్రీడా సాంస్కృతిక, పర్యాటక వ్యవహారాల మంత్రి ఆర్కె రోజా,మహిళా కమీషన్ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ అభినందనలు తెలిపారు.

## దారుణ హత్య

≫బట్టలు నొక్కారు. మార్గమధ్యలో దుండగులు కానిస్టేబుల్‌ను మారణాయుధాలతో పొడిచి చంపారు. పట్టణ శివారులోని ప్రాంతంలోకి తీసుకువెళ్లి చిన్నచెరువులో వేయాలని దుండగులు అభిప్రాయం మరలా ఏమైందో ఏమోకాని ఆటలో కానిస్టేబుల్‌ను తీసుకొని నంద్యాల ప్రభుత్వాసుపత్రి వైపు వెళ్లారు. మార్గమధ్యలో ముగ్గురు దుండగులు దిగిపోగా మరో ఇద్దరు సాయిబాబానగర్ ప్రాంతంలో దిగివెళ్లారు. ఆటో డ్రైవర్ సహాయంతో రక్తగాయాలతో ఉన్న పోలీస్‌ను ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. డాక్టర్లు ప్రథమ చికిత్సలోనే మృతి చెందినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న వెంటనే పోలీస్ ఉన్నతాధికారులు సంఘటన స్థలానికి చేరుకొని హత్య జరిగిన సంఘటనపై విచారణ చేశారు.

### వారం - వర్జ్యం

9-8-2022 మంగళవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆశ్లేష
ద్వాదశి మ.2-35; మూల ఉ.10-04
వర్జ్యం ఉ.8-34 ల 10-04
తిరిగి వర్జ్యం రా.7-00 ల 8-39
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

### వార్తాఫలం

**మేషం:** అన్ని రంగాల్లోని వారికి బాగుంటుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**వృషభం:** కుటుంబంలో వివాదాలు తగ్గుతాయి. చిరు వ్యాపారులకు సామాన్యం.

**మిథునం:** కోర్టు వ్యవహారాలు వాయిదా. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కర్కాటకం:** ఆలోచనలు ఫలిస్తాయి. వ్యాపారులకు పోటీ అధికం.

**సింహం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. విదేశీ ప్రయాణ సూచనలున్నాయి.

**కన్య:** ప్రతికూలతలు ఏర్పడినా ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. చర్చలు వాయిదా.

**తుల:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధన లాభ సూచనలున్నాయి.

**వృశ్చికం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభించకపోవచ్చు. ఓపికతో నిరీక్షించండి.

**ధనుస్సు:** రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి బాగుంటుంది. విదేశీ ప్రయాణ సూచనలు.

**మకరం:** సాహస నిర్ణయాలు తీసుకుంటారు. అనుకోని ఖర్చులు వచ్చి పడతాయి.

**కుంభం:** చిరు వ్యాపారులకు లాభం. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**మీనం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.శుభ సమాచారం అందుకుంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్




# ఆసియాకప్‌కు టీమిండియా రెడీ!

**ముంబయి:** టి20 ప్రపంచకప్ పోటీలకు ముందే జరగనున్న ఆసియా కప్‌టోర్నీకి టీమిండియా సిద్ధం అయింది. ఈనెల 27నుంచి యుఎఇ వేదికగా జరగనున్న క్రికెట్ ఆసియా కప్ టోర్నీకి జట్టును బిసిసిఐ సోమవారం రాత్రిప్రకటించింది. టోర్నీలోపాల్గొనే ఆటగాళ్ల జాబితాను విడుదలచేసింది. గాయం కారణంగా కీలకబౌలర్లు బుమ్రా, హర్షల్‌పటేల్‌లు దూరం అవుతున్నారు. వాళ్లు ప్రస్తుతం బెంగళూరులోని ఎన్‌సిఎలో కోలుకుంటున్నట్లు బిసిసిఐ వెల్లడించింది. కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, వైస్‌కెప్టెన్‌గా కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, రిషబ్‌పంత్, దీపక్‌హుడా, దినేశ్‌కార్తీక్, హార్థిక్ పాండ్యా, జడేజా, అశ్విన్, వైచాహల్, భువనేశ్వర్, రవిబిష్ణోయ్, అర్షదీప్‌సింగ్, ఆవేశ్‌ఖాన్‌లు జట్టులో ఎంపికయ్యారు. ఈనెల 27నుంచి సెప్టెంబరు 11 వరకూ యుఎఇలో ఆసియాకప్‌పోటీలు జరుగుతాయి. రెండోరోజే గ్రూప్‌ఏ విభాగంలో భారత్ పాక్ జట్లు 28వ తేదీ తలపడుతున్నాయి. గత ఏడాది టి20 ప్రపంచకప్‌లో పాక్‌చేతిలో ఓటమిపాలయిన టీమిండియా ప్రతీకారంకోసం ఎదురుచూస్తోంది. ఆసియాకప్‌ను ఈ ఏడాది టి20 ఫార్మాట్‌లోనిర్వహించాలని ఏసియన్‌క్రికెట్ కౌన్సిల్‌యోచిస్తోంది. తొలుత శ్రీలంక వేదికగా నిర్వహించాలనినిర్ణయించినా అక్కడి అనిశ్చితి కారణంగా వేదికను యుఎఇకి మార్చారు. దుబాయి, షార్జా మైదానాల్లో ఈపోటీలు జరుగుతాయి. ఈసారి మొత్తం ఆరుజట్లు పోటీపడతున్నాయి. భారత్ పాకిస్థాన్, శ్రీలంక ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌తోపాటు ఆసియా ఖండానికి చెందిన మరోజట్టు తలపడుతుంది. ఆరోజట్టును క్వాలిఫయర్‌ద్వారా డిసైడ్‌చేస్తారు. ఆగస్టు 20నుంచి యుఎఇ, కువైట్, సింగపూర్, హాంకాంగ్ జట్లతో క్వాలిఫయర్‌మ్యాచ్లఉ జరుగుతాయి. ఈమ్యాచ్‌ల్లో తలపడి అందులోని ఒక జట్టు ఆసియాకప్ టోర్నీకి అర్హత సాధిస్తుంది. మొత్తం ఆరుజట్లను రెండుగ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్‌ఎలో భారత్, పాకిస్థాన్, క్వాలిఫయర్ జట్లు ఉన్నాయి. గ్రూప్‌బిలో శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ జట్లు ఉన్నాయి. తొలుత భారత్ గ్రూప్‌ఏలోని పాక్ క్వాలిఫయర్‌జట్టుతో లీగ్‌మ్యాచ్‌లు ఆడుతుంది. గత ఆసియాకప్ 2018లో భారత్‌విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే.

## ఒత్తిడి వల్లనే ఫైనల్స్‌లో విక్టరీ

# సాధించలేకపోతున్నాం

### టీమిండియా ఉమన్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్




**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌గేమ్స్‌లోక్రికెట్ గోల్డ్‌మెడల్ మ్యాచ్‌లో గెలుపు అంచుల్లో భారత మహిళాజట్టు ఆస్ట్రేలియా చేతిలో ఓటమి పాలయింది. భారత మహిళల క్రికెట్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ ఫైనల్స్‌లో బ్యాటింగ్ విషయంలోచేసిన తప్పులు ఖండించింది. 162 పరుగుల విజయంలక్ష్యంతో బరిలోకిదిగిన భారత్ 9 పరుగుల తేడాతోనే ఓటమి పాలయింది. దీనితోఆస్ట్రేలియా పోడియంపైనా గోల్డ్‌మెడల్ అందుకోగా భారత్ సిల్వర్‌తో సరిపెట్టుకుంది. కొన్నేళ్లలో భారత్‌మెగా టోర్నీఫైనల్‌లో ఓడిపోవడం ఇది మూడోసారి. చాలాసార్లు మెగా టోర్నీ ఫైనల్ మ్యాచ్‌ల్లో అవేతప్పులుచేసినట్లు కౌర్ వెల్లడించింది. తప్పులు పునరావృతం చేయడం మానేస్తేనే జట్టుమెరుగుపడుతుందన్నారు. బిగ్‌టోర్నీ ఫైనల్స్‌లో ప్రతిసారీ మేం బ్యాటింగ్‌లో ఒకేరీతిలో తప్పులుచేసామని, అదిమేం మెరుగు పరుచుకోవాలని, లీగ్‌దశలో లేదా ద్వైపాక్షిక సిరీస్‌లో ఈతప్పులుచేయలేమని ఎందుకో ఫైనల్ మ్యాచ్‌ల్లో మాత్రం తప్పులు దొర్లుతున్నాయని అన్నారు. ఫైనల్‌మ్యాచ్ ప్రెషర్ మామైండ్‌ని ఎక్కడో బ్లాంక్‌చేస్తోందని అదే అసలు ప్రాబ్లమ్ అవుతోందని హర్మన్‌ప్రీత్ వెల్లడించింది. చివరి ఆరువోర్లలో భారత్‌కు 50 పరుగులు అవసరమైతే టీమిండియా గెలుపుఖాయం అనిపించింది. తర్వాత 13 పరుగుల వ్యవధిలోనే ఐదు వికెట్లు నష్టపోయిన భారత్ తీవ్ర కష్టాల్లోపడింది. అందువల్లనే భారీ మూల్యం చెల్లించింది. జట్టులోమరో నికార్సయిన బ్యాటర్ అవసరముందని హర్మన్ అభిప్రాయపడింది. జట్టులో మరో నికార్సయిన బ్యాటర్‌కోసం చూస్తున్నామని అదనపు బ్యాటర్ ఉంటే వికెట్లు నష్టపోబోమని ఆమె చెపుతోంది. తొలుత రెండు వికెట్లు పడిన తర్వాత జెమీమారోడ్రిగ్స్, నేను కలిసి భాగస్వామ్యం జట్టుకు ఎంతో కీలకం అయిందని వెల్లడించింది. ఏదిఏమైనా కామన్వెల్త్ ఫైనల్ మ్యాచ్ మాకు ఒక పాఠం లాంటిదని చెప్పుకొచ్చింది. కొన్నిసార్లు కొన్ని అంశాలను నియంత్రించలేమని అయినా చివరినిమిషం వరకూ గెలుపుబాటలోనే నడిచామని, పూజావస్త్రాకర్ లేదా నేను చిరివరకూ ఉంటే గేమ్‌ను గెలిచేవాళ్లమేనని కానీ అది జరగలేదని హర్మన్‌ప్రీత్ వెల్లడించింది. గోల్డ్ మిస్ అయినాజట్టు ఆటతీరుపట్ల కౌర్ సంతోషం వ్యక్తంచేసింది. కామన్వెల్త్‌గేమ్స్‌లో మా ఆటతీరు అద్భుతంగా వచ్చిందని ఈక్రీడల్లో ఆడటం ఇదేమొదటిసారి అని వెల్లడించింది. తొలిసారి టోర్నీలో రజతం సాధించడం సంతోషంగా ఉందని చెప్పింది.

## నేపాల్‌క్రికెట్‌జట్టు కోచ్‌గా మనోజ్‌ప్రభాకర్

**ఖాట్మండు:** నేపాల్‌క్రికెట్‌జట్టు హెడ్‌కోచ్‌గా భారత మాజీ క్రికెటర్‌మనోజ్‌ప్రభాకర్ ఎంపికయ్యాడు. నేపాల్‌క్రికెట్ అసోసియేషన్ అధికారికంగాప్రకటించింది. మనోజ్‌ప్రభాకర్ గతంలో కోచ్‌గా పనిచేసిన అనుభవం ఉంది. ఆతడు రాజస్థాన్, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్ వంటి రంజీ జట్లకు కోచ్‌గా పనిచేసాడు. అలాగే టి20 ప్రపంచకప్ 2016 సమయంలో ఆఫ్ఘనిస్తాన్జట్టుకు బౌలింగ్‌కోచ్‌గా కొనసాగాడు. ఇక 39 టెస్టులు, 130 వన్డేల్లో భారత్‌తరఫున ప్రభాకర్ ఆడాడు. 1980నుంచి 1990లో భారత జట్టులోకీలక ఆటగాడిగా ప్రభాకర్ ఉన్నాడు. ఆతడు తన అంతర్జాతీయ కెరీర్‌లో 3500 పరుగులతోపాటు 253 వికెట్లుసాధించాడు. భారత మాజీ స్టార్ ఆల్‌రౌండర్‌మనోజ్‌ప్రభాకర్‌ను నేపాల్ జాతీయ క్రికెట్‌జట్టు ప్రధానకోచ్‌గా నియమించాం. నేపాల్‌జట్టును పటిష్టమైన జట్టుగా తీర్చిదిద్దుతారని భావిస్తున్నట్లు క్రికెట్‌నేపాల్‌బోర్డు ట్వీట్‌చేసింది.

## నిరాశపరిచిన భారత్ పురుషుల హాకీజట్టు

### ఆసీస్ చేతిలోఓటమి, రజత పతకంతో సరి



**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌క్రీడల్లో ఈసారి హాకీ టీమ్ ఎలాగైనా మెడల్‌సాధిస్తుందన్న ఆశలకు గండికొట్టింది. ఫైనల్‌మ్యాచ్‌లోఆస్ట్రేలియా చేతిలో పరాజయం పాలయింది. సిల్వర్‌మెడల్‌తో సరిపెట్టుకుంది. ఫైనల్‌లో భారత్‌కు ఇది మూడో ఓటమి కావడం గమనార్హం. ఈ మూడుసార్లు ప్రత్యర్థి ఆస్ట్రేలియానే. మరోవైపు బ్యాడ్మింటన్‌లో భారత క్రీడాకారులు పతకాల పంటపండించారు. ఆస్ట్రేలియా చేతిలో 0:7తో ఓటమి పాలయింది. ఫైనల్‌పోరు ఏకపక్షంగా సాగింది. ఈ గేమ్స్‌లో నాలుగు క్వార్టర్లలోనూ పూర్తి ఆధిపత్యం సాధించిన ఆసీస్‌జట్టు భారత్‌ను 7:0తో ఓడించింది. మొత్తం మీద భారత్ ఈసారి కామన్వెల్త్ గేమ్స్‌లో 61 పతకాలుసాధించింది. వీటిలో 22స్వర్ణపతకాలు 16 రజతాలు, 23 కాంస్యపతకాలున్నాయి. పతకాల పట్టికలో భారత్ నాలుగోస్థానంలో ఉంది. కామన్వెల్త్‌గేమ్స్‌లో పురుషుల హాకీ విభాగంలో అన్నిసార్లు స్వర్ణపతకం సాధించిన జట్టుగా ఆస్ట్రేలియా చరిత్ర సృష్టించింది. కామన్వెల్త్‌క్రీడల్లో ఆస్ట్రేలియా పురుషుల హాకీ జట్టు ఆరుసార్లు గోల్డ్‌మెడల్‌సాధించి తిరుగులేని జట్టుగా నిలిచింది. అలాగే కామన్వెల్త్‌క్రీడల్లో భారత పురుషులజట్టు ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఇప్పటివరకూ మూడుసార్లు ఓటమి పాలయి రజత పతకంతో సరిపెట్టుకుంది. 2010లో 0:8తోను, 2014లో 0:4తోను, ఈసారి 0:7తోను ఓటమి పాలయింది. 2018లో నాలుగోస్థానంలో, 1998లో నాలుగోస్థానంలో 2006లో ఆరోస్థానంలో భారత్ హాకీజట్టునిలిచింది.




### వెన్ను గాయంతో ఆసియాకప్‌కు

## బుమ్రా దూరం!

**న్యూఢిల్లీ:** టీమిండియాలో పేస్‌దళనాయకుడు జస్‌ప్రీత్‌బుమ్రా ఈనెల 27నుంచి ప్రారంభం అవుతున్న ఆసియాకప్ టి20 టోర్నమెంట్‌కు దూరం అయ్యాడు. భారత జట్టును సోమవారం ప్రకటించాల్సి ఉంది. ఈలోపే బుమ్రా ఆసియాకప్‌కు దూరం అవుతున్నట్లు వినవచ్చింది. అయితే అధికారికంగా ధృవీకరించలేదు. ఆతడు ఆసియా కప్‌లో ఆడబోడు. ఆతను మా ప్రధాన బౌలర్ కానీ టి20 ప్రపంచకప్‌కు ముందు మేంఆతడిని జాగ్రత్తగా ఉంచాలనుకుంటున్నాం.అందువల్ల ఆతడిని ఆసియా కప్ టీమ్‌లోకి ఎంపికచేయడంలేదు. ఆతడు వీలనంత తొందరగా కోలుకోవాలని భావిస్తున్నట్లు బిసిసిఐకి చెందిన ఒక అధికారి తెలిపాడు.

## దులీప్‌ట్రోఫీతో దేశవాళీ క్రికెట్‌టోర్నీలు స్టార్ట్




**న్యూఢిల్లీ:** బిసిసిఐ భారత దేశవాళీ సీజన్ 2022 షెడ్యూలునుప్రకటించింది.సీజన్‌లో 1500కిపైగా మ్యాచ్‌లు జరుగుతాయి. ఈసీజన్ సెప్టెంబరు మొదటివారంలోప్రారంభం అవుతుంది. 2023 మార్చినెల చివరివరకూ కొనసాగుతాయి. ప్రతిష్టాత్మకమైన దులీప్‌ట్రోఫీతో సీజన్‌ప్రారంభం అయింది. దీని తర్వాత ఇరానీ కప్ జరుగుతుంది. దులీప్‌ట్రోఫీ సెప్టెంబరు 8నుంచి 25వరకూనాకౌట్‌ప్రాతిపదికన జరుగుతుంది. ఆరుజోన్‌లు నార్త్, సౌత్, సెంట్రల్, వెస్ట్, ఈస్ట్, నార్త్‌ఈస్ట్ జోన్లలో ఈపోటీలుంటాయి. డే టోర్నమెంట్లలో సయ్యద్‌ముస్తాక్ ఆలీ ట్రోఫీ, విజయ్ హజారేట్రోఫీలు తర్వాత జరుగుతాయి. ఇవిరెండు వైట్‌బాల్ టోర్నీలు. ఈ టోర్నీల్లో 38 జట్లు పాల్గొంటాయి. మూడుగ్రూపుల్లో 8జట్లు ఉంటాయి. రెండుగ్రూపుల్లో ఏడుజట్లు ఉంటాయి. ఇక రంజీట్రోఫీ డిసెంబరు 13నుంచి ప్రారంభం అవుతుంది. ఎలైట్, ప్లేట్ రెండు గ్రూపుల్లో నడుస్తుంది. లీగ్‌మ్యాచ్‌లు డిసెంబరు13న ప్రారంభిస్తారు. ప్లేట్ లీగ్ జనవరి 29న ముగుస్తుంది. ఎలైట్‌గ్రూప్ ఫిబ్రవరి 20న ముగుస్తుంది. తర్వాత క్వార్టర్స్, సెమీఫైనల్స్, ఫైనల్‌మ్యాచ్‌లు జరుగుతాయి. ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్ 2023 ఫిబ్రవరిలో దక్షిణాఫ్రికాలోజరగాల్సి ఉన్నందున మహిళల క్యాలెండర్ సీనియర్ మహిలల టి20 ట్రోఫీతో అక్టోబరు 11న ప్రనారంభిస్తారు. నవంబరు ఐదునఈ ట్రోఫీ ముగుస్తుంది. తర్వాత సీనియర్ మహిళల ఇంటర్‌జోనల్ టి20,టి20 ఛాలెంజర్లు జరుగుతాయి. తర్వాత సీనియర్‌మహిళల వన్డే ట్రోఫీ, ఇంటర్‌జోనల్ వన్డేలు జరుగుతాయి. ఈసీజన్‌లో సీనియర్‌మహిళల ఇంటర్‌జోనల్ టి20 వన్డేట్రోఫీలు తిరిగిప్రవేశపెట్టడం గమనార్హం. ఇక దేశవాళీ టోర్నీల్లో తొలిసారి అండర్16 వన్డేటోర్నీలు ప్రవేశపెట్టారు. బాలికలకోసం ఈ టోర్నీ జరుగుతుంది. బాలికలకు చిన్నవయసులోనే పోటీ క్రికెట్ అనుభూతిని అందిచేందుకు దోమదంచేస్తుంది. అండర్19స్థాయికి వారిని రాటుదేలుస్తుంది. మహిళల అండర్ 19 టి20 ట్రోఫీ, మహిళల అండర్19 టి20 చాలెంజర్ అక్టోబరు ఒకటినుంచి నవంబరు ఏడువరకూ షెడ్యూలుచేసారు.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, ఆగస్టు 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో స్వల్ప ఒడుదుడుకులకు లోనైనప్పటికీ, ఇంట్రాడే గరిష్టాలను నమోదు చేశాయి. అంతర్జాతీయ ప్రతికూల సంకేతాలు ప్రారంభంలో మార్కెట్లను కొంత కలవరపెట్టాయి. కానీ దేశీయంగా ఉన్న సానుకూలతలు సూచీలకు అండగా నిలిచాయి. దీంతో ఆసియా-పసిఫిక్ మార్కెట్లు సానుకూలంగా కదలాడాయి. ఐరోపా మార్కెట్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. మరోవైపు చమురు ధరలు దిగిరావడం, ఎఫ్‌ఐఐల కొనుగోళ్లు ఊపందుకోవడం కూడా సూచీలకు కలిసొచ్చింది. సెన్సెక్స్ చివరికి 465.14 పాయింట్లు పెరిగి 58,853.07 పాయింట్ల వద్ద స్థిరపడింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 122.75 పాయింట్లు పుంజుకొని 17,520.25 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో




రూపాయి విలువ రూ.79.63వద్ద ట్రేడయింది. మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, హెచ్‌డిఎఫ్‌సి, డాక్టర్‌రెడ్డీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్, మారుతి సుజుకీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్స్, నెస్లే ఇండియా, విప్రో, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, ఐసిఐసిఐ బ్యాంకు, టెక్ మహీంద్రా వంటి షేర్లు క్షీణించాయి.

## బంగ్లాదేశ్‌లో చుక్కలనంటిన ఇంధన ధరలు

**ధాకా, ఆగస్టు 8:** ఇంధన సంక్షోభం సుడి గుండంలో ఇప్పుడు బంగ్లాదేశ్ చిక్కుకుంది. గతంలో ద్వీపదేశం శ్రీలంకలో చూసిన పరిస్థితులూ ప్రస్తుతం కనిపిస్తున్నాయి. ఎందుకంటే చరిత్రలో



ఎన్నడూ లేని విధంగా బంగ్లాదేశ్ ప్రభుత్వం ఇంధన ధరలను 52శాతానికి పెంచింది. ఇది ఆ దేశ చరిత్రలోనే అత్యధికమని తెలుస్తోంది. దీంతో బంగ్లాదేశ్‌లో నిరసనలు చెలరేగాయి. 1971లో బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇది అత్యధిక స్థాయి అని ఫ్రీ ప్రెస్ జర్నల్ తన కథనంలో తెలిపింది. బంగ్లాదేశ్ పెట్రోలియం కార్పొరేషన్ ఒక ప్రకటనలో తక్కువ ధరలకు ఇంధనాన్ని విక్రయించడం ద్వారా ఫిబ్రవరి నుంచి జులై మధ్య భారీ నష్టాలను చవిచూసినట్లు లెక్కలు చెబుతున్నాయి. బంగ్లాదేశ్ ప్రభుత్వం కొత్త ధరలను ప్రకటించడంతో అనేక మంది వాహనదారులు పెట్రోల్ బంకులకు క్యూ కట్టారు. తన వాహనాల్లో ఇంధనాన్ని ట్యాంకు ఫుల్ చేయించుకునేందుకు తహతహలాడుతున్న విడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇంతలో ఢాకాలోని మహ్మద్‌పూర్, అగర్‌గావ్, మాలీబాగ్‌తో పాటు మరిన్ని ప్రాంతాల్లో అనేక పెట్రోల్ బంకులు తమ కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశాయి. పెట్రోల్ ధర లీటరుకు 51.7శాతం పెరిగి 135 టాకాలకు చేరుకుంది. అదే సమయంలో కిరోసిన్, డీజిల్ ధర 42.5శాతం పెరగడంపై ప్రజలు ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో ఆగ్రహించిన ప్రదర్శనకారులు దేశవ్యాప్తంగా వీధుల్లోకి వస్తున్నారు. భారీగా ధరల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. రష్యా అంతర్జాతీయ మార్కెట్లకు చమురు, గ్యాస్ అతిపెద్ద ఎగుమతిదారు.

### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

| | | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 100 |
| డ్రెస్డ్ | (Dressed) | 122 |
| విత్ స్కిన్ | (with skin) | 177 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 201 |

## ఐపిఒకు సిర్మా ఎస్‌జిఎస్ టెక్నాలజీ




**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** దాదాపు రెండున్నర నెలల తర్వాత మార్కెట్లోకి తొలి ఐపిఒ రానుంది. ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ సేవల సంస్థ సిర్మా ఎస్‌జిఎస్ టెక్నాలజీ, పబ్లిక్ ఇష్యూ ఆగస్టు 12న ప్రారంభం కానుంది. మే 24-26 తేదీల్లో వచ్చిన ఏథర్ ఇండస్ట్రీస్ పబ్లిక్ ఇష్యూ తర్వాత వస్తున్న ఐపిఒ ఇదే. దీని ఇష్యూ ధర రూ.209-220గా నిర్ణయించారు. సిర్మా ఎస్‌జిఎస్ రూ.766 కోట్లు విలువ చేసే తాజా షేర్లతో పాటు 33.69 లక్షల ఈక్విటీ షేర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉన్నాయి. గరిష్ఠ ధర వద్ద కంపెనీ రూ.840 కోట్లు సమీకరించింది. ఆగస్టు 18న ఐపిఐ సబ్‌స్క్రిప్షన్ ముగియనుంది. ఐపిఒలో సమీకరించిన నిధులను మూలధన వ్యయాల అవసరాలతో పాటు తయారీ, పరిశోధన కార్యకలాపాల విస్తరణకు వినియోగించనున్నారు. కొన్ని నిధుల్ని నిర్వహణ మూలధనం, జనరల్ కార్పొరేట్ అవసరాలకు కూడా కేటాయించనున్నారు. ఇష్యూలో సగం షేర్లను అర్హత గల సంస్థాగత కొనుగోలుదారులు, 35శాతం, రిటైల్ ఇన్వెస్టర్లు, 10శాతం సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు కేటాయించారు.

## మొండిబకాయిలు రూ.6.42 లక్షల కోట్లు రికవరీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటి వరకు మొత్తం రూ.6.42 లక్షల కోట్ల విలువైన మొండి బకాయిలు, రైట్ ఆఫ్ రుణాలను రికవరీ చేశాయని ఓ నివేదిక వెల్లడించింది. ప్రభుత్వ గణాంకాల ఆధారంగా 98.5 శాతం ఉద్దేశపూర్వక ఎగవేతదారులపై దావా వేసినట్లు తెలుస్తోంది. 2015-16 నుంచి 2020-21 మధ్య కేంద్ర ప్రభుత్వం పిఎస్‌బిలకు రూ.3.36 లక్షల కోట్ల మూలధన సాయాన్ని అందించగా, బ్యాంకులు బహిరంగ మార్కెట్ల నుంచి అదనంగా మరో రూ.2.99 లక్షల కోట్ల నిధులను సేకరించాయని గణాంకాలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే పిఎస్‌బిల మొండి బకాయిల భారాన్ని భర్తీ చేసే కీలకమైన సూచి ప్రొవిజన్ కవరేజ్




రేషియో 2015 మార్చి చివరిలో ఉన్న 46శాతం నుంచి 2021-22 చివరి నాటికి 86.9 శాతానికి మెరుగుపడింది. సమీక్షించిన కాలంలో పిఎస్‌బిలు సాధించిన మొత్తం రికవరీలో నిరర్ధక ఆస్తుల నుంచి రూ.5.17 లక్షల కోట్లు, రూ.1.24 లక్షల కోట్లను రైట్ ఆఫ్ ఖాతాల నుంచి సేకరించినట్లు గణాంకాలు పేర్కొన్నాయి. ఇక ఉద్దేశపూర్వకంగా ఎగవేసిన వారిలో 12,265 మంది ఉండగా, వారిలో 12,076 మందిపై దావా వేయగా, 40.2శాతం మందిపై ఎఫ్‌ఐఆర్‌లు, 75.5శాతం మంది ఇతర చర్యలు తీసుకున్నట్లు నివేదిక వెల్లడించింది.

## ఉడాన్ పథకంతో పట్టణాలకు విమాన సర్వీసులు


**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** దేశ పౌర విమానయాన రంగంలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా పేర్కొన్నారు. కొత్త విమానయాన సంస్థ ఆకాశ ఎయిర్ సేవలను కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా జెండా ఊపి ప్రారంభించారు. ముంబై నుంచి బయలుదేరిన తొలి విమానం అహ్మదాబాద్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా జ్యోతిరాధిత్య సింధియా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా విమానయాన రంగం దశాబ్దకాలంగా తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. గతంలో విమానయాన రంగంలోకి అనేక కొత్త సంస్థలు ప్రవేశించాయని, అయితే గత పదేళ్లుగా అనేక సంస్థలు మూతపడ్డాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ దూరదృష్టితో



సామాన్య, మధ్య తరగతి ప్రజలకు విమానయాన సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. విమాన ప్రయాణం అంటే సంపన్న వర్గాలకు మాత్రమే పరిమితమనుకునే పరిస్థితుల నుంచి ఉడాన్ పథకం ద్వారా విమాన ప్రయాణాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చామని సింధియా తెలిపారు. ఎయిర్ కనెక్టివిటీని విస్తరించడంతోపాటు, గత ఐదేళ్ల కాలంలో లక్షా 50 వేలకుపైగా విమానాలను ప్రారంభించామన్నారు. ఉడాన్‌పథకం ద్వారా ఈ ఘనతను సాధించమని తెలిపారు. తక్కువ ధరలకే విమాన టిక్కెట్లు సాధారణ ప్రజలకు అందుబాటులో వచ్చాయని పేర్కొన్నారు. 2టైర్, 3టైర్ నగరాలకు విమానయాన సేవలను విస్తరించి, మౌలిక సదుపాయాలను కల్పించడం ద్వారా సామాన్య ప్రజల ఆకాంక్షలను తమ ప్రభుత్వం నెలవేరుస్తుందని కేంద్రం మంత్రి తెలిపారు.

## రెండో యేడాదీ వేతనం తీసుకోని అంబానీ

**ముంబై, ఆగస్టు 8:** అపర కుబేరుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ వరుసగా రెండో యేడాదీ ఒక్క రూపాయి వేతనం కూడా తీసుకోలేదు. ఈ మేరకు 2021-22 ఆర్థిక సంవత్సరానికి ఆయన వేతనాన్ని 'సున్నా' చూపిస్తూ రిలయన్స్ తన వార్షిక నివేదిక విడుదల చేసింది. కరోనా మహమ్మారి కారణంగా వ్యాపారాలు, ఆర్థిక వ్యవస్థ కుదేలవుతున్న నేపథ్యంలో వార్షిక వేతనాన్ని స్వచ్ఛందంగా వదులుకుంటున్నట్లు అంబానీ 2021-22లో ప్రకటించారు. దాన్ని తదుపరి ఆర్థిక సంవత్సరానికీ కొనసాగించారు. ఈ రెండు సంవత్సరాల్లో అంబానీ ఎటువంటి అలవెన్సులు, ముందస్తు ఖర్చులు, రిటైర్‌మెంట్ ప్రయోజనాలు, కమీషన్లు, స్టాక్ ఆపర్షన్లను పొందలేదు. చివరిసారి ఆయన 2019-20 ఆర్థిక సంవత్సరానికి గానూ 15కోట్ల రూపాయల వేతనం అందుకున్నారు.



12యేళ్లుగా ఆయన జీతంలో ఎటువంటి మార్పులేదు. రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ హోదాలో 2008-09 నుంచి జీతభత్యాలు, కమీషన్ అన్నీ కలిపి యేడాదికి రూ.15 కోట్లే తీసుకుంటున్నారు. యేటా దాదాపు రూ.24 కోట్లను వదులుకుంటున్నారు.

## స్టార్టప్స్‌లో 7.46లక్షల ఉద్యోగాలు !

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** దేశీయ సార్టప్ వ్యవస్థ ఇప్పటివరకూ 7.46 లక్షల ఉద్యోగులు కల్పించిందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ పేర్కొంది. 49శాతం స్టార్టప్‌లు ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల నుంచే ఉండడం దేశ యువత సామర్థ్యాలకు నిదర్శనమని ఒక అధికారిక ప్రకటనలో వివరించింది. తొలి 10వేల అంకుర సంస్థలను గుర్తించేందుకు 808 రోజులు పట్టగా, మలి 10వేల స్టార్టప్‌లకు 156 రోజుల్లోనే గుర్తింపు లభించిందని పేర్కొంది. ప్రపంచంలోనే అత్యధికంగా రోజుకు 80 అంకుర సంస్థలు గుర్తింపు పొందుతుండటమనేది స్టార్టప్‌ల సంస్కృతికి భవిష్యత్తు ఆశావహంగా ఉండనుందని తెలియచేస్తోందని వివరించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14